THE ANDHRA PATRIKA MADRAS.

ప్ర క ట న

నాకు అవ్యవస్థగా వుండుటవలన రెండు నెలలక్రితము వైద్యము చేయుట శాస్త్రీకంగా అవసరాను స్వాస్థ్యత చేకూరినందున తిరిగి ఈనెల 14 వ తేదిమంది వైద్యము చేయుట ప్రారంభించినట్లు అందరకు తెలియజేయుట సంతసించుచున్నాను డా॥ హేమాద్రి సత్యనారాయణ,
16-6-52 గాంధినగరం, విజయవాడ

ఆంధ్రపత్రిక

318243

విశాలాంధ్రయందు 21 కేంద్రములలో
ప్రజలు తండోపతండములుగ వచ్చి చూచుచున్నారు.
యువ వారి
టింగ్‌రంగా
దర్శకుడు : బి ఎ సుబ్బారావు

Regd. No. M, 1118 సంపుటం 39 సంచిక 79 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO గురువారం 19-6-1952 వెల 1 అణా హాలీ 8-1-2

బియ్యంమిల్లుయజమాన్లస్వేచ్ఛవ్యాపారనికప్రభుత్వ సరతులు

తుంగభద్ర హైలెవెల్ కాలవకు పంచవర్ష ప్రణాళికలో స్థానం?

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, జూన్ 17 తుంగభద్ర హైలెవెల్ కాలవను, పంచవర్ష ప్రణాళికలోచేర్చి దాన్ని వెంటనే చేయాల్సిన పనిగా నిపారను చేయమని శ్రీ హెచ్ నీలకాంతరెడ్డి ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందానుకలసినిచెప్పారు ఈ కాలవవల్ల బళ్లారి అనంతపురం జిల్లాల్లో మంచినీళ్ల సమస్య తీరటమేగాక, కాలాయామి సాగులోనికికూడా వస్తుందని ఆంధ్రపత్రిక పాఠకులకు విదితమే దీనిని తవ్వటానికి ఇతర ఏర్పాట్లు చేయటానికి దాదాపు రూ 10 కోట్లు అవుతుందని పూర్వపు అంచనా తుంగభద్ర ప్రాజెక్టుకు ఈకాలవ సంపూర్ణ వ్యయం ఇచ్చే అంగం కాబట్టి, పంచవర్ష ప్రణాళికలో ఇది చేరే అవకాశం ఉన్నదనుకోవచ్చు.

ఈ ఏడాదికిదాపు 5లక్షల టన్నుబర్మాబియ్యందిగుమతి

పార్లమెంటులో కిద్వాయ్‌వివరణ

న్యూఢిల్లీ, జూన్ 18, "ఈఏడాదికి 3,50,000 టన్నుల బియ్యాన్ని బర్మాప్రభుత్వం కేటాయించింది ఈ ప్రభుత్వ సప్లయిలే కాక, ప్రయివేటు వ్యాపారస్థులద్వారా మరి 120 వేల టన్నుల బియ్యం సప్లయికాగలదు" అని కేంద్ర ఆహార మంత్రి రఫీ అహమ్మద్ కిద్వాయ్ నేడు పార్లమెంటులో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెల్లడించారు

#1951-52 లో మొత్తం 68 వేల టన్నుల బియ్యం దిగుమతి అయినవి అ కిందటి సం॥ 499 వేల టన్నులే వచ్చినవి 1949 50 లో 4 02 70 000 టన్నుల ఆహార ధాన్యాలూ 1950 51 లో 3 65,10,000 టన్నుల ఆహార ధాన్యాలూ దేశంలో ఉత్పత్తిఅయినవి అని ఆయన వివరించారు

రేషన్ రద్దుపట్ల మైసూరు వైఖరి

బెంగుళూరు జూన్ 16 మైసూరు స్టాట్యూటరీ రేషనింగు అమలు జరుపుతున్న 4ప్రాంతాల్లో మైసూరు బెంగుళూరు, కోలారు గోల్డుఫీల్డ్సు ప్రాంతాలు రేషనింగు రద్దుకు అంగీకారం తెలిపినవి వాణిజ్య కేంద్రమయిన బాబవగిరి మాత్రం దీనికి అంగీకరించలేదు

మైసూరు ఆహార పరిస్థితులను చర్చించేనిమిత్తం శాస్త్రి ఆహారమంత్రి సిద్ధవీరప్పగారిని కేంద్ర మంత్రి కిద్వాయ్ ఆహ్వానించినట్లు తెలుస్తున్నది

మధ్యభారత్ పరిస్థితి

ఇందూరు, జూను 17 ధాన్య నేకరణ సంతృప్తికరంగా ఉంటేటయితే క్రమక్రమంగా ధాన్యం కంట్రోళ్లను మధ్యభారత్ ప్రభుత్వం రద్దుచేసే అవకాశం ఉన్నదని ఆహారమంత్రి శ్యామలాల్ పాండేయీయ నేడు శాసనసభలో సూచించారు.

మధ్యప్రదేశ్ వైఖరి

జాబల్పూర్, జూను 17 రాష్ట్రం బయటికివెళ్ళే ధాన్యాలమీద రవాణా కంట్రోలును అమలు జరపాలని తాము చేసుకున్న నిర్ణయంలో మార్పులేదని మధ్యప్రదేశ్ ఆహారమంత్రి దీనదయాళ్ గుప్తా నేడు శాసనసభకు వ్రాతపూర్వకంగా తెలిపారు అయితే రాష్ట్రంలోపలమాత్రం క్రమక్రమంగా కంట్రోళ్లను తొలగించటమే తమ ఆశయమని ఆయన తెలియజేశారు

బెంగాల్‌లో చౌకదుకాణాలు

కలకత్తా, జూను 17 పశ్చిమ బెంగాలుకు కేంద్ర ఆహారమంత్రి ప్రతిపాదించిన నూతన విధానాన్ననుసరించి కలకత్తాలోనూ, ఇతర కొరతి ప్రాంతాలలోనూ కార్డరల దుకాణాలు కేంద్రంనుంచి 20 వేల టన్నుల బియ్యం సప్లయి కాగానే తెరవబడుతుందని నేడిక్కడ అధికారవర్గాల తెలుస్తున్నది రాష్ట్ర ముఖ్యమంత్రి అదనంగా కోరిన 2 లక్షలటన్నుల బియ్యాన్నింటనే పంపుతామని కేంద్ర ప్రభుత్వం వాగ్దానంచేసింది

కలకత్తా పోషణ భారాన్ని భారత ప్రభుత్వం తీసుకునేటప్పటికి కొత్త కొలంపంటల కోతలు పూర్తికావచ్చునని తెలుస్తున్నది

గోధుమ ధరల తగింపుకు కేంద్రం ఇంకా అనుమతి ఇవ్వలేదనీ, తగింపు ఎప్పుడో జరుగుతుందో చెప్పలేమనీ శాస్త్రి ఆహారమంత్రి నేడు చెల్లడించారు.

పెట్రోలు పైహెచ్చుపన్ను? రాష్ట్ర ప్రభుత్వాలోచన

మద్రాసు, జూన్ 18 వచ్చే బడ్జెటులో లోటును పరిపుచ్చడానికి కొత్త పన్నులు రావచ్చునని మద్రాసు ముఖ్యమంత్రి మాచారెడ్డి ఉన్నారు అందులో పెట్రోలుపై పన్ను హెచ్చింపునుగూర్చి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారనీ, త్వరలోనే నిర్ణయం జరుగగలదనీ అంటున్నారు ఈ పన్ను పేదలను బాధించేదిగాదనీ, కార్లుగల భాగ్యవంతులకే వర్తిస్తుందంటున్నారు

ఇప్పుడు ఆలోచిస్తున్న ప్రకారం గాలనకు ఇప్పటికన్న రెండు అణాలు పన్ను ఎక్కువ చేస్తారట బస్సులకు గూడా ఇదేవిధంగా పనులుచేసినవారికి తిరిగి ఇచ్చివేస్తారనీ, అందువల్ల బస్సు ప్రయాణీకులను యజమానులు బాధపెట్ట అవసరం లేదంటున్నారు

ఇదిగాక అభివృద్ధిపన్ను ఒకటి ఉంటుందిట వాణిజ్యపంటలపై అమ్మకాలపన్ను హెచ్చింపే విషయం ఇంకా ఆలోచనలోనే ఉన్నదట

ఎప్పుడుబడితే అప్పుడు లెక్కల తనిఖీ: ప్రభుత్వ నిల్వలకు ప్రత్యేక బాధ్యత

ఒప్పందాన్ని అతిక్రమిస్తే సరుకు స్వాధీనం: రాష్ట్ర ఆహారమంత్రి స్పష్టీకరణ

మద్రాసు, జూన్ 18 "కృష్ణ, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల మిల్లు యజమానులువచ్చి, స్వేచ్ఛా వ్యాపారం తమను చేసుకోనివ్వవలసిందిగా చెప్పి మమ్మల్ని కోరారు అయితే వారు ప్రభుత్వంతో ఒక అగ్రిమెంటుమీద సంతకంచేసిన మీదట వ్యాపారం చేసుకోటానికి మేము అంగీకరించాము ప్రభుత్వం నిలవలను, స్వేచ్ఛావ్యాపార నిల్వల లెక్కలను కలుపరాదు దేనికవి వేరుగా నుంచాలి ఎప్పుడు పడితే అపుడు ప్రభుత్వంవారు తనిఖీ చేయవచ్చు"

ఈ కంట్రోళ్ళ రద్దు కు ప్రభుత్వంతో వర్తకులుసహకారం చేయాలి ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లయితే, ప్రభుత్వంవారు నిల్వలను పశపరుచుకొనే హక్కు కలిగియున్నారు" అని మదరాసు ప్రభుత్వ ఆహారమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంగారు నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు

శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఇంకా ఇల్లా అన్నారు

"మొన్న సేన మధుర జిల్లాపర్యటనలో అప్పటి వర్తకులుకూడా యిట్టి విజ్ఞప్తినే చేశారు సేము ముందువెనుకలను ఆలోచించేయీ నిర్ణయానికి వచ్చాము వర్తకులుకూడా పద్ధంగా వ్యవహరిస్తామని మాతో ప్రమాణం చేశారు దేశంలో వాణిజ్య వ్యాపారాలను స్వేచ్ఛగా జరుగనివ్వాలనే విశాల దృష్టితో మేము వర్తకులను విశ్వసింపదలచాము కంట్రోళ్లు రద్దుచేయటానికి ముందర వాళ్లయందు విశ్వాసముంచి యేల్లా వర్తించామో యిలుపుడు కూడా వారిని నమ్మినవారిని స్వేచ్ఛా వ్యాపారం చేయనిస్తున్నాము సవ్యంగా సహకరిస్తారని ఆశిస్తున్నాము

విజయవాడలో ఏర్పాట్లు

మదరాసు, జూన్ 18 "విజయవాడలో 182 సరసమైన ధర ఉండేదుకాణాలను ప్రభుత్వం యేర్పాటు చేసింది మొదట ఇట్టిఅవసరం ఉండదని అనుకున్నా వర్తకులు ప్రదర్శించిన వైఖరివల్ల తప్పనిసరి అయింది ఇప్పుడు అక్కడ శేరు అర్ధరూపాయికి బియ్యం అమ్ముతున్నారు ఈ దుకాణాలకు ప్రభుత్వనిల్వలనుంచే ధారాళంగా సప్లయి చేస్తున్నాము' అని మదరాసుప్రభుత్వ ఆహారశాఖోద్యోగి ఒకరు ఆంధ్రపత్రికప్రతినిధికి చెప్పారు

ఆ ఉద్యోగి ఇల్లా అన్నారు "పట్టణాల్లో 7 ఔన్సులు చొ॥ బియ్యం ఇవ్వబడుతుంది గ్రామాలలో 8 800 పరపధర దుకాణాలు ఉన్నాయి వీటిల్లో రెండుఔన్సుల చొ॥ న బియ్యం అమ్ముతారు పరిస్థితి యధాప్రకారంగా మారేవరకు యీ దుకాణాలు ఉంటాయి ధాన్య సేకరణ జరుపకపోయినా, ఉన్న నిల్వలనుంచి ఈ కొటకు సప్లయి చేస్తూ ఉంటాము కుంభకోణం మాయవరం మున్నగు చోట్లగూడా తనఏర్పాట్లు చేయబడినవి వర్తకులు లారీలతో సరుకును తర్లించడానికి సిద్ధంగా ఉన్నారు సౌమ్యపరిస్థితులు నెలకొనేవరకూ ప్రభుత్వం ప్రజకు తినుపిధంగా ఆహార ధాన్యాలు లభించేబాధ్యతను నెరవేరుస్తుంది తనిఖీ ఉద్యోగులు ఉండనే ఉన్నారు 97 మంది తాలూకా సప్లయి ఆఫీసర్లు తనిఖీచనిచూస్తారు ఆయా ప్రాంతాల నుంచి నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహారాలు జరుగకుండా ప్రభుత్వం కాపలా పెట్టింది ఈ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ధాన్యాలు వెళ్ళకుండా జాగ్రత్తగా కట్టుదిట్టాలు జరిగినవి ప్రభుత్వం చెయ్యవలసిన బందోబస్తు అంతా చేస్తోంది ఇక వర్తకులు ప్రజలు గూడా ప్రభుత్వంతో తోడ్పడి ఈ కంట్రోళ్లురద్దు సఫలమయ్యేట్లు చెయ్యాలి"

తులబారులో లాంఛనమైన రేషనింగు ఉండనేఉంటుంది కేంద్రం నుంచి వచ్చే సహాయంపై వారికి సప్లయిలు అందగలవు ఒక మండలం నుంచి మరోమండలంలోనికి ధూమికలవారు తెచ్చుకోవాలంటే భూమిగల జిల్లాకలెక్టరుకు దరఖాస్తు పెట్టుకోవచ్చు"

సంస్థానాధీశుల వార్షిక భత్యాలు తగ్గించివేయాలని ఢిల్లీవర్గాల సూచన

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, జూన్ 17: దేశానికంతా పెద్దఅయిన రాష్ట్రపతికి నెలవేతనం రూ 10 వేలు అయి ఉండగా, సంస్థానాధీశ్వరులకు అక్షలాది వార్షికభత్యం అనౌచిత్యమని పలువురు కాంగ్రెసు (పార్లమెంటు) సభ్యులు భావిస్తున్నట్లు తెలుస్తోంది ప్రభుత్వంకూడా, ఈ వార్షికాలను తగ్గించేస్తే "డబ్బు కలిసి వస్తుంది దానిని దేశాభివృద్ధికి వినియోగించవచ్చు" అని యోచిస్తున్నట్లు తెలియవస్తోంది ఈ మధ్య ఒక రాజస్థాన్ సంస్థానాధీశ్వరుడు కొన్ని వ్యాపార పరిశ్రమలలో పెట్టుబడిపెట్టి వ్రస్తుతం రోజుకు ఆరరక్షకుపైగా బాకాలో కనువర్చుకుంటూ సంపాదిస్తున్నట్లు ప్రకటనా వ్యాపారానికి తెలియవచ్చినదని అప్పటినుంచి ఈ వార్షికాలను ఎలా తగ్గించటమా అని ఆలోచనలు జరుగుతున్నవని విదితంగా తెలుస్తున్నది అధ్యక్షులు వేతనంకంటె ఎవ్వరికీ ఎక్కువవేతనం ఉండరాదని పార్లమెంటుయొక్క రాబోయే సమావేశంలో తీర్మానం కావచ్చునని ప్రభుత్వసన్నిహితవర్గాలద్వారా తెలుస్తోంది

నందికొండ ప్రాజెక్టు పురావస్తుశాఖ అడ్డుపుల్ల

న్యూఢిల్లీ, జూను 16 కోస్లాపురం ఘంవారు కృష్ణానదిపై నీటి వనరుల నిర్మాణంపై చేయబోయే సూచనలను ఊహించి, పురావస్తు పరిరక్షణ శాఖలోని ఒక అధికారి ప్రభుత్వానికి ఈ మధ్య ఒక ఉత్తర వ్రాశాడు నందికొండ ప్రాజెక్టును నిర్మించరాదు అని ఆ ఉత్తరం యొక్క సారాంశం దేశాభివృద్ధి కార్యక్రమాలను ఇంజనీర్లు ఆర్థికశాస్త్రజ్ఞులు నడుపుతారనే భావం ఈ "చారిత్రకవస్తు" అధికారి చూపిన దృక్పథం దృష్ట్యా మార్చుకోవాలేమో! నందికొండవల్ల పద్మపాడే నాగార్జునకొండకు, ఈవస్తు సంరక్షణశాఖవారు ఇంతవరకు పూర్వీక అలంకార సౌకర్యాలేమో కూడా విచారించటానికి ఇదేసమయం "ఆనుపత్రిలో చేర్చబడ్డారు

సూడాన్‌సమస్యపైజాతీయవాదులతో ఈజిప్టుఒప్పందం

ఈజిప్టుప్రచారశాఖామంత్రిప్రకటన

కైరో, జూను 17: ఈజిప్టు, సూడాన్ జాతీయవాదులకూ సూడాన్ భవిష్యత్తుపై చాలవరకూ ఒప్పందం కుదిరిందని ఈజిప్టు ప్రచార మంత్రి నేడు చెల్లడించారు అలెగ్జాండ్రియాలో సుడాన్‌జాతీయ పక్షమైనఉమ్మా పార్టీ ప్రతినిధులు ఈజిప్టుతో జరిపిన సంప్రదింపుల ఫలితం ఇది

ఈ ఒప్పందాన్ని గురించి అల్ అహ్రాం పత్రిక ఈవిధంగా తెలియజేస్తున్నది

దీని పనుపరించి మొదట తీసుకునే చర్య ఫరూక్ రాజును ఈజిప్టు, సుడాన్‌లరాజుగా పరిగణించటం ఒప్పందానికి సుడాన్ ప్రతినిధులు అంగీకరించటానికి ఈజిప్టు ప్రధాని ఉదారంగా ఇచ్చిన అనేక మినహాయింపులే కారణం ఈ మినహాయింపులు సూడాన్ స్వపరిపాలనకు సంబంధించినవి ద్వంద్వ డొమినియన్ పద్ధతి రద్దు గవర్నర్ జనరల్ పదవి రద్దు అనేవి రాజపరిగణన అనంతరం జరిగే చర్యలు సుడాన్‌లో పార్టీలకు అభిప్రాయ భేదాలు రాకుండా వైస్‌రాయికి బదులు వైస్‌రీగల్ కౌన్సిల్ ప్రతిపాదించబడ్డది"

స్వపరిపాలన కమిటీలో నా, రక్షణ కమిటీలో నా ఇవ్వవలసింది అనే అంశంమీదనూ, భవిష్యత్తుపై జనవాక్యాన్ని సరాసరి ప్రజలద్వారా తేల్చటంలో తేడా ఎన్నికయిన పార్లమెంటుద్వారా తేల్చటంలో అనే అంశంమీదనూ ఇంకా ఒప్పందం కుదరలేదు

పాకిస్థానుకు కృతజ్ఞత

ఫరూక్ రాజును సుడాన్ రాజుగా గుర్తించినందుకు పాకిస్థాన్‌కు ఈజిప్టు ప్రధాని నేడు కృతజ్ఞత చెల్లడించారు.

కామన్వెల్తు ఆర్థిక సమావేశం అవసరమని చర్చిల్

లండన్, జూన్ 18: కామన్వెల్తు దేశాల ఆర్థిక సమావేశమొకటి వీలయినంత త్వరలో జరగటం అవసరమని ప్రధానిచర్చిల్ నేడు పార్లమెంటులో ప్రకటించారు

సెంట్రల్‌స్టేషన్ కాపలా మనిషికి కత్తిపోట్లు

మదరాసు, జూన్ 17 లైసెన్సులేని కూలీలు సెంట్రల్‌స్టేషను ప్లాట్‌ఫారంలోకి ప్రవేశించకుండా ఆపటానికి గాను ప్రత్యేకంగా నియమితమైన రామబుడాదూరు (38) అనే సూపర్వైజరు మనిషిని యీవాళ ఎవరో కొందరు మనుష్యులు కత్తితో అనేక పోట్లలో పొడిచారు అతడు జనరల్ ఆసుపత్రిలో చేర్చబడ్డాడు

హైదరాబాదు సోషలిస్టుల ఆహార సత్యాగ్రహం

తొలిజట్టులోని ఐదుగురి అరెస్టు

[ఆంధ్రపత్రిక విలేఖరి]

హైదరాబాదు జూన్ 17 నాంపల్లి ప్రాంతంలో ప్రభుత్వం ఆహార గిడ్డంగులమీద దాడి చేయడానికి పూనుకున్న ఐదుగురు సోషలిస్టు సత్యాగ్రహులను నేడు పోలీసులు అరెస్టుచేశారు

సోషలిస్టుపార్టీవారు ఆహారధాన్యాల ధరలతగ్గింపును కోరుతూ ప్రారంభించిన సత్యాగ్రహంలో ఇది మొదటి జట్టు సత్యాగ్రహం ఈ సత్యాగ్రహులు శ్రీ శ్రీరాందయాల్ నాయకత్వంలో సుల్తాన్ బజారునుంచి బయలుదేరి నినాదాలు చేసుకుంటూ, సానుభూతిపరులు అనేకమంది వెంటరాగా నాంపల్లి గిడ్డంగులవైపుకు నడక ప్రారంభించారు అయితే పోలీసులు గాంధీభవనం దగ్గరకు సత్యాగ్రహులు రాగానే, వారిపంట పున్నజనాన్ని ఆపి, వారి నినాదాలు ముందుకు పోనిచ్చారు

సత్యాగ్రహులు సరాసరి ధాన్యం గిడ్డంగులవద్దకుపోయి, తలుపులు తెరవబోగా, కాపలావాళ్లు అడ్డుపెట్టారు ఇంతలో పోలీసులు కల్పించుకొని సత్యాగ్రహులను అరెస్టుచేసి, పోలీసు కార్యాలయానికి తీసుకుపోయారు.

శ్రీ రాందయాల్ తో పాటు ఈ సత్యాగ్రహం నేడు శ్రీ వెంకట నారాయణ్ శ్రీ ఓంకారనాయుడు, శ్రీ అబ్దుల్ రహ్మాన్, శ్రీ మహేశ్వరీ ప్రసాద్‌లు పాల్గొన్నారు

బొంబాయిలో సత్యాగ్రహం

పూనా, జూన్ 16 ప్రభుత్వఆహార గిడ్డంగులకూ గ్రామీణ పంచాయితీ కేంద్రాలకూ 200 గజాల లోపల సభలు కానీ, సమావేశాలు కానీ ఆహార సత్యాగ్రహులు జరప వీలులేదని పూనా జిల్లా మేజిస్ట్రేటు నేడు ఉత్తరువు చేశారు

జూన్ 25-న శాసనసభ సమావేశమైనప్పుడు అక్కడికి ఆహారయాత్రను తీసుకుని వెళ్ళటానికి యునైటెడ్ పీపుల్స్ ఫ్రంటు (మార్క్సిస్టు పక్షీయ) నిశ్చయించింది రాష్ట్రంలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన పోలిస్టులు కూడా విడిగా ఇటువంటి యాత్రనే ఆరోజు జరుపుతారు

పూనా గ్రామీణ ప్రాంతంలో జూన్ 22 నుంచీ గోధుమరేషన్సు పరిపాంత్రంలో వారానికి 8 చటాకుల నుంచి 14 చటాకులకు ఇలేరిచోట్ల 20 చటాకులకూ పెంచుతారు

ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో రివాల్వర్ల నిర్మాణం

పార్లమెంటులో కట్జూ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 16 భారతప్రభుత్వం ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలోరివాల్వర్లు, పిస్తోళ్లు నిర్మించడానికి వీలుగా తగినపర్పాట్లు చేయబడుతున్నట్లు భారత హోంమంత్రి డా॥ కె ఎన్ ఖట్జూ నేడుపార్లమెంటులో సభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ తెలియజెప్పారు

ఇంకో సభ్యుడు వేసిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ 1952 ఏప్రిల్ నెల అంతం అయిన నాటికి విడుదలఅయిన డిటిన్యూలలో 56 మంది రాష్ట్ర శాసనసభలకు 12 మంది కేంద్రశాసనసభకు ఎన్నిక అయినట్లు ఆయన వివరించారు

సోవియట్ పుస్తకాల అమ్మకం

రైల్వే పుస్తకశాలల్లో సోవియట్ గ్రంథాలను అమ్మకాన్ని నిరుత్సాహపరచవలసిందిగా ఉత్తర్వులు జారీ అయినమాట నిజమేనని రైల్వేమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఒక సభ్యుడు వేసిన ప్రశ్నకు ప్రత్యుత్తరం ఇస్తూ తెప్పారు ఈ ఉత్తర్వు జారీ చేయడానికి అయిన కారణాలను ఆయన ఈవిధంగా వివరించారు ఈ పుస్తకాలలో చాలా పుస్తకాలు పచ్చితప్రవృత్తిని రగిల్చినవి అయివున్నాయి ప్రభుత్వం జారీ తాలూకు ప్రదేశాల్లో ఇట్టి పుస్తకాల అమ్మకాన్ని ప్రోత్సహించడం ఉచితంగా కన్పించలేదు అట్టి పచ్చిత ప్రచారజుట్టాలుగాని పుస్తకాలు ఏదేశానికి చెందినవి అయినాసరే పోయిగా ఈదుకాణాల్లో అమ్మకానికి పెట్టకచ్చు అట్టి అమ్మకాన్ని ప్రభుత్వం ఎన్నడూ అభ్యంతరపెట్టదు

పెరంబూరు రైలుపెట్టెల కర్మాగారం

పెరంబూరులో రైలుపెట్టెలను నిర్మించే కర్మాగారాన్ని కట్టడాన్ని గూర్చినపని ప్రారంభమై కొనసాగిపోతున్నదని మరోప్రశ్నకు సమాధానం ఇస్తూ రైల్వేమంత్రి చెల్లడి చేశారు

చిత్తరంజన్ ఇంజన్ కర్మాగారంలో 1952 మేనాటికి 29 ఇంజన్ల నిర్మాణం పూర్తి అయినదని 1955 నాటికి ఈ కర్మాగారంలో సాలుకు 120 ఇంజన్ల చొప్పున నిర్మింపపడగలవని గూడా ఆయన తెలియజేశారు

గఫర్ ఖాన్ విడుదల: పాకిస్థాన్‌కు మధ్యప్రాచ్య ప్రముఖుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ జూన్ 17 పశ్చిమ పాకిస్థాన్ రాష్ట్ర నాయకుడు ఖాన్ అబుల్ గఫర్ ఖాన్‌ను తక్షణమే విడుదల చెయవలసిందిగా కోరుతూ ఆరబ్ రాయబారులు మతగురువులు అనేకమంది పాకిస్థాన్ గవర్నరు జనరలుకు, ప్రధాన మంత్రికి లేఖలు వ్రాశారు

ఖాన్ అబుల్ గఫర్ ఖాన్ గారిని పాకిస్థాన్ ప్రభుత్వం పునర్విచారణ లేకుండా జాలల గల్లనుంచీ నిర్బంధంలో వుంచింది ఆయన ఆరోగ్యం ఇటీవల మరీ దిగజారినట్లు పోయినట్లుగా వార్తలు వస్తున్నాయి మధ్యప్రాచ్య దేశాలలోను ప్రసిద్ధుడైన ఆరబ్ మతగురువు షేక్ ముహమ్మద్ కాసిల్, సలాం ముహమ్మద్ నాజముద్దీన్ ప్రభృతులకు, పోప్ లేఖవ్రాస్తూ గఫర్ ఖాన్ గారి ఈ దీర్ఘకాలవాసం తమకు చాలా మనఃక్లేశం కలిగిస్తున్నదనీ స్వాతంత్ర్య సమరపాల్గొనడానికాసం అయినచేసిన కృషినిస్మరించి అయినా విడిచిపెట్టడం తగునని పేర్కొన్నారు

పెప్సూ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక

న్యూఢిల్లీ జూన్ 17 పండిట్ నెహ్రూ సలహాను అనుసరించి పెప్సూ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఈ వేళ యిక్కడ ప్రధానమంత్రి నివాసంలో సమావేశమై మాజీ పెప్సూ మంత్రి సర్దార్ హరిచరణ్ సింగ్ గారిని అధ్యక్షుడుగా ఎన్నుకున్నది ఈ విధంగా పెప్సూ కాంగ్రెసుకమిటీలోని ఉభయ వర్గాలమధ్య వైరుధ్యం శాశ్వతంగా కాకపోయినా ప్రస్తుతానికి సమసిపోయింది

అధ్యక్షుడు పదవికి ప్రత్యర్థిగ నిలిచిన సర్దార్ భగవంత్ సింగ్ బ్రతిమాలగా ప్రతిమాలగా చివరికి ఉపసంహరించుకున్నారు

గుంటూరు ఛైర్మన్ ఎన్నిక

ఎన్నికల కమీషనర్‌కు నరసింహారావుగారి పిటీషన్

గుంటూరు జూన్ 18 గుంటూరు పురపాలకసంఘ అధ్యక్ష పదవికి చేబ్రోలు హనుమయ్యగారు ఎన్నికను రద్దుచేసి తనను అధ్యక్షునిగా నిర్ణయించాలని, పడింపల్లి నరసింహారావుగారు ఎలెక్షన్ కమీషనర్ ఎన్ రామాయణగారి వద్ద ఒకపిటీషన్ దాఖలుచేశారు

ఈ పిటీషన్‌లో అధ్యక్షులుగా ఎన్నికైనట్లు ప్రకటించబడిన హనుమయ్యగారు, ఎన్నిక ఫలితం ప్రకటించిన తాత్కాలిక ఛైర్మన్ ఎం ఎం సలాంగారు ప్రతివాదులుగా పేర్కొనబడినారు

మే 11 న తేదీన ఛైర్మన్ ఎన్నిక సందర్భంలో జాతీ ఎన్నిక జరపకు అధ్యక్షుడవహించిన సలాంగారు, నరసింహారావుగారు ప్రభుత్వోద్యోగులుండి ఎం ఎల్ ఎ గా పోటీచేయడం తప్పనడంలో కారణం చెబుతూ, జారీ చేసిన నోటీసు త్రోసిపుచ్చి హనుమయ్యగారిని ఛైర్మన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు.

ప్రజలతో ప్రభుత్వోద్యోగుల సంపర్కం: నెహ్రూ ఉద్బోధ

షిల్లాంగ్ జూన్ 17 ఈ ఉదయం ఇక్కడ అస్సాం గవర్నరు జయరాం దాస్ దౌలత్‌రామ్ నూతన ప్రభుత్వ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ ప్రభుత్వోద్యోగులకు ప్రధాని నెహ్రూ ఈ క్రింది ఉత్తర్వు జారీ చేసినట్లుగా వెల్లడి చేశారు ఆ ఉత్తర్వులో ఇలా వుంది - పరిపాలనా నిర్వాహకులు ప్రభుత్వ కార్యాలయాలనే కొండ గుహలలో నుంచి వెలికివచ్చి, సామాన్య ప్రజానీకంలో సంపర్కం పెట్టుకొని ప్రతి సమస్యను సౌహార్దతతో పరిశీలించటం అలవర్చుకోవాలి అసలు పరిపాలన అంటేనే కష్టంతో కూడుకున్న పని అంతులోను ఇండియావంటి బ్రహ్మాండమైన దేశాన్ని ఏలటం మహాకష్టం దేశ పరిపాలనతో సంబంధంవున్న ప్రతివ్యక్తికూడా ఉత్తమ విశ్వాసంతో సమ్రభావంతో ఈ మహత్కార్యానికి కదలవలసి తాను అంకితం చేసుకోవాలి మనం అల్పులమేఅయినా ఘనులమేఅయినా, ఒకనున జాతియొక్క భాగధేయాన్ని తీర్చిదిద్దేబాధ్యత మనమీద పడ్డది ఈ బాధ్యతను జయప్రదంగా నిర్వర్తించగలమని ఎవ్వరూకూడా మనమీ ఇవ్వతేరు కాని ఎవరికీవారు తమ విధ్యుక్తాన్ని శక్తివంతమవలేకుండా నిర్వర్తించటానికిమాత్రం ప్రయత్నించవచ్చు ప్రయత్నించాలి

దేశ పరిపాలనఅంటే, ఒక ఉన్నతమైన అధికారగౌరవంతో ఉత్తర్వులు జారీ చెయ్యటంకాదు, ప్రజలయొక్క హృదయాలను మనస్సులను కనిపెట్టి వారి కోరికలనుతీర్చటం మనం ప్రభుత్వ కార్యాలయంలో పైర్యాలోమునిగిపోయి ఈ అసలు విషయాన్ని మరువకూడదు మనం వ్యవహరించే పైర్యాద్వారానే అయినా, ఆ వ్యవహారం అంతాకూడా కొంతమంది మనుష్యులతోను వ్యక్తులతోను సంబంధించిందిఅనే విషయం ఎప్పుడూ గుర్తు పెట్టుకోవాలి" నూతన కార్యాలయంలోని ప్రతి గదిలోను పండిట్ నెహ్రూ ఉత్తర్వును ఫ్రేముకట్టించి గోడకు కొట్టాలని జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ గారు సలహా ఇచ్చారు

మైసూర ఎసెంబ్లీ

బెంగుళూరు, జూన్ 18 కాంగ్రెసు అభ్యర్థి హెచ్ సిద్దయ్యగారు నేడు మైసూరు శాసనసభకు స్పీకరుగా ఎన్నిక అయినారు ఆయన ప్రత్యర్థి ఎస్ గోపాలగౌడ (సోషలిస్టు)గారికి 14 వోట్లు, ఆయనకు 79 వోట్లు వచ్చినవి సిద్దయ్యగారు ఇదివరకు రెవెన్యూ మంత్రిగా పనిచేశారు.

కొరియా యుద్ధంలో అమెరికా ఖర్చు 90 కోట్ల డాలర్లు

వాషింగ్టన్ జూన్ 17 క్రిందటి మార్చి 31 వ తేదీనాటికి కొరియా యుద్ధంక్రింద అమెరికా 900 మిలియన్ల డాలర్లు వెచ్చించిందనీ కొరియాలో అమెరికన్ సైన్యాల ఆయుధ సామగ్రి మందుగుండు సామాను నిల్వలు రోజు రోజుకు తరిగిపోతున్నాయనీ, అమెరికా సైనికశాఖా కార్యదర్శి ఫ్రాంక్ పేస్ సెనేట్ సబ్‌కమిటీ రహస్యసమావేశంలో చెల్లడిచేశారు అమెరికా కొరియాలోని తన సైన్యాలకు తగినంత అదనపు ఆయుధసామగ్రిని సప్లయిచేయలేక పోతున్నది, రష్యాలో ఆయుధసామగ్రి ఉత్పత్తి అమెరికాలోకన్న అనేకరెట్లు అధికంగా వుంది ఇట్టి సందర్భంలో మిలిటరీ పద్దులక్రింద కోరినంతమొత్తాన్ని తగ్గించటం చాలా ప్రమాదకరం అని ఆయన హెచ్చరించారు

విమానాలకు కావలసిన యంత్రసామగ్రి ఉత్పత్తిగూడా తగుమోతాదు పట్టిందని విమానశాఖా కార్యదర్శి ఫిన్లెటర్ కమిటీకి నివేదించారు

గంటల పంచాంగం

వందన సంవత్సర జ్యేష్ఠ బ॥ ద్వాదశి 1952 సం॥ జూన్ 19 గురువారం
సు॥ ద్వాదశి ప11-12భర ఉ7-28 వర్జ్యం రా 8-0 ల 9-41 కు
బ॥ త్రయోదశి జూన్ 20 శుక్రవారం
సు॥ త్రయోదశి ప11 47 కృత్తిక ప 8-36 వర్జ్యం రా 1-40 ల 3-22 కు

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొవరించిన పరవర
యప్రియమును తన మనంబున దగిన దా
దొరలంత నవనీపతులకిని కరాయత్తము.
పరమార్థవదనము నెల్లన్ (మహాభారతము)

వందన సం॥ జ్యేష్ఠ బ॥ ద్వాదశి
గురువారం

ప్రధాన మంత్రి హితవు

"దేశపరిపాలన అంటే ప్రభుత్వకార్యాలయాలలో సుఖంగా ఉపవిష్టులై ప్రజల విజ్ఞాపనలను, ఫిర్యాదులను విచారించి ఏవో ఉత్తరువులు జారీచేయడం మాత్రమేకాదు పరిపాలనా వ్యవహారాల్లోకి కొంత మానవత్వాన్ని ప్రవేశపెట్టాలి కేవలం లాంఛన ప్రాయంగా పత్రాలను వరిశీలిందడం, వివిధసమస్యల పరిష్కారానికి మార్గాలను అన్వేషించడం నూలింపడం పరిపాలన అనిపించుకోదు అధికారులు హృదయంగల మానవులవలె పనిచేయాలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ అయిదు సంవత్సరాల స్వపరిపాలన అనంతరం ఇలాంటి ఆదేశాన్ని ఇవ్వవలసివచ్చింది అంటే అధికారుల ప్రవర్తన, ప్రవృత్తి ఎలావుంటున్నవో గ్రహింపవచ్చును ఏ రాజకీయపక్షం అధికారంలోవున్నా, ఎంత ప్రతిభగలవాడు సారథ్యం వహించినా, ఎలాంటి అభ్యుదయ విధానాన్ని అమలు జరిపినా, సామాన్య ఉద్యోగులు న్యాయంగా, ధర్మంగా, సక్రమంగా నడుచుకొనక పోతే ఆ ప్రభుత్వం ఎన్నటికీ ప్రజల విశ్వాసాన్ని చూరగొనలేదు క్రిందటి ఎన్నికల్లో కాంగ్రెసు పక్ష జయాపజయాల హేతువుల నమీక్షిస్తూ ఒకప్రముఖ రాజకీయ వేత్త ఏ రాష్ట్రంలో సివిల్‌సర్వీస్ సమర్థతతో పరిపాలనను సాగించివుందో ఆ రాష్ట్రంలో కాంగ్రెసు గొప్ప విజయాన్ని సాధించినట్లు నిరూపించారు

ప్రజాసామాన్యానికి యథార్థంగా కావలసింది ప్రభుత్వ వైదేశిక విధానం రష్యాకు అనుకూలంగావున్నదా అమెరికాకు అనుకూలంగా వున్నదా అని కాదు పరిశ్రమలను జాతీయం చేయడం మంచిదా? వ్యక్తులు నిర్వహించడం మంచిదా అన్నది వారికి ప్రధానంకాదు వ్యక్తులకంటే ప్రభుత్వమే పరిశ్రమలను ఎక్కువ సమర్థతతో తమ అవసరాలను తీర్చేలాగున నిర్వహించ కలుగుతుంది అని ప్రజలు భావించితే పరిశ్రమ లన్నింట్నీ జాతీయం చేయాలనే వారు కోరగలరు ఇట్టి విధానాలవల్ల రాగల ప్రయోజనాలు ప్రజలకు పూర్తిగా అనుభవానికి వచ్చినప్పుడే వారా విధానాల మంచి చెడ్డలను నిర్ణయించ గలుగుతారు కంట్రోల్సు విషయంలో ఈ సత్యం అనుభవానికి వచ్చినంతగా మరే విషయంలోనూ రాలేదు కంట్రోల్సును అధికారులు సక్రమంగా, ప్రజల కష్టాలు తీరేవిధంగా అమలు జరిపివుంటే కంట్రోల్సు రద్దు కావాలనే ఉద్యమం ఇంతగా బలపడి వుండేదిగాదు కంట్రోల్సు రద్దును అన్నివర్గాలవారూ ఇంతగా హర్షించేవారూ గాదు

ప్రభుత్వాధికారులు నిజాయితీగలవారై నిష్పాక్షికంగా మానవత్వంతో ప్రభుత్వ విధానాలను, ఆవిధానాల లక్ష్యాన్ని సాధించడమే తమ విధ్యుక్త ధర్మంగా భావించి అమలు జరిపితే వారు ప్రజల గౌరవాభిమానాలను పొందగలగడమే గాక, వారి ప్రభుత్వాన్ని ప్రజల విశ్వాసానికి పాత్రం చేసిన వారవుతారు కొందరు అధికారులు సామాన్యప్రజలకు అతీతులుగా వుంటారు, వీరి దర్శనమే ప్రజలకు లభ్యంగాదు తమ కష్టనిష్ఠురాలను పై అధికారులకు నివేదించుకొనడానికే ప్రజలకు అవకాశం వుండదు ఈ విధానాలన్నీ, ఈ పద్ధతులన్నీ పూర్తిగా మార్చుకొందాలనే ప్రధాన మంత్రి హెచ్చరించుచున్నారు ఉద్యోగం ఎంతదైనా ఆ ఉద్యోగంలో వున్నవారు పండిట్ నెహ్రూ ఆదేశాన్ని శిరసావహించి పని చేస్తే "బ్రిటిష్ పరిపాలన క్రింద ఉక్కుకవచం" అని ప్రస్థిక్కెక్కిన ప్రభుత్వ యంత్రం ప్రజలను ప్రభుత్వానికి అత్యంతసన్నిహితంచేసి ప్రభుత్వం తమదేననేభావం ప్రజల్లో కలిగేటట్లు చేయగలరు

ప్రభుత్వం తమదేనని, ఆ ప్రభుత్వ నిర్వహణలో తమకూ బాధ్యతవున్నదని ప్రజలు భావించినప్పుడే వారు శాసనాలను పాలించుకుంటూ ప్రభుత్వంతో మనస్ఫూర్తిగా సహకరించకలుగుతారు అధికారులు ఆ విధంగా వ్యవహరించడానికి ప్రజాప్రతినిధులైనవారు అనుకూల పరిస్థితులను కల్పించాలి రాజగోపాలాచారిగారు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని స్వీకరించినవెంటనే శాసనసభల సభ్యులకు ఇదే విజ్ఞప్తినిచేసివున్నారు ప్రభుత్వంలో మార్పువచ్చిందనే నమ్మకం ప్రజాసామాన్యంలో కలగాలంటే అధికారులు పైనుంచి క్రిందివరకూ అందరూ ప్రధానమంత్రి హితవును పాటించి తాము కేవలం పత్రాలతోనూ, ఫైల్సుతోనూ వ్యవహారం జరుపుతున్నామని భావించక ఆ విషయంతో సంబంధం ఉన్న అసంఖ్యాక ప్రజానీకంతో వ్యవహారం చేస్తున్నామని గుర్తించాలి

ఎన్నికల ఖర్చులు నివేదించని ఫలితం

అనర్హులని ప్రకటించిన వారి జాబితా

మదరాసు, జూన్ 17 ఇటీవలి జనరల్ ఎన్నికలలో మదరాసు అసెంబ్లీకి అభ్యర్థులుగ నిలబడి పరిశీలంలో సక్రమంగా ఎన్నిక బోర్డుల నివేదిక సమర్పించవలసిన ఈక్రింది వారికి అనర్హత ఏర్పడిందని ఎన్నిక కమిషన్ ప్రకటించింది కొవ్వూరు నియోజకవర్గం పొదం వీరభద్రరాజు ఈర్ల పాటి వెంకన్న, జొన్నలగడ్డ శ్రీనివాస శాస్త్రి, జీడిగుంట సూర్యనారాయణరావు, నేంపాల వెంకటేశ్వరరావు, కత్తుల రమణయ్య, పోర్లయాదయ్య వేములపాటి సుబ్రహ్మణ్యం కొటిం రెడ్డి వీరారెడ్డి టి రామకృష్ణ

కావలినియోజకవర్గం పాట్లూరి వీరరాఘవులు

ఉదయగిరి : కంభం గోవిందరెడ్డి మద్దూరి చిన్నారెడ్డి

కడప నియోజకవర్గం గాజులపల్లి వీరభద్రరావు, మండలి వీరారెడ్డి

రాజంపేట నియోజకవర్గం : బండారు రత్నసభాపతిని శెట్టి వేలూరు హనుమంతు నాయుడు

48 గంటల్లో గోదావరికి వరద

భద్రాచలం, జూన్ 17 ప్రస్తుతం గోదావరినదిలో రెండుమూడు అడుగులకంటే ఎక్కువ నీరులేదు కాని యీ మధ్య బొంబయి ప్రాంతంలో విపరీతంగా వర్షం కురవడంవల్ల 48 గంటల్లోనే నదికి వరద రావచ్చునని తెలుస్తున్నది (న్యూ సి)

రష్యాకు స్వీడన్ క్షమాపణ

తమ విమానం సోవియెట్ భూభాగంపై ఎగిరిన ఫలితం

స్టాక్‌హోమ్ జూన్ 18 శుక్రవారంనాడు రష్యన్ భూభాగంమీద తమ గస్తీవిమానం ఒకటి ఎగిరి నందుకు స్వీడన్ ఈ వేళ సోవియట్ ప్రభుత్వానికి క్షమాపణ చెప్పింది ఈవిమానం ఎగిరిన మూడురోజుల తరవాత మరొక స్వీడిష్ గస్తీవిమానం బాల్టిక్ సముద్రంమీద రష్యన్లచే కూల్చబడినదని స్వీడన్ ఆక్షేపణ తెలిపి ఉన్నది

జూన్ 16వ తేదీన ఒక స్వీడిష్ యుద్ధ విమానం సోవియెట్ ప్రాంతీయ సముద్రంమీద ఎగిరినదని విరసిస్తూ సోవియట్ విదేశాంగ మంత్రి విషిన్‌స్కీ మాస్కోలోని స్వీడిష్ రాయబారికి ఒక సందేశాన్ని అందిచేశారు

నిన్న కూల్చబడిన విమానం విషయమై స్వీడిష్ మంత్రి వర్గమీ, సాయుధబలాల అధిపతులూ నేడు చాలాసేపు చర్చించారు

సోవియట్ రాయబారి కొర్యాలయం దగ్గర అల్లరి జరిగినందుకు సోవియట్ రాయబారి నేడు ప్రభుత్వానికి విరసన తెలియచేశారు

జర్మనీ జపాన్ శాంతి ఒప్పందాల ప్రతిఘటన

ప్రపంచ కార్మిక ఫెడరేషన్ నిశ్చయం

లండన్ జూన్ 17 జర్మనీ, జపాన్ శాంతి ఒప్పందాలను ప్రపంచదేశాలు ఆమోదించకుండా చేసేనిమిత్తం జూన్ 25 నుంచీ అంతర్జాతీయ ప్రతిఘటనోద్యమాన్ని పడపటానికి ప్రపంచ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ నిశ్చయించిందని సోవియట్ వార్తాపత్రిక ప్రావ్‌డా ప్రకటించింది

జర్మనీ, జపాన్‌ల ప్రజలు ప్రజాస్వామ్యానికీ, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకూ జరుగుతున్న పోరాటాలను ప్రపంచ కార్మికులంతా బలపరచాలని ఫెడరేషన్ కార్యవర్గం ఒక విజ్ఞప్తి చేసింది దీనికి వివిధదేశాల కార్మికులతో డ్యాటు లభించగలదని ఆశించబడుతున్నది పరస్పర సైన్య సహాయ ఒప్పందాలు చేసుకున్న దేశాలలోని కార్మికులు ఆ ఒప్పందాలు రద్దుకావటానికి ఆందోళన చేయాలని కూడా కోరబడినది

జపాన్‌లో ప్రదర్శనలు

టోక్యో జూన్ 17 జపాన్‌ప్రభుత్వం తలపెట్టిన విద్రోహ కార్యాల నిరోధబిల్లుకూ, కార్మిక శాసనాల సవరణబిల్లుకూ నిరసనగా నేడు జపాన్ అంతటా 8 లక్షలకుపైగా కార్మికులు పనిమానేశారు ప్రదర్శనలు జరిగినవి టోక్యో విశ్వవిద్యాలయ గేట్లను 8వేల మంది విద్యార్థులు బద్దలుచేసి సభ జరిపారు

కార్మికులలోనూ విద్యార్థులలోనూ పోలీసులకు అక్కడక్కడ సంఘర్షణలు జరిగినవి జపాన్ పాతరాజధాని టోక్యోలో ప్రదర్శనజాబులపై పోలీసులు టియర్‌గాస్ ఉపయోగించారు 100 మంది ప్రజలు పోలీసులు గాయపడ్డారు 40 మంది అరెస్టయినారు ఇతరచోట్ల మరి 18 మంది అరెస్టయినారు

తూర్పు జర్మనీ పునరాయుధ ధారణ

బెర్లిన్, జూన్ 17 పశ్చిమ జర్మనీ పునరాయుధధారణకు ప్రతిక్రియగా తూర్పు జర్మనీ కూడా పునరాయుధధారణ చెయ్యాలనీ, ప్రపంచశాంతి సంరక్షణకు ప్రస్తుత పరిస్థితులలో ఇంతకన్నా మార్గాంతరం లేదనీ చెబుతూ తూర్పు జర్మనీలోని "డెమొక్రాటిక్ పక్షాలకూటమి' ఈ వేళ ఒకతీర్మానం చేసింది

తూర్పు జర్మనీ ప్రజలూ పశ్చిమ జర్మనీ ప్రజలూ ఏకమై పాన్ ఒడంబడికను పార్లమెంటు ఆమోదించకుండా చూడాలనీ పశ్చిమ జర్మనీ ప్రభుత్వాన్ని పదభ్రష్టం చెయ్యాలనీ, తీర్మానంలో హెచ్చరించబడింది ఈ విధంగా చేసి నట్లయితే, జర్మనీ ఏకీకరణకు నిర్బంధ రహితమైన ఎన్నికలకు విదేశ సైన్యాల ఉపసంహరణకు మార్గం ఏర్పరచినట్లవుతుంది

లండన్, జూన్ 17 తూర్పు, పశ్చిమ జర్మనీల ఎన్నికల పర్యవేక్షణకు తటస్థ రాజ్యాల సంఘాన్ని ఏర్పాటుచేసే విషయమై సోవియట్ యూనియన్‌లో చర్చించటానికి పశ్చిమరాజ్యాలు అంగీకరించినవన్న వార్త బ్రిటిషు విదేశాంగ కార్యాలయోద్యోగి ఒకరు నేడు ప్రకటించారు

ఇండోచైనాలో గెరిల్లాల విజృంభణ

వాషింగ్టన్, జూన్ 16 ఇండోచైనాలో కమ్యూనిస్టు గెరిల్లాలను అణిచేవిషయమై అమెరికా, ఫ్రాన్సులు ఉన్నతాధికారులు పేడిక్కడ రహస్య సంప్రదింపులు ప్రారంభించారు

ఇండోచైనాలో ఫ్రెంచిసామంత రాజ్యాల మంత్రి లాటార్నో ఫ్రెంచి ప్రతినిధివర్గానికి నాయకుడు ఈ సంప్రదింపులు వారంరోజులు జరుగుతాయని ఫ్రాన్సుకు యీ రంగంలో అమెరికా చేయవలసిన సైనికసహాయం, సైనిక సామగ్రిలేనుతుంటే వచ్చేసు అమోదించినది

ఆంధ్రరాష్ట్ర విషయమై నెహ్రూ వద్దకు పార్లమెంటుసభ్యులరాయబార యత్నం. చివరకు విరమణ

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, జూన్ 16 కేంద్రంలో కొత్తమంత్రివర్గం ఏర్పడినతరువాత ఆంధ్రరాష్ట్ర స్థాపనకోసం ప్రయత్నం జరుగుతున్నదనే అనవచ్చు ప్రయత్నం చేసేవారు పత్రికలకు ఎక్కకూడదనుకుంటే ప్రయత్నం లేదనటానికి వీల్లేదు రాజ్యాంగానికి ప్రతికూలంగాని ఒక పని జరుగటానికి, రాజ్యాంగ విరుద్ధమైన ఆందోళనలు అనవసరం ఎనిమిదవ ఎడ్వర్డును సింహాసనం దిగమని బ్రిటన్ ప్రజలు ఆందోళన చేయలేదు ముగ్గురు పెద్దలు ఎడ్వర్డు దగ్గరకు వెళ్లి "సింహాసనాన్నైనా స్వీకరించండి లేక సింప్సన్‌నైనా స్వీకరించండి రెంటినీ స్వీకరించటం మన ఆచారాలకు పరిపడదు' అని చెప్పారు వెంటనే సింహాసనం దిగిపోయాడు ఎడ్వర్డు అలాగే ఆంధ్రరాష్ట్రంకోసం ఆందోళనలు రాయబారాలు అనవసరం అనవసరం అనో చెప్పటానికి కొన్ని కారణాలున్నాయి ఒకటి- ఆందోళనవల్ల ప్రజల్లో, నాయకుల్లో చీలికలు కలుగుతాయి రెండు-ఆందోళనవల్ల సమస్యకు స్థానికత్వం పోయి దేశానికంతకూ మరొక పెద్దసమస్య వచ్చిపడుతుంది మూడు-ఆందోళనవల్ల ఆ సమస్యపట్ల ఉండే వ్యతిరేకత పైకి ఉబుకుతుంది ఇప్పటికి ఈ మూడు జరిగాయి ఎన్నికలకు ముందు శ్రీ జవహర్లాల్ నెహ్రూ, ఎన్నికల తర్వాత ఆంధ్రరాష్ట్రం విషయమై తన నిర్ణయానికి వస్తానని చెప్పారు నూతన మంత్రివర్గం ఏర్పడినమర్నాటికి రాష్ట్రాన్ని ఏర్పాటుచేయమని ఆంగ్లేయులను చేయటం ఎంతవరకు ఉచితం? రాజ్యాంగాన్ని పరిపక్వత అనుదించే రోజుల్లో- ఒకరోజాలా- ఒక రిద్దరుకాయకులు ఆంధ్ర దేశంలో సాగుతున్న ముఠారాజకీయాల తిరుగాళ్ళపు పరుగెత్తుకుపోకుండా ప్రభుత్వానికి సరిగ్గా చెప్పకున్నట్లుంటే ఏనాడో రాష్ట్రం వచ్చివుండేదని డా॥ లంకా సుందరం చెప్తున్నారు తిరిగి మళ్ళీ ఢిల్లీలో ప్రయత్నాలు సాగుతున్నాయి ఇద్దరు ఆంధ్రప్రముఖులు తామువేసే తీర్మయత్నాన్ని తెరచాటునే ఉంచాలని నిశ్చయించుకున్నారు ఇదిగాక ప్రస్తుతం నెహ్రూగారికి ఆంధ్రరాష్ట్రం విషయమై లభించిన వస్తువంపద యేమిటి? "రాష్ట్రంవద్దు- రక్తభయం ఉందిసుమా" అని హెచ్చరిక టెలిగ్రాములు "రాష్ట్రం ఇవ్వాలి- లేకుంటే నానాలీభత్వం చేస్తాం ఛస్తాంకూడా మ" అని బెదిరింపు టెలిగ్రాములు ఇవా ఆంధ్రవాసికి ఔన్నత్యానికి ప్రాతినిధ్య నివేదనలు! రాష్ట్రం కావాలనేవారికి, వద్దనేవారికి ఒక విజ్ఞానపటిమ!

వాలుగు రోజుల క్రిందట శ్రీ బి ఎస్ మూర్తి, రాష్ట్రంకోసం 'ఆంధ్ర సభ్యుల రాయబారంవస్తుంది దర్శన మవ్వమని' శ్రీ నెహ్రూకు కొందరు ఆంధ్ర పార్లమెంటు సభ్యుల సంతకాలతో ఒక జాబును పంపారు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు రాష్ట్రం కావాలని మొన్నీ మధ్య నే తీర్మానించి శ్రీ నెహ్రూకు పంపిందికాబట్టి తాము యీ రాయబారంలో ఉండనక్కర్లేదని కాంగ్రెసుసభ్యులు భావించారు డా॥ లంకా సుందరం తానొక్కడూ ఒక పాకీ కాబట్టి, తన వ్యక్తిత్వపు మనుగడకోసం, అసలు ఈరాయబారం వెళ్ళదల్చే సభ్యుల ఐక్యభావనను ఊహించి, ఈ రాయబారంలో పాల్గొన నిరాకరించారు పోతే మిగిలింది ప్రజాపార్టీ కమ్యూనిస్టు, పోషిస్టు, స్వతంత్రపక్షాలు 'రాయబారం' జూన్ 16 నాడు రావచ్చునని శ్రీ నెహ్రూ వ్రాశారు తీరా అసలు ఉత్తరం వ్రాయించిన శ్రీ మూర్తిడిల్లీనుంచి మరొక్కడికో వెళ్ళిపోయారు మిగిలినవారు శ్రీ ఆర్ వేపగిరిరావు మకాంలో ఒకసారి, శ్రీ నూతక్కి రామశేషయ్యవద్దనిలో మరొకసారి సమావేశమై మద్రాసును నిందుగా ఉంచటమూ, చెరిసగం చేయటమూ అనే

బృహత్సమస్యలపై తలలు కూడక— రాయబారం పంపటంలేదని పండిట్‌జీకి సందేశం పంపారు! ఆంధ్రులకు ఏ ఆంధ్రరాష్ట్రం కావాలో అధమం ఆంధ్రులైనా తెలుసుకోటం మంచిది స్వాములవారి రాష్ట్రమా?—కమ్యూనిస్టుల రాష్ట్రమా?—కాంగ్రెసు రాష్ట్రమా?—లంకా సుందరంగారి రాష్ట్రమా?—లెజవాడ రామచంద్రారెడ్డిగారి రాష్ట్రమా?—ఎవరిరాష్ట్రం? ప్రస్తుతం ఒకమార్గం ఉంది రాష్ట్రస్వరూపంపై తర్జనభర్జనలను మానివేసి యావద్భారతానికి ఆచార్యపీఠంలో వున్న డా॥ రాధాకృష్ణకు, కేంద్ర

రాజ్యాలవైఖరి మొదలైన అంశాలు చర్చించబడతవనీ తెలుస్తున్నది

మామన్ పథకానికి ఇటలీ ఆమోదం

రోం జూన్ 16 యూరప్ ఉక్కు బొగ్గుపరిశ్రమల ఏకీకరణానికి ఫ్రెంచి మంత్రి మామన్ ప్రతిపాదించిన పథకాన్ని ఇటలీ పార్లమెంటు నేడు ఆమోదించింది దీనితో యీ పథకంలో ఉన్న ఆరుదేశాలు ఇటలీ ఫ్రాన్సు జర్మనీ బెల్జియం హాలెండు లక్సెంబర్గు దేశాలు- ఎత్తకాన్ని ఆమోదించినవి

కార్మికమంత్రి శ్రీ గిరికి ఈ విషయాన్ని పూర్తిగా వదిలివేసి—వారి ప్రయత్నాలకు సంపూర్ణంగా ఆమోదం చూపటం మంచిది వారికంటే రాష్ట్రాభిమానం అధికంగా వున్నదను కొని పూర్వపద్ధతులనే అవలంబించదల పెట్టేవారికి ఆందోళనా గౌరవం చివరదాకా దక్కుతూనే ఉంటుంది

జనాభాను ఒట్టి ప్రజాసభ ప్రాతినిధ్యం

రాజ్యాంగ సవరణకు బిల్లు

బిశ్వాస్ ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూన్ 16: జనాభా లెక్కలు పూర్తి అయినతర్వాత ప్రజా సభలో ప్రాతినిధ్యం విషయమై రాజ్యాంగంలో కొన్ని సవరణలు చేయవలసిన అవసరం కన్పించినందువల్ల, అందుకు అనుకూలంగా తెగిన సవరణచెయడానికి అధికారాన్ని సన్నిదత్తం చేయవలసిందనినిరూపిస్తూ న్యాయమంత్రి శ్రీ సి సి బిశ్వాస్ నేడుపార్లమెంటు ప్రజాసభలో ఒక బిల్లు ప్రతిపాదించారు

ప్రస్తుతం ఏ జనాభా ఆందవాలను ప్రాతిపదికను అనుసరించి, నియోజకవర్గాలను యేర్పాటు చేశారో అంతకన్నా ఈ లెక్కలవల్ల జనాభామించి వున్నట్లు తేలింది అయితే పార్లమెంటులో ఎన్నుకోబడగల ప్రతినిధుల సంఖ్యయొక్క గరిష్ట ప్రమాణం 500 గా రాజ్యాంగం నిర్ణయించి వున్నకారణంచేత పార్టు 'ఏ' పార్టు 'బి' రాష్ట్రాలకు కేటాయించిన స్థానాలకు పెంచే పావకాశం ఏమీలేదు అందువల్ల ప్రతి 7 లక్షల 20 వేలమంది ఒక సభ్యుడు అన్నదాన్ని 7 లక్షల 50 వేల మందికి ఒకసభ్యుడు అని మార్చడం యోగ్యంగా భావించబడుతున్నది అయితే రాజ్యాంగంలో 81 (1) (బి) అంశంలో ప్రతి 5 లక్షలమంది ? క సభ్యుడు అని విధించబడివుంది ప్రస్తుతం వున్న పార్లమెంటరీ నియోజకవర్గాలలో వోటర్ల సంఖ్య ఇందుకు చాలా మించివుంది అందువల్ల రాజ్యాంగంలోని ఈ అంశాన్ని సవరించి, పై అంశాలను 8 లక్షల 50 వేలగాను (జనాభా) 6 లక్షల 50 వేలగాను (ఓటర్లు) మార్చాలని ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది

విజయవాడలో విరివిగా బియ్యం

తిఘుబండారానికి ప్రజలు తెచ్చుకొనే వడ్లు మరపట్టడానికి మిల్లులకు అనుమతి

విజయవాడ, జూన్ 17 చౌకధరకు బియ్యం అమ్మే కొట్లు యేర్పాటు చేయడమ్ మూలంగా పట్టణంలో యీ ఉదయం నుంచీ బియ్యం అమ్మకం జరుగుతోంది అనేక దుకాణాల్లోను వీధి మూలల్లో అమ్మకం నిమిత్తం బియ్యం రాసులుగా పోసుకొని ఉన్నారు

నిన్న రేషన్ దుకాణాలు ఎత్తివేయడంలో సేరు 11 అణాలకు పెరిగిన ధర యివాళ తగ్గింది మంచి రకం బియ్యం సేరు 8 అణాలకు అమ్ముతున్నారు అంటే, కంట్రోలు రేటు కన్న సేరుకు అర్ధణా ఎక్కువన్నమాట

మద్రాసు నుంచి ఉత్తర్వులు వచ్చి రావడంతోనే జిల్లా కలెక్టరుగారు, యీ ఉదయం నుంచి, చౌకధర కొట్ల ద్వారా బియ్యం సరఫరా చేయడానికి చర్యతీసుకొన్నారు ఇది వరకటి రేషనింగ్ పద్ధతులన్నింటికీ ఒక్కొక్కదానికి 10 పౌండ్ల బియ్యం అందజేశారు పుష్కలంగా బియ్యం లభించేవరకూ ఈ చౌకబియ్యం కొట్లలో 7 బౌన్సుల చొ॥ న యిస్తారని అధికారవర్గాలు తెలియ చెప్పారు

ఉదయం పట్టణమందు వివిధ ప్రాంతాలలో సేరు బియ్యం 9 అణాలు 11 అణాలమధ్య అమ్మడం జరిగింది కాని, మధ్యాహ్నానికి ధరతగ్గి 8 అణాలదగ్గర స్థిరపడింది చుట్టుప్రక్కల ఊళ్లనుంచి బియ్యం రాగలవని కొద్ది రోజుల్లోనే పరిస్థితి చక్కబడగలదని సప్లయి అధికారులు అభిప్రాయ పడుతున్నారు

ప్రజలు తిండికి తెచ్చుకొనేధాన్యం మరపట్టి యివ్వవలసిందిగా, కృష్ణాజిల్లా కలెక్టరుగారు, మిల్లు యజమానులకు ఉత్తర్వులు చేసినట్లు జిల్లా సప్లయిస్ ఆఫీసరుగారు చెప్పారు

ఉద్యోగులకు స్వస్తి

కృష్ణాజిల్లా సివిల్ సప్లయిస్ సిబ్బందిలో ధాన్యం కొనుగోలు తతంగ్రగారు 26 కార్యాలయ సప్లయి ఆఫీసర్లు ఒక అసిస్టెంటు తాలూకా సప్లయి ఆఫీసరు సహా 56 మంది నిన్న ఉద్యోగాలనుండి తొలగించారు ఒక్క 7 రిని తప్ప మిగతా వారందరినీ, రేషన్యూ డిపార్ట్‌మెంటులోకి తీసుకోవడానికి కలెక్టరుగారు సమ్మతించారట జోనల్ ప్రాంతాలలో ధాన్యం రవాణాకు మిగత వాటికంటే ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలని విజయవాడ రైల్వే అధికారులకు ఉత్తర్వులు వచ్చినట్లు తెలిసింది

చాటుగా, ఆభరణాల తర్లింపు పయత్నం

హైదరాబాద్ ప్రముఖునికి 10 లక్షలు జరిమానా

బొంబాయి, జూన్ 18 విలువగల రత్నాలను, ఆభరణాలనూ చాటుగా ఇండియానుంచి దేశరాష్ట్రయటానికి ప్రయత్నించినందువల్ల బొంబాయి కస్టమ్స్ కలెక్టరు హైదరాబాద్ ప్రముఖుడు నవాబ్ జహీర్ యార్ జంగ్ బహదూర్‌కు 10 లక్షలూ, ఆయన భార్యకు 5 లక్షలూ నేడు జరిమానా విధించారు ఆ ఆభరణాలనూ, రత్నాలనూ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన ఉత్తరువు చేశారు

ఈ తర్లింపు ప్రయత్నం ఏప్రిల్ 19 న జరిగింది

కస్టమ్స్ ఉద్యోగులకు ఈవిషయమై ముందుగా వే సమాచారం తెలిసింది ఆభరణాల్లో అధికభాగం బీగం ధరించిన గుడ్డపటకాలో దాచబడిఉన్నవి

హైద్రాబాదులోని బ్యాంకు వ్యవహారం

మేల్కోట్ ప్రకటన

హైద్రాబాదు, జూన్ 17 1948 జనవరి 30 తారీకునాడు ఉమ్మిబ్యాంకులో 21 లక్షల 19 వేల హాలీ రూపాయలు, 8 వేల బి జి రూపాయలు లూటీ చేయబడినట్లు హైద్రాబాదు ఆర్థికమంత్రి డా॥ జి ఎస్ మేల్‌కోటే నేడు రాష్ట్ర శాసన సభలో ఒక ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానం చెప్పారు ఉమ్మిబ్యాంకు లూటీ వివరాలు బయట పెట్టడం ఇదే ప్రథమం

ఇందులో 27 వేల హాలీ రూపాయలు తిరిగి దొరికాయి ఆ మొత్తం ప్రభుత్వం ఖాతాకు జమకట్ట బడింది

మహబూబాబాద్ వద్ద అగ్నిప్రమాదం

60 లంబాడీగుడిసెలు దగ్ధం 30 పుట్ల ధాన్యం నష్టం

మహబూబాబాదు, జూన్ 18 ఈ నెల 10 వ తేదీనాడు వారాయణపురం అనే పూరివద్ద ఒక లంబాడీ తండా వేసుకున్న గుడిసెలు నిప్పు అంటుకొని వాటిలో 60 గుడిసెలు తగులబడ్డాయి 20, 30 పుట్ల ఆహారధాన్యం అగ్నికి ఆహుతి అయిపోయింది, 3 మూడులు, ఒక దున్నపోతు నిప్పులో కాలిపోయాయి

ఒక లంబాడీ గుడిసెలో అన్నం తండుతూ వుండగా నిప్పురవ్వలు లేచి గుడిసె అంటుకొని, ఇంత ప్రమాదానికి దారితీసింది నిప్పు ఆర్పడానికి గూడా ఎవరూ తండాలోలేరు అంతా పొలాలకు వెళ్ళారు. పైగా వేడిగా వున్న పొడిగాలివీస్తూవుండడంగూడా దీనికి తోడుపడింది పొలాల నుంచి జనం వచ్చేటప్పటికి తండా అంతా దగ్ధం అయిపోయింది

ఈ విషయం తెలిసి తాసిల్‌దారు శ్రీ నరసింగరావు తండావున్న చోటికి వెళ్ళి, తన సహాయాన్ని వారికి సమకూర్చారు

నగరంలో కూరగాయల పెంపకం స్కీము పొడిగింపు

మద్రాసు, జూన్ 18: మద్రాసు నగరంలోను, పరిసరప్రాంతాల్లోనే, కూరగాయలను ఎక్కువగా తండించు ఉద్దేశ్యంతో 1951 మే 25 వ తేదీ ఉత్తర్వులో మంజూరు చేసిన స్కీమును 1952 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి మద్రాసుప్రభుత్వం ఒక సంవత్సరంపాటు పొడిగించింది

ఎగుమతి దిగుమతి, విలువల సూచీ సంఖ్యలు

మదరాసు, జూన్ 16 1952 మార్చి నెలలో, ఆర్థిక సలహాదారుని లెక్కల ప్రకారం విదేశ దిగుమతుల సూచీ సంఖ్య 430 అంటే 7 పాయింట్లు హెచ్చింది ఎగుమతుల విలువ సూచీ సంఖ్య 402 24 పాయింట్లు హెచ్చింది కోస్తాదిగుమతుల విలువ సూచీ సంఖ్య 492 అంటే 9 పాయింట్లు తగ్గిందన్నమాట ఎగుమతుల విలువ సూచీ సంఖ్య 538 20 పాయింట్ల హెచ్చింది

క్రితం సంవత్సరం ఇదే మాసంలో విదేశదిగుమతుల విలువ సూచీసంఖ్య 517 ఎగుమతుల సూచీసంఖ్య 493 కోస్తా దిగుమతుల సూచీసంఖ్య 498 కోస్తా ఎగుమతులవిలువ సూచీ సంఖ్య 718

మోటారుబండ్ల టాక్సేషన్ లైసెన్స్

మద్రాసు జూన్ 18 ఈ ఏడాది సెప్టెంబరు 30 వ తేదీకో అంతమయ్యే క్వార్టర్‌కు అన్ని రకాల మోటారు బండ్లకు మద్రాసు ట్రావన్ అండ్ లైసెన్సింగ్ శాఖ డెప్యూటీ పోలీసు కమిషనరు కార్యాలయంలో ఈరోజు నుంచి టాక్సేషన్ లైసెన్సులు ఇవ్వబడతవి మోటారుబండ్ల యజమానులు రొక్కం రూపంగాని, చెక్కుద్వారా కాని పన్ను చెల్లించవచ్చు చెక్కులు మారక సొమ్ము సకాలంలో వసూలు కాకపోతే అలవ్రాంగా వసూలు అయినట్లు పరిగణించి తగిన చర్యతీసుకొనబడుతుంది

ఆసియా రక్షణ అమెరికా బాధ్యత

సాధ్యపడదని బ్రాడ్లీ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 17: ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలాంటి వ్యవస్థను ఆసియాలో నిర్మించి పోషించగల శక్తిమంతుడు అమెరికాకు లేదని అమెరికా సేనానాయకమండలి అధ్యక్షుడు జనరల్ ఓమార్ బ్రాడ్లే సెనేట్ సబ్‌కమిటీలో స్పష్టంచేశాడు

"ఆసియాలో ఇట్టి రక్షణ వ్యవస్థను ఏర్పరచడానికి అక్కడ బలీయమైన ప్రభుత్వాలు గానీ చాలినన్ని సైన్యాలు గానీ లేవు అట్లాంటిక్ దేశాలలో చేసుకున్నట్టుగా ఇండో చైనా, బర్మా, సయాం ఇండియా, పాకిస్తాన్‌లతో అమెరికా ఒడంబడికలు చేసుకోవటం మన ప్రజలకు ఇష్టంవుండదనే నా అభిప్రాయం ఉత్తర అట్లాంటిక్ దేశాలలో దేనిమీద దాడిజరిగినప్పటికీ, దానిని స్వదేశంమీద జరిగిన దాడిగాపరిగణించ గలమని అమెరికా ఆ దేశాలకు హామీయిచ్చింది ఆసియా దేశాలకు ఇట్టి హామీ యివ్వటం అమెరికా ప్రజలకు ఎంతవరకు అభిమతం అవుతుందో అనేప్రశ్న అలాఉంచి అది మిలిటరీరీత్యా మాత్రం సందర్భమైన విషయం కాదని నా అభిప్రాయము ఇట్లాచేయటం, సైనికంగా మనశక్తికి మించిన భారాన్ని మోతికి ఎత్తుకోవటమే అవుతుంది"

సెనేటర్ కోలెండు వేసిన ఒక ప్రశ్న

కుటీర పరిశ్రమలకు కేంద్ర ప్రోత్సాహం

మంత్రి కృష్ణమాచారిగారి ఉద్ఘాటన

పరిశ్రమలశాఖ గ్రాంటుకుపార్లమెంటుఆమోదం

న్యూఢిల్లీ జూన్ 17 ఈ సంవత్సరానికి వాణిజ్యపారిశ్రామికశాఖ ఖర్చులనిమిత్తం భారతప్రభుత్వం కోరిన 47 కోట్ల రూపాయలను ప్రజాప్రతినిధిసభ ఈవేళ మంజూరుచేసింది

వాణిజ్య పారిశ్రామికశాఖ నిర్వహణగురించి సభ్యులుచేసిన విమర్శలకు సమాధానంఇస్తూ, శ్రీ టి టి కృష్ణమాచారిగారు, తాము మెయవలసినధోరణి అవలంబించినదనీ అయినప్పటికీ ప్రజల విమర్శలను దృష్టిలో పెట్టుకొని తమ శాఖలోని లోటుపాట్లను ఎక్కడికక్కడ సరిదిద్దడానికి తాము కృషి చేస్తునే వున్నామనీ అన్నారు అనంతరం కుటీరపరిశ్రమల విషయం ప్రస్తావిస్తూ, ప్రజల జీవనప్రమాణం అభివృద్ధి చెందాలంటే, భారీ పరిశ్రమలతోపాటు కుటీర పరిశ్రమలను కూడా పెంపొందించటం అవసరం అనీ, ఈ రెండురకాల పరిశ్రమలను సమన్వయపరచి, దేశంలో దేనికి అర్హమైన స్థానాన్ని దానికి లభింపజేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ విశదీకరించారు

కుటీర పరిశ్రమల దారుల కష్టనిష్ఠురాలనురించి తమకు ఒకరు చెప్పనవసరం లేకుండానే వాటిని తీర్చటం తమ విధిగా ప్రభుత్వం భావిస్తోంది కుటీర పరిశ్రమదారులకు బలమైన వ్యవస్థ అంటూ ఏదీ లేకపోవటం మూలాన వారికి అలనాపాలనా సరిగా జరగటం లేదని అనుకోవటం పొరపాటు "

జనసమూహాలకావాలకు అనవసరంగా కావలసిన యంత్రసామగ్రిని విదేశాలనుంచి తిగుమతి చేయించేందుకు ప్రభుత్వం ప్రయత్నించగలదనీ ఈ విషయమై పరిశ్రమదారులతో త్వరలోనే తాము సంప్రతింపులు ప్రారంభించగలమనీ కృష్ణమాచారిగారు చెల్లడిచేశారు

వీధారులో జనము పండించే రైతులకు ప్రభుత్వం వీలైనంతప్రోత్సాహం కల్పిస్తుంది

శ్రీకాకుళంలో ఉత్పత్తిఅయే జనపనార బహువారికరంగా వుంటోంది, మేలిరకం నారతో కలిపి దీనిని వాడవలసించేగాని అచ్చంగా దానికతడే ఉపయోగించేందుకు ఆస్కారంలేదు, అయినప్పటికీ ఈ శ్రీకాకుళం జనముకు కూడా తగినంత ధర పలికేట్టు ప్రభుత్వం చూస్తుంది అని ఆయన హామీ ఇచ్చారు

స్వదేశంలో విదేశీయులు నెలకొల్పిన పరిశ్రమల గురించి కమ్యూనిస్టులు చేసిన విమర్శలకు సమాధానం ఇస్తూ, భారతదేశంయొక్క యోగమాలకుగాని మన ఆర్థిక స్వాతంత్ర్యానికిగాని ఈ పరిశ్రమలవల్ల ఏమాత్రం భంగం కలిగేట్టున్న వాటిని ప్రభుత్వం తక్షణమే రద్దుచేయగలదనీ, ప్రజాశ్రేయస్సును సంరక్షించాలని అభిలషించటంలో కమ్యూనిస్టులకు తాము ఎంతమాత్రం తీసిపోమనీ, స్పష్టం చేశారు

నిజం చెప్పాలంటే, స్వదేశీ పరిశ్రమలకన్న ఈ విదేశీయులు నెలకొల్పిన పరిశ్రమలే ఎక్కువ సమర్థంగాను న్యాయంగాను నిర్వహించబడుతున్నాయి ఇండియాలోని బ్రిటిష్ పారిశ్రామికదారులు కార్మికుల కరువు బత్యాలను ధరల కనుగుణంగా పెంచడానికి నిశ్చయించారు అంతేగాదు, ప్రభుత్వానికి చెల్లించవలసిన ఆదాయపుపన్ను యావత్తూ న్యాయంగా లెక్కకట్టి ఎప్పటికప్పుడు చెల్లించివేస్తున్నారు, మనవారిలాగా డబుల్ అకౌంట్లు తయారుచేయడం వారికి చేతకాదు

కొంతమంది విదేశీపెట్టుబడిదారులు లాభం రాకపోయినప్పటికీ కూడా పరిశ్రమ అనుమానీ పేయకుండా వాటిని ఎలాగో అలాగు నడుపుకుపోవడానికి ప్రయత్నిస్తున్నారు, వారి ఈ పద్ధతుల ప్రశంసనీయం

స్వదేశంలోని విదేశీ వ్యాపార సంస్థలు అన్నీకూడా ఇట్టి ఉత్తమ విధానాలను అవలంబించాలని ప్రభుత్వం కోరుతోంది ప్రభుత్వానికి స్వదేశీ పరిశ్రమలమీదవలెనె విదేశీ పరిశ్రమలమీద గూడా పరిమితమైన కంట్రోలు వుంది "

రష్యాకు ఇండియాకు మధ్య వ్యాపారం అభివృద్ధి అయేటట్టు చూడాలని కమ్యూనిస్టులు భారత ప్రభుత్వంతో మొర పెట్టుకోవటంలో అర్థం లేదు, ఇండియాలోని తక్కిన దేశాల వాణిజ్య కమీషనర్ హోస్తరుగానే, రష్యన్ వాణిజ్యకమీషనర్లు గూడా భారతీయ వ్యాపారస్థులతో సంపర్కం పెట్టుకొని వాణిజ్యాన్ని పెంపొందించడానికి కృషిచేయాలి, ఒకానొక వస్తువు తక్కువధరలలో కన్న, రష్యాలో చౌకగా దొరుకుతున్నదని ప్రభుత్వానికి తెలియచ్చినట్లయితే, ప్రభుత్వం ఆ సమాచారాన్ని వ్యాపారస్థులకు తప్పకుండాఅందజేస్తుంది ఉభయ దేశాలమధ్య వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం తాను చేయగల్గిందంతా చేస్తునేవుంది "అనంతరం పునరుద్ధరణశాఖ తెలూకు ఖర్చుపద్దులు వెరిసి 7 06,00,000 రూపాయలు చర్చకు తీసుకోబడ్డాయి ఈ చర్చ సందర్భంలో 7 కోతితీర్మానాలు ప్రతిపాదించబడ్డాయి

శ్రీమతి సుచేతాకృపలానీ ప్రసంగిస్తూ ఎదురుగుండా ఢిల్లీ విధులలో ఎందరో అనాథ కాందిశీకులు ఆకలితో విలవిలస్తుండగా ప్రభుత్వం కాందిశీకులలో నూటికి 95 మందికి పునరావాసం కల్పించామనిప్రగల్భాలు పలకడం విపరీతంగా వుందనీ ప్రభుత్వం ఇంతవరకు ఉభయ దేశాలలోను వున్న కాందిశీకుల ఆస్తులిలువ ఎంతో కూడా లెక్కకటలేదని విమర్శించింది

శ్రీమతి రేణు చక్రవర్తి (కమ్యూనిస్టు) కాందిశీకులు తయారుచేసే వస్తువులను విక్రయించడానికి సంఘాలు ఏర్పాటుచేయాలనీ, కోఆపరేటివ్‌లకు సబ్సిడీలు ఇవ్వాలనీ సూచించింది అల్లురాయ్ శాస్త్రిగారు కాందిశీకులను అందరినీ ఎటిదేశానికి వారిని తిప్పి పంపి స్వగృహాలలో వారికి పునఃప్రవేశం కలుగజేసినప్పుడే ఈ సమస్య పరిష్కారం అయినట్లు భావించడానికి వీలుఅవుతుందని అన్నారు అచింతరామ్‌గారు (కాంగ్రెసు) మాట్లాడుతూ కాందిశీకులకు ఒకేమొత్తంగా కాకపోయినా కొన్ని వాయిదాలమీద నష్టపరిహారం ఇవ్వాలనీ ఇవ్వకలసిన పరిహారంలో అధికభాగం మొదటి వాయిదాలోనే ముట్టజెప్పాలనీ సూచించారు

నందలాల్ కర్మగారు (రామరాజ్య పరిషత్తు) పలుకుబడిగల కాందిశీకులకు మాత్రమే ప్రభుత్వము ఋణాలు ఇచ్చిందనీ మొత్తంమీద ఈ కాందిశీకుల విషయంలో ప్రభుత్వం ప్రవర్తన అంతా గూడా కాకుల్నికొట్టి గద్దలకు వేసినట్టుగా వుందనీ, విమర్శించారు అనంతరం సమావేశం రేపటికి వాయిదా పడింది

పులితో పోరాడిన కోయ మృతి

భద్రాచలం జూన్ 17 ఇటీవల మోరమూర (యిక్కడికి 18 మైళ్లలో ఉన్నది) పెద్దపులితో హోరాహోరిగా పోరాడిన, ప్రసిద్ధకారీ కోయం చిన్నరాజులు పులిపంజా దెబ్బలవల్ల తీవ్రంగా గాయపడినందున, మరణించాడు అతని సోదరుడుగూడా, యీ పులిపంజా దెబ్బలవల్ల గాయపడ్డాడు కానిస్థానిక ఫాస్కరచికిత్సాలయంలో కోలుకొంటున్నాడు (స్వ వి)

కృష్ణాజిల్లా అవనిగడ్డలో తంగిరాల వీరరాఘవయ్యగారి స్థలంలోనిర్మింపబడిన పు జావందిరమున ఏప్రిల్ 25 నుండి 29 వరకు శంకర జయంతి కృష్ణామండల వేద విద్వత్ పరిషత్సభలు జరిగినప్పుడు తీసిన గ్రూపుఫోటో రోజులపాటు తంగిరాల రాఘవయ్యగారు విశేషధనం వ్యయపరచి, పండితులను శాస్త్రవేత్తలను సముచితరీతి సత్కరించి సభలు జయప్రదమగుటకు తోడ్పడిరి

నవచైనాలో భూ సంస్కరణలు

డా॥ భగవంతంగారి అనుభవాలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, జూన్ 16 చైనా ప్రభుత్వం అమలు జరిపిన వ్యావసాయక సంస్కరణలవల్ల నే ఆదేశం ప్రజలు సుఖులు, సౌభాగ్యవంతులు కాగల్గారు అని డా॥ ఎస్ భగవంతం నేడిచ్చట్ల ఇండియా-చైనా మిత్రమండలి వారి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించారు డా॥ భగవంతం ఈ మధ్య భారత సంస్కృతిక రాయబార సభ్యులుగా చైనాలో పర్యటించి వచ్చారు ఈ సభకు హైదరాబాదు విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్ ఎన్ సుప్తా అధ్యక్షత వహించారు

చైనా ప్రజలకు కమ్యూనిజంను గురించి అంతగా తెలియదు అయితే, ఈ భూమి సంస్కరణలవల్ల ప్రతి రైతుకు కొంత నేల, ఒక ఇల్లు తిండికి, గుడ్డకు లోపంలేకుండా జరిగిపోయే సావకాశం లభించింది చైనా ప్రభుత్వం స్వరూపం ఎట్టిదికో దాని తత్త్వం ఏమిటో ఇట్టి ప్రశ్న లేమీ సామాన్య వ్యక్తికి పట్టినట్లు నాకు కన్పించలేదు అయితే మావ్ సేటుంగ్ వల్ల తమకి అదృష్టం కల్గిందని అంతా నమ్ముతున్నారు అని ఆయన చెప్పారు

చైనా యువజనంలో ఉత్సాహం జాతీయాభిమానం తొణికిసలుగా కన్పిస్తాయి చైనాలో ఎవ్వరూ ఇంగ్లీషు మాట్లాడరు ఇంగ్లీషు బాగా వచ్చిన వారుగూడా దేశభాషల్లోనే మాట్లాడతారు ఒక విశ్వవిద్యాలయం అధ్యక్షునితో నేను మాట్లాడాను ఆయనకు ఇంగ్లీషు బాగా వచ్చు అయినా వారితో మాట్లాడేటప్పుడు ఒక దుబాసీని పెట్టుకొని చైనాభాషలోనే సంభాషణ సాగించారు ఈమా సంభాషణ మొత్తంలో ఒక ఇంగ్లీషుమాట గూడా ఆయన నోటివెంట రాలేదు

చైనీయుల్లో అద్భుతమైన క్రమశిక్షణ కన్పిస్తుంది ప్రజలు ఎంతో మర్యాదతో వ్యవహరిస్తూ వుంటారు చైనాలో స్త్రీలకు పురుషులతో సమానమైన హక్కులు నిచ్చారు అక్కడి స్త్రీలకు తాము స్త్రీలమన్న కష్టు గూడా వుండదు స్త్రీలు, పురుషులు ఒకేవిధంగా వస్త్రధారణం చేస్తారు

చైనాకు రష్యా అపరిమితంగా సాంకేతికమైన సహాయాన్ని చేకూరుస్తున్నదని, అయితే, ఈ రష్యన్ సాంకేతికులు ఎంత వెనకవుండి వ్యవహారాన్నంతా చైనీయులచేతనే నడిపిస్తూ వుంటారని డా॥ భగవంతం తెలియజేసారు తమ కాళ్లమీద తాము నిలబడాలని చైనావారి భావం అట్లా నిలబడటంకోసంగాకొంతపాటవం కుంతితం అయినా పరవాలేదని వారు అనుకుంటూ వుంటారు, అని ఆయన చెప్పారు

భూమిసంస్కరణలు ఎట్లా అమలు జరపబడ్డాయో వివరిస్తూ డా॥ భగవంతం ఈలా చెప్పారు ప్రభుత్వం తరపు మనుష్యులు కొంతమంది ప్రతి గ్రామంలోనికి, అక్కడి సాగు అయ్యే భూమివంతా తమవశంచేసుకొని, పాతికకొద్దల నన్నింటిని తగలపెట్టి ఆనేలను తిరుగా పంచారు ఇందులో పరిహారం మొదలైనవాటి ప్రసక్తిలేదు

పత్రికలకు చైనాలో స్వాతంత్ర్యం ఉన్నదా? అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ చైనాలో పత్రికలు ప్రభుత్వం ఆధీనంలో వుంటాయని, పత్రికా స్వాతంత్ర్యం అంటే వారి భావం వేరు అని చెప్పారు

చైనా కార్మికులకు కూలీ ఎంత ఇస్తారు? అన్న మరొక ప్రశ్నకు సమాధానం ఇస్తూ కనీసం వేతనం 180 రూపాయలు అని చెప్పారు వీరికి యాజమాన్యంలో గూడా భాగం వుంటుందన్నారు.

వైద్య కళాశాలల్లో ప్రవేశం

ఆరోగ్య మంత్రికి వైద్యసంఘాల వినతి

మద్రాసు, జూన్ 18 డా॥ టి ఎస్ తిరుమూర్తిగారి అధ్యక్షతన, ఆంధ్ర, మద్రాసురాష్ట్ర వైద్యసంఘాలపక్షాన డా॥ జి వి హనుమంతరావు డా॥ కె విశ్వనాథరావు డా॥ కె సి సంబియార్, డా॥ శివరామకృష్ణన్, డా॥ కె వి వెంకప్పగారలు ఆరోగ్యశాఖామంత్రి ఎ బి షెట్టిగారిని ఇవాళచూసి ఒక విజ్ఞప్తిని సమర్పించారు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ను గుర్తించాలనీ వైద్యవ్యవహారాలకు సంబంధించిన కమిటీలలో తమ సంఘాల ప్రతినిధులకు ప్రాతినిధ్య ఇవ్వాలనీ, వైద్య కళాశాలలో ప్రవేశం పాధ్యవైద్యంతవరకు వైద్యుల సంతానికి ఇవ్వాలని తెలుపుకున్నారు అనుభవంఉండి ఆసక్తిగల ఉద్యోగులను మళ్ళీ తీసుకోవాలని కోరారు

గుంటూరు మెడికల్ కాలేజీలో 1952 నుంచి మూడవ ఏడు కోర్సు ప్రారంభించాలని, క్లినికల్ కోర్సుకు గూడా ఏర్పాటుచెయ్యాలని కోరారు అసిస్టెంటు సర్జన్ జీతాలు రూ 400 నుంచి 800 లు సివిల్ సర్జన్లకు రు 800 నుంచి రూ 1200 లు ప్రొఫెసర్లకు రూ 1000 లు-1800 ఏర్పాటు చేయాలని కోరారు మంత్రిగారు సానుభూతితో ఈ విషయాలు పరిశీలిస్తామన్నారు.

ప్రభుత్వాలకు కావలసినబుణాలను కేంద్రప్రభుత్వమే సేకరించాలి

భారతప్రభుత్వ ఆర్థికమంత్రి సూచనతో రాష్ట్ర ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యంగారి ఏకీభావం

మధుర, జూన్ 17 ప్రజల దగ్గర ప్రభుత్వాలు తీసుకునే ఋణాలన్నిటినీ కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పిన దానితో తాను ఏకీభవిస్తున్నానని మదరాసు ఆర్థిక మంత్రి సి సుబ్రమణ్యం గారు నేడిక్కడ ప్రకటించారు కేంద్ర మే అప్పులు తీసుకుంటే, అన్ని వర్గాలలోను ఉన్న ఆదనపు డబ్బును సేకరించటానికీ, అన్ని ప్రాంతాలల్లోనూ ఒకేవడ్డీ ఉండేలాగుకూ వీలు ఉంటుందని ఆయన అన్నారు

మధుర మునిసిపల్ సంఘం సమర్పించిన సమస్యపత్రానికి జవాబిస్తూ ఆయనపై అభిప్రాయాన్ని వెల్లడించారు డబ్బుకోసం మునిసిపాలిటీ ప్రజల దగ్గర అప్పులు చేయటానికి ప్రభుత్వం అనుమతించదని ఆయన తెలియజేశారు పన్నులద్వారానే మునిసిపాలిటీలు తమ పరిస్థితిని చక్కచెట్టుకోవలసి, డబ్బుగల మునిసిపాలిటీలుప్రభుత్వాన్ని గ్రాంటు కోరరాదనీ ఆయన అన్నారు మునిసిపల్ సంఘం వ్యవహారాలను సక్రమంగా నడుపుతున్నప్పుడు ప్రజలు అదనపు పన్నులను చెల్లించడానికి ప్రజలు వెనకాడరాదని ఆయన హెచ్చరించారు

'ఆహార కంట్రోలు నేరాలను రద్దుచేయాలి

పి తిమ్మారెడ్డిగారి అభ్యర్థన

యర్రావారిపాలెం జూన్ 12 మద్రాసు ముఖ్యమంత్రి రాజాజీ ఆహార ధాన్యాలపై కంట్రోలు ఎత్తివేసినందుకు కృషికార్ పార్టీనాయకుడు పి తిమ్మారెడ్డి ఎం ఎల్ ఎ గారు సంతోషిస్తూ "కేంద్రప్రభుత్వము విధించిన మరి కొన్ని కంట్రోళ్ళను గూడా రద్దు చేయడానికి రాజాజీ ప్రయత్నించాలి" అని అర్థిస్తున్నారు

"కంట్రోళ్ళు తీసివేశాక గాబట్టి తిండిగింజల ఉత్పత్తిదారులమీద లోగడ ఆహార కంట్రోలు ఉల్లంఘనలకు పెట్టిన కేసులన్నిటి రద్దు చేయాలని రైతుల తరపున విజ్ఞప్తి చేస్తున్నాను సాధ్యమైనంత త్వరలో మద్యనిషేధ చట్టాన్ని రద్దుచేసి బస్సుసర్వీసులు వేలం వేయించుటకు రాజాజీ ఉపక్రమించవలెను' అని తిమ్మారెడ్డిగారు తమ ప్రకటనలో కోరుతున్నారు

కంట్రోళ్లు రద్దు శ్రీకాకుళం పరిస్థితి

శ్రీకాకుళం, జూన్ 17 మిగులు జిల్లాగా లెక్కకు వచ్చిన శ్రీకాకుళం జిల్లాలో రూరల్ రేషనింగ్ గతే యేడాదే తీసివేశారు ఒక్క శ్రీకాకుళం పట్నంలో మాత్రం రేషనింగు బలవంతాన ప్రజలపై యిన్నాళ్ళూ రుద్దారు ఎన్ని టెలిగ్రాములు విన్నపాలు యిచ్చినా గజరాజభోగాలు విపరీత ధరలకు విక్రయింప చూపడంవల్ల గత 6 నెలలుగా డిపోలో బియ్యం ఒక్క గింజయినా చెల్లలేదు వారానికి 386 బస్తాలు బియ్యం చెల్లే 14 డిపోలలో గత 6 మాసాలైనా బస్తాలు కూడా అమ్ముడు పోలేదు చుట్టుమైలుదూరంలో సన్నబియ్యం, యీ డిపో ధరకంటే అణా అర్ధణా తక్కువధరకు లభించడంవలనే రేషనింగు దానికదే జనబలిలో పోయింది

ఐతే మదరాసు ప్రభుత్వం ఎత్తివేసిన కంట్రోళ్లు రేషనింగు అమలు పద్ధతులవల్ల అంతవరకూ దొంగతనంగా ప్రతివారు తెచ్చుకొనే బియ్యం యిప్పుడు బాహాటంగా తెచ్చుకోవడం బుట్టలతో, బస్తాలతో వీధులెంట అమ్ముడం 2 3 దినాలుగా కనిపిస్తోంది కాని ధర రోజురోజుకీ కాసి అర్ధణా పెంచి చిల్లరవర్తకులు అమ్ముతున్నారు యింతకు ముందు దొంగతనంగా వెళ్ళే లారీలు నిర్భయంగా వెడుతున్నవి

ప్రభుత్వం నిర్ణయించిన ధర గరిష్ఠ ధాన్యం రు 26 లు వుంటే రు 260లకు కూడా గ్రామాలంట ఆ ప్రొక్యూర్మెంటు ఏజంట్లుకొని పుల్ పాలిషు బియ్యంగా అమ్ముతున్నారు

కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వం

కార్యకర్తలకు గుంటూరు జిల్లాకాంగ్రెసుఅధ్యక్షుని విజ్ఞప్తి

తేనాలి, జూన్ 16 గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు ఆలపాటి వెంకట్రామయ్యగారిలా విజ్ఞప్తి చేస్తున్నారు

"కాంగ్రెసులో ప్రాథమిక సభ్యులను చేర్పించుటకు గడువు యీ నెల ఖరు వరకు మాత్రమే ఉంది వ్యవధి చాలా స్వల్పంగాన అన్ని ప్రాంతాలలోని కాంగ్రెసు కార్యకర్తలు చురుకుగా పనిచేసి వీలైనంత ఎక్కువమందిని సభ్యులుగా చేర్పించవలెను ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఎక్కువమంది కాంగ్రెసులో చేరి కాంగ్రెసుఅభివృద్ధికి పాటుపడాలని ప్రజలకు గూడా విజ్ఞప్తి

ఉస్తానియా విశ్వవిద్యాలయ సెనేటు

కార్పొరేషను తరపున సభ్యులు

హైదరాబాదు, జూన్ 17 ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనెట్‌కు కార్పొరేషన్ తరపున సభ్యులుగా నేడు శ్రీ భోజరాజు, శ్రీ పరసింగ ప్రసాదులు ఎన్నుకోబడ్డారు

రాష్ట్ర సరళరా బోర్డుకు శ్రీకొత్తూరుసితయ్యను ఎన్నుకొన్నారు

నగరంలో ఆహారధాన్యాల ధరలను పెంచివందుకు అధికోపణ తెలుపుతూ శ్రీరామమూర్తి ప్రతిపాదించిన తీర్మానానికి సభవారు అనుమతి తిరస్కరించారు అందుమీదట శ్రీ మూర్తి కాంగ్రెసు పార్టీవారి అప్రజాస్వామ్య విధానాన్ని గర్హిస్తూ సభలోంచి వెళ్లిపోయారు

కమ్యూనిస్టుల దరఖాస్తులు

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

హైదరాబాద్, జూన్ 17 శ్రీ మనోహరరాజ్ పాత్రేనా, అడ్వొకేట్ నేడు హైదరాబాదు హైకోర్టులో 9 మంది కమ్యూనిస్టు డిటెన్యూల తరపున హేబియస్ కార్పస్ పిటిషనులను దాఖలు పరిచారు ఈ డిటెన్యూలు తొమ్మిదిమంది స్త్రీలు హైదరాబాదు కేంద్ర కారాగారంలో వున్నారు

ఆ డిటెన్యూల పేర్లుఇవి (1) ఆదమ్మ, (2) ఇంద్రాదేవి (3) కోటమ్మ, (4) శశిరేఖ, (5) ప్రమీలాదేవి, (6) కాశమ్మ, (7) చిలకమ్మ (8) కోటన్మ, (9) సత్యవతీదేవి

వీరిని డిటెయిను చేసి వుంచడానికి అయిన కారణాలు రాజ్యాంగంలో 22 అంశానికి అనుగుణంగా లేవని, ఆ వున్న కారణాలుగూడా సాపేక్షతకంగానూ, నిర్దుష్టంగానూ లేవని వీరితరపు ఈ ఎటిషన్లలో వాదించబడింది అదీ కాక, తెలంగాణాలో పోరాటం ఉపసంహరింప బడటం, ప్రభుత్వంవారు ఆ ప్రాంతంలో పరిస్థితులు చక్కబడినట్లు అంగీకరిస్తూ వుండటం, వీటవలె తమ డిటెన్షను అనవసరమని, తాము శాంతియుతంగా పౌరధర్మ నిబద్ధమైన జీవితాన్ని గడపనిశ్చయించుకున్నకారణం చేత తమ్ము వదలడంవల్ల ప్రమాదం ఏమీలేదని ఈ పిటిషన్లలో వారు పేర్కొన్నారు

ఆంధ్ర రాష్ట్ర మత్స్య పరిశ్రమ యిబ్బందులు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

శ్రీకాకుళం, జూన్ 16 ఆంధ్ర కోస్తా ప్రాంతాల్లోనూ పరలు తెంపరులు మెడలకు నీటివనరులలోనూ చేపలుపట్టి జీవించే కండ్ర, కేవిటి, జేస్తజాలరి వాడబల్లి మొదలైన మత్స్యపారిశ్రామిక వర్గాల దుస్థితిని వివరిస్తూ మద్రాసు ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారికిని ఆహారమంత్రి సుబ్రమణ్యం గారికిని కేంద్ర ఆహార మంత్రి రఫీఅహమ్మద్ కిద్వయ్‌గారికి సమగ్రనివేదిక సమర్పించినట్లు ఆంధ్ర రాష్ట్ర మత్స్య పారిశ్రామిక కాంగ్రెసు కార్యదర్శి యర్ శివరామమూర్తి గారు తెలుపుతున్నారు

ఆ నివేదికలో ముఖ్యంగా యీ దిగువ సహాయం అర్థించ బడినదట

రాష్ట్రంలోనూ జిల్లాలల్లో మత్స్యపారిశ్రామిక సలహా సంఘాలు స్థాపించాలి పరలు తెంపరలు మొదలగు నీటి వనరులను జాతీయం చేయాలి మత్స్యపారిశ్రామికులకు సాంకేతిక శిక్షణ యిచ్చే పరిశోధక కేంద్రాలు యేర్పాటుచేయాలి సముద్రపు మొగల్లోను వాటి నానుకొని ఉన్న పరలుతెంపరల్లోనూ అన్ని కాలాల్లో నీరుండేట్లు కట్టలు నిర్మించాలి

వివిధ ప్రాంతాలలో పట్టిన చేపలు చెరువనున్న కేంద్రాలలో పరిశుభ్రంచేసి, వాటి అమ్మకానికి ప్రతి తాలూకాలలోను కేంద్రాలను యేర్పాటుచేసి రవాణా సౌకర్యాలు కల్పించాలి ప్రతి జిల్లాలోనూ ప్రతి యేడూ మత్స్య ప్రదర్శనం జరపాలి చేపలు నూలు అమ్మకంపై పన్ను రద్దు చేయాలి

కో ఆపరేటివ్ సంఘాల్లో చేరకలప్రతి మత్స్య పారిశ్రామికునికి చేరు ధనం వడ్డీలేని ఋణంక్రింద ప్రభుత్వం మంజూరు చేయాలి

ముఖ్యమంత్రి సంచారం

మదరాసు జూన్ 18 మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు జూన్ 20 వ తేదీన మద్రాసులో బయలుదేరి తిరునల్వేలిజిల్లాలో సంచారంచేసి 28 కు మద్రాసువస్తారు

ఆరోగ్య మంత్రి

మద్రాసు జూన్ 18 ఆరోగ్యశాఖామంత్రి ఎ బి షెట్టిగారు జూన్ 20 రాత్రి కారులో బయలుదేరి రాణిపేటవెళ్లి 21 కలకడ చిత్తూరువెళ్లి 21 రాత్రికి మద్రాసు చేరుతారు.

మద్రాస్ కార్పొరేషన్ నియోజక వర్గాలు

సమాన సంఖ్యగల వోటర్లు వుండేట్లు విభజనకై విజ్ఞప్తి

మదరాసు, జూన్ 17: ఎలెక్టరల్ డివిజనుల సంఖ్యను పెంచుటకునూ సమాన సంఖ్యలో ఓటర్లు వుండునట్లు నియోజక వర్గములను విభజించేందుకు వీలుగ సిటీ మునిసిపలు చట్టమును సవరించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ సిటీకార్పొరేషన్ కవున్సిల్ ప్రత్యేకంగా సమావేశమై తీర్మానించింది

చట్టం సవరించే కరకు సిటీ కవున్సిల్ ఎన్నికలను వాయిదా వేయవలసిందని కూడా కవున్సిల్ ప్రభుత్వాన్ని కోరింది సమావేశమునకు మేయరు శిబగతుల్లా అధ్యక్షత వహించారు

"ఏ నియోజకవర్గంలోనూ 6 వేల మంది ఓటర్లకు మించి వుండకుండా ఎలెక్టరల్ డివిజనులను 50 నుండి 80కి పెంచుటకు వీలుగ సిటీ మునిసిపలు చట్టమును సవరించవలెనని ఈ కవున్సిల్ ప్రభుత్వాన్ని కోరుతున్నది' అనే తీర్మానమును శ్రీ ఎ ఆర్ వి ఆచార్ గారు మరి 18 మందితో కలిసి ప్రతిపాదించారు

శ్రీమతి త్రిపురసుందరి శ్రీ ఎస్ తిరువెంగడ వాయకర్ తీర్మానమును బలపర్చారు

తీర్మానంలో కోరిన ప్రకారం ప్రతి డివిజనుకు ఇంతిమంది ఓటర్లు వుండాలని నిర్దేశించాలన్న ఎన్నికల సమయంలో చట్టమును సవరించ వలసి వుంటుందని శ్రీ ఒలైదుల్లా అన్నారు సంస్థలకు ప్రత్యేక ప్రాతినిధ్యం వుండకూడదని ఆంధ్రా సీపీఐ సవరణ ప్రతిపాదించారు శ్రీ కె వినాయగం డివిజనులను సక్రమంగా పునర్విభజన చేయాలన్నారు

ఇప్పుడు ఇటు వంటి తీర్మానం చేయుట వల్ల ఎన్నికలను వాయిదా వేయించుటకు ఉద్దేశించినట్లు భావించుకుంటుందని శ్రీ సుంటూరు వరసింహారావుగారు అన్నారు ఇటువంటి తీర్మానమును కొంతకాలము క్రిందట చేతికుకొనివచ్చిన కారణం డెడివని చెప్పారు శ్రీ యర్ జీవానందం జాలర్లకు కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలని అన్నారు పకాలలో ఎన్నికలు జరుపకపోతే కౌన్సిల్ కక్షిపీనం అయిపోతుందని డా॥ పి అలగశింగరి నాయుడు అన్నారు శ్రీ వి ఎస్ దేవరాజులు నెట్టిగారు సంస్థలకు ప్రాతినిధ్యం తీసివేయకూడదనీ శ్రీ జి సెల్వపతిచెట్టి కార్మికులకు ప్రాతినిధ్యం వుండాలనీ అన్నారు సాధ్యమైనంతవరకు అన్ని నియోజకవర్గాల్లో ఓటర్లు సమానంగా వుండాలని శ్రీ వి ఎ మూర్తిగారు సవరణ ప్రతిపాదించారు శ్రీ సి వి పాండ్యన్ మాట్లాడుతూ డివిజనుల పునర్విభజనసాధ్యంకానిచో ఎక్కువమంది ఓటర్లువున్నచోటనుండి ఇద్దరు కవున్సిలర్లను ఎన్నుకోనివ్వాలని సూచించారు

శ్రీ కె యం సుబ్రహ్మణ్యంగారు పరిపాలనాధికారం యావత్తునూ కవున్సిల్‌కు అప్పగించేందుకు వీలుగ చట్టమును సవరించాలనీ అంతవరకు ఎన్నికలను వాయిదా వేయాలనీ ఒక సవరణ ప్రతిపాదించారు

శ్రీ ఇ కె మనావలన్‌గారు డివిజనుల సంఖ్యను డివిజన్‌కు 10 వేలమంది ఓటర్లు వుండేలాగున 50 నుండి 60 కి పెంచుట మంచిదన్నారు

శ్రీ బి ఎ మూర్తి కె ఎం సుబ్రహ్మణ్యంగార్ల సవరణలతో శ్రీ ఆచార్ ప్రతిపాదించిన తీర్మానమును కవున్సిల్ ఆమోదించింది

అంతకుపూర్వం నగరంలో మంచి నీటి సప్లయికి అవసరమైన ఏర్పాట్లు చేయుటకు రు 1,62 750 ల అప్పు ఇవ్వవలసిందని ప్రభుత్వాన్ని కోరుటకు కవున్సిల్ తీర్మానించింది

ఇటవల అతివృష్టివలన బాధపడుతున్న పడవాలలో నివసించే వారి సహాయార్థం వెయ్యి రూపాయలు మంజూరు చేశారు

శ్రీ సి ఎ బాలన్‌కు తుమాభిక్షు నివ్వవలని మదరాసు ప్రభుత్వము అధ్యక్షుని కోరుతూవున్న శ్రీ కె వినాయగం ప్రతిపాదించిన తీర్మానమును ఇది మునిసిపలు పాలనకు సంబంధించిందికాదని చెప్పి క్రమవిరుద్ధమని త్రోసివేశారు

దినదినాభివృద్ధి అవుతున్న కార్పొరేషన్ డిపార్టుమెంటులు నిమిత్తం రిప్పన్‌భవనములబద్ద అదనముగ ఇంకో గృహనిర్మాణమునకు కవున్సిల్ రు 2 లక్షలు మంజూరుచేసింది

గుంటూరులో విపరీతమైన ఎండలు వడగాడ్పులు

నీటికరవు మరీ తీవ్రమైందట

గుంటూరు జూన్ 17 పట్టణములో నీటిఎద్దడి చాలా తీవ్రరూపము దాల్చినది రోహిణి ఎండలను మించిన ఎండలు, గాడ్పులు వీచుచు మృగశిర ప్రజల భయకంపితులు గావించుచున్నది ఒక్క చినుకుకూడ వానకురియక నూతనంగా త్రవ్వించబడిన భావులలోవున్న కాసిని నీరు కూడ పీల్చుకొని పోయినవి వాన లెప్పుడు కురియునా, భావులలోకి నీరెప్పుడు వచ్చునా అను ఆశతో ప్రజలు ఆకసమువంక చూచుచు పురపాలక సంఘ నీటిపంపిణీ విధానంపై విసుగుచెంది ఆశలు వదలుకున్నారు స్వ వి

హైదరాబాదుకమ్యూనిస్టులకు రష్యా ఆర్థిక సహాయం

సంస్థాన శాసనసభలో సభ్యుని ప్రకటన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు జూన్ 17 హైదరాబాదు శాసనసభలో ప్రస్తుతం ప్రతిపక్షంలోవున్న కమ్యూనిస్టులు దేశాన్ని అరాచకం పాలుచేయడానికేగాక, రాష్ట్రంలోశాంతి భద్రతలకు భంగం జాటిల్ల చేయగలందులకుగూడా విదేశీ సహాయాన్ని స్వీకరించి పనిచేసినట్లు శ్రీ కొండా లక్ష్మణ్ నేడు హైదరాబాదు శాసనసభలో బడ్జెట్‌మీద మాట్లాడుతూ ఉద్ఘోషించారు

హైదరాబ

ఎప్పుడైనను సరే, ఎక్కడున్నప్పటికి



మలినములోని క్రిములు మీ చేతులను పట్టుకొని

మీ శరీరముమీదకుకూడ వ్యాపించవచ్చును

అపాయములను రానీయకండి

— చేతులను మరియు శరీరమును

నియమముతప్పకుండ

లైఫ్‌బాయ్ సబ్బుతో

కడుగుకొనండి

మలినములోని క్రిములనుండి మిమ్మలను అది రక్షించును!

COMFORT • PERFORMANCE • SAFETY • ECONOMY

Dodge

KINGSWAY CUSTOM

THE PREMIER AUTOMOBILES LTD

Factory Agra Road, Kurla. H O Construction House, Ballard Estate Bombay

DEALERS:

M/s ADDISON & Co LTD

Mount Road Madras

ఆ కడుపునొప్పి బాధను ఇప్పుడే అణిచి వేయండి!

నిర్లక్ష్యంచేయబడిన అజీర్ణబాధ బాలాప్రమాదకరమౌతుంది

మీకు వాస్తవంగా ఇష్టమైన అనేక ఆహారపదార్థాలు అజీర్ణభయం మూలంగా తినడం మానివేస్తే జీవితం వగం వచ్చినట్లౌతుంది. మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు వ్రణంతప్పంతటా అనేక రోగాలనుండి అజీర్ణబాధ విముక్తులౌతారని కోట్లమంది అదే విధంగా దానిని మీకుకూడా తోడ్పడ నివ్వండి

ఒక్క మోతాదు కొన్ని క్షణాలోపునే అజీర్ణబాధను నివారిస్తుంది దీనిని నియమంగా సేవిస్తే, అజీర్ణానికి మూలకారణమైన పరిస్థితి జాలావరకు తక్కువరకమవుతుంది. నిర్లక్ష్యంచేయబడిన అజీర్ణబాధ బాలాప్రమాదకరమైనదనీ నేడ అన్యవ్యక్తే మమ్మందు తీవ్రసంతాపకారణమౌతుందనీ తుదకు అతిప్రమాదకరమైనట్టి, పదర్శ కన్యంకావట్టి పరిస్థితి ఏర్పడుతుందన్న సంగతిని జ్ఞాపకం ఉంచుకోండి కనుక మీరు మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరుపై ధారంచేసి జీవితాన్ని పార్శకమొనర్చుకోదానికై మీకు నచ్చినట్టి పుష్కరమైన రకరకాల దివ్యమైన ఆహారపదార్థాలను సేవించే భాగ్యంపొందండి

జ్ఞాపకం ఉంచుకోండి మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు జగద్విఖ్యాతమైనది—కనుక, అనేకమంది దీనిని అనుకరించదానికి ప్రయత్నిస్తారు అందువలన "అలెక్స్ పి మెక్లీన్" సంతకం ఉన్న అసలైన పరుటనే మీరు జాగ్రత్తగా కనిపెట్టికొనాలి.

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు

కాపీరైట్ వివరాలకు శ్రీ ఎస్ మెహరిషన్, నం ఎ కే హౌస్ (ఇండియ) లిమిటెడ్ పో ఈ 8527 బొంబాయి 26 పో బా 887, కలకత్తా పో బా 1870 మదరాసు

'ఆంధ్ర దేశానికి ప్రత్యేక తంతి తపాలాసర్కిల్ ఏర్పాటు చేయాలి'

రాష్ట్రసంఘ విజ్ఞప్తి—వార్షికసభలో బి ఎస్ మూర్తి ఎన్ వి ఎల్ నరసింహారావుగార్ల ప్రసంగాలు

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, జూలై 16, జాతికి పెరిగిపోతున్న ప్రజావసరాలను తీర్చుగలిగేటందుకుగాను, ఆంధ్ర దేశానికి ప్రత్యేకంగా తంతి తపాలాసర్కిల్ యేర్పాటు చేయాలి" అని యివాళ నిన్న యిచట జరిగిన ఆంధ్రరాష్ట్ర తంతితపాలా యూనియన్ చతుర్థ వార్షిక మహాసభలో ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానం చేశారు

ఈ యూనియన్ శాఖలవారందరూ రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు శ్రీ ఇంద్ర వ్యవహరించాలని ఆదేశిస్తూ మరో తీర్మానం చేశారు యూనియన్ ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలో నెలకొల్పుటకు నిశ్చయించారు

బి యస్ మూర్తిగారు మహాసభను ప్రారంభిస్తూ, "భారతదేశం స్వతంత్ర దేశమయినతరువాత తమూడ తంతితపాలాశాఖ వ్యాపారసంస్థమాదిరిగా యుండటం భాగ్యంగాదు అది ప్రజోపయోగసంస్థగా మార్పబడవలెను ఈ విషయం స్పష్టపరుస్తూ భారత ప్రభుత్వం తమ విధానాన్ని ప్రకటించాలి" అని విజ్ఞప్తిచేశారు

మహాసభ నిన్న పాయంత్రము విజయవాడ త్రియన్ ఆర్ ఆర్ అండ్ సి బి ఆర్ శాఖాల ఆవరణలో శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావుగారి అధ్యక్షతన జరిగింది

ఆంధ్ర దేశము నలుమూలల నుండి సుమారు 300 మంది ప్రతినిధులు పాల్గొనియున్నారు

సభ జయప్రదము కావాలని కోరుతూ దేశము నలుమూలలనుండి వచ్చిన శుభ సందేశాలను ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ కె వి కోటేశ్వరరావు గారు చదివి వినిపించారు

ఈ క్రిందివారు శుభ సందేశాలను పంపించారు,

శ్రీ తులసీదాస్, శ్రీరామమూర్తి, అఖిలభారత తంతితపాల వర్కర్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, మద్రాసు పోస్టుమాస్టరు జనరలు మేజరు సి వి రాజన్, టెలిగ్రాఫ్ డైరెక్టరు శ్రీ కె వి రంగనాథన్, గుంటూరు పోస్టలు సూపరింటెండెంటు శ్రీ పాచ్ యస్ మిత్ర, తిరుచినాపల్లి డివిజన్ ఆర్ యస్ యస్ సూపరింటెండెంటు శ్రీ యస్ రాఘవన్, ఆఫీస్టెంటు పోస్టుమాస్టరు జనరల్ శ్రీ కె జనార్దన్, పంజాబు తంతితపాల వర్కర్ల శాఖకు చెందిన శ్రీ కె వి కర్మ, తంతితపాల వర్కర్ల కర్నూలు శాఖ కార్యదర్శి, అనంతపురం శాఖ అధ్యక్షులు, మొదలగువారు

ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టరు కె నాగేశ్వరరావుగారు అధ్యక్షులను, ప్రారంభకులను, ప్రతినిధులను ఆహ్వానించారు [వీరి ఆహ్వానోపన్యాసం యిదివరలోనే ప్రకటింపబడింది సం॥]

మహాసభను ప్రారంభిస్తూ శ్రీ మూర్తిగారు ఆంధ్రరాష్ట్రప్రసక్తి తెచ్చి యింతవరకు రాష్ట్రనిర్మాణము జరుగకపోవడానికి ముఖ్య కారణం మనలో ఐకమత్యము లేకపోవుటేనని అన్నారు ఆంధ్రులలో, అనూయారహితమైన కృషి, ఆశ్యోన్య సహకారము లోపించినవి యీ రెండు అలవరచుకొనుట ఎంతయు అవసరమని చెప్పారు

గ్రేడ్ యూనియన్లను గూర్చి మాట్లాడుతూ గ్రేడ్ యూనియన్లను రాజకీయ పార్టీలకు ముడిపెట్టినచో చాల ప్రమాదము వాటిల్లుతుందని ఎక్కడనైనా కార్మికులు అందరూ ఒకటేనని హక్కులకు పోరాడే సమయంలో రాజకీయపార్టీల సంబంధం తగదని హెచ్చరించారు భారతదేశంలో గ్రేడ్ యూనియన్ ఉద్యమం అభివృద్ధికి కారకులైన శ్రీ గిరి తోషీగార్లకు కృతజ్ఞత తెలిపారు మూర్తిగారు తంతితపాల విషయం గురించి యిలా అన్నారు

"ప్రతిపోస్టు ఆఫీసులోను తగినంత మంది సమర్థులైనవారిని నియమింపవలెను వారికి న్యాయమైన అన్ని సౌకర్యములు కూర్చవలసిన భాధ్యత ప్రభుత్వానిది

తంతితపాలా శాఖ వ్యాపార సంస్థగా ఉండడం భాగ్యంగాదు పోస్టలు రేట్లు పెంచినచో ఎక్కువబాధ పడేవారు పేదవారు కాబట్టి ఈశాఖను ప్రజా ఉపయోగ సంస్థగా మార్చవలసియుంటుంది

ఈ శాఖవారు ఎప్పుడూ కోరుతున్న కోర్కెలలో ముఖ్యమయినది కేంద్ర వేతన నిర్ణాయక సంఘ నిర్ణయాలను అమలు పరచుట ఈ విషయాన్ని ప్రభుత్వ ఆమోదించింది త్వరలో ఉత్తర్వులు గూడ జారీచేయగలదు యింతవరకు ఎందుకు అమలు జరుపబడలేదనినతో అది అధికారుల అలసత్వమే

ఆనేకమయిన సంఘాల నియామకం జరిగింది ఆసంఘాలు తమ నివేదికలు నివేదించాయి ఏది ఏమైనా ప్రతివానికి జీవనానికిచాలిన కనీసవేతనము యివ్వవలయును

మన ప్రభుత్వము కావున మనము కొంత త్యాగబుద్ధి చూపాలనడం సబబే కాని ప్రభుత్వము గూడ మన సౌకర్యములు మన ఉద్యోగులు నిబంధనలు పి టి బి మ యా క్ర ద్ద న కీ ం శ మ ల కీ న శా ఖ తీ

ప్రభుత్వముపై యున్నది ప్రభుత్వము ఈ వర్కర్ల యూనియన్లను గణించవలెను

ప్రభుత్వము ఒక ఆదర్శ యజమానిగా యుండి, తక్కినవారి నందరిని విస్తరింపను అనుసరించునట్లు చేయవలయును

అయితే కోర్కెలు మహాసభలు జరిపి తీర్మానాలు పంపినంతమాత్రాన సఫలం కావాలవు తీర్మానము చేసిన తరువాత పట్టుదలతో కోర్కెలు సఫలీకృత మయ్యేవరకు నిద్రపోకుండా పనిచేయవలయును తీర్మానముల వెనుక దృఢత్వము, స్థిరత్వము యుండవలెను అన్నిటికన్న ముందుగా యీ కోర్కెలు న్యాయమైనవిగాను, ధర్మమైనవిగాను యున్నవని నిర్ధారణ చేసుకొనవలెను"

ప్రత్యేక సర్కిల్

ప్రత్యేకమైన ఆంధ్ర తంతి తపాలా సర్కిల్ యేర్పాటునుగూర్చి ప్రస్తావిస్తూ మూర్తిగారు యీ విధంగా అన్నారు

ఆంధ్రదేశమునుండి వచ్చిన యే కోర్కెనైనా అది ఎంతన్యాయమైనదైనా, ఒక విధమైన రంగు అద్దాల ద్వారా చూస్తారు అంటే పక్షపాతబుద్ధితో చూస్తారు

అన్నివిషయాలు నిర్ణయింపబడి ప్రత్యేక సర్కిలు యేర్పాటు చేయుటకు నిర్ధారణచేయబడిన తరువాత, విజయవాడలో యీ శ్రీ త్తిసర్కిలు ఆఫీసు ఏర్పాటు చేయుటకు తగినభవనములు లేవనే కుంటిసాకుతో యింత వరకు ఏర్పాటుచేయలేదు

పట్టుదలతోను, నిశ్చితమైన ఏకసంకల్పంతో మన ప్రత్యేక తంతితపాలా సర్కిలును కోరుదాం అదేవిధంగా మన ఆంధ్రరాష్ట్రం అదేవిధంగా మనకు ప్రత్యేకమైన రైల్వేకోసం, అని మూర్తిగారు అన్నారు

మద్రాసు తంతి తపాలా సర్కిలు చాల పెద్దది యింత పెద్దదానిని మదరాసులోయుండి అజమాయిషీ చేయుట చాల కష్టతరమైన పని పరిపాలనా సౌకర్యము దృష్ట్యాగూడా ఈప్రత్యేక సర్కిలు ఏర్పాటుచేయుట చాల అవసరము

నేటి తక్కువ నిర్మాణము ఎంత అవశ్యకమో, ఎంత ఉపయోగకరమో ప్రభుత్వము గుర్తించాలి ఈ కోర్కె న్యాయ సమ్మతమైనది చాల అవసరమైనది

తమ ప్రారంభోపన్యాసాన్ని ముగిస్తూ తంతితపాలా శాఖలో పనిచేస్తున్నవారు సోదరభావముతోను, పై అధికారులతోను తదితరులతోను సహకార సుహృద్భావములు పెంపొందించుకొనవలసిందిగా విజ్ఞప్తిచేశారు

కోర్కెల సఫలతకు పోరాటం సాగించవలసినది ప్రభుత్వముపైగాని అధికార పదవులలోనున్న వ్యక్తులతో గాదని గుర్తించివలయునని విజ్ఞప్తి చేశారు

అధ్యక్షోపన్యాసం

మహాసభకు అధ్యక్షతవహిస్తూ కంట్రోళ్లు ఎత్తివేయడం చాల వంచపని అని శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావుగారు అన్నారు

ఆంధ్రులలో ఐకమత్యము లేదని చెబుతూ ఆంధ్రుల పురోభివృద్ధికి ఎప్పుడు ఎలాంటి ప్రయత్నము జరిగినను, ఆంధ్రులలో కొందరు ఆ ప్రయత్నములు భగ్నము చేసినంతవరకు నిద్రించరు అదే మన దౌర్భాగ్యము మన తమిళ సోదరులనుండి ఈ విషయమును నేర్చుకొనవలెను అని నరసింహారావుగారు అన్నారు

ఆంధ్రదేశములో తంతితపాలా శాఖలో సౌకర్యములు చాల తక్కువయని, కొన్ని పోస్టాఫీసులకు తగిన భవనములు గూడ లేవనిఅన్నారు గుంటూరులోని పోస్టాఫీసు ఏ క్షణాన పడిపోతుందో అన్న భయము వేస్తుందని అన్నారు

అన్ని నిర్ణయములు జరిగి భవనములు దొరకలేదనే కుంటిసాకుతో ప్రత్యేక తంతితపాలా సర్కిలు ఏర్పాటు కాయి కా కే యడం హాస్యాస్పదం అన్నారు

పట్టుదలతో కృషిచేసి ప్రత్యేక సర్కిలు ఏర్పాటు చేయబడే టంత వరకు ఏవర్కరు నిద్ర పోగూడదని శ్రీ నరసింహారావుగారు ఉద్బోధించారు

తదనంతరం తంతి తపాలా డిపార్టుమెంటు తరఫున శ్రీ వి యల్ యన్ మూర్తిగారు (విశాఖపట్టణము టెలిగ్రాఫ్ డివిజనల్ యింజనీరు) ప్రసంగిస్తూ డిపార్టుమెంటులో గల ఉద్యోగస్తులందరు సహకార సుహృద్భావములతో పని చేస్తున్నందుకు అభినందించారు

వర్కర్ల యూనియనులు ఏర్పడడం అభిలషణీయమని, యిందువలన అందరి తరఫున కొద్దిమందితో సంప్రతించినచో పరిష్కారమవుతుందని అన్నారు

వర్కర్లు యూనియన్లుగా ఏర్పడడం హర్షణీయమేనని, యూనియను పదవులకు తగిన వారిని మాత్రము ఎన్నికొన వలసిందిగా ఉద్బోధించారు యూనియను అధికార పదవులలో నున్నవారు యూనియను సభ్యులకు మంచి సలహాలనిచ్చి, పరిష్కారమార్గమున నడుపవలెనని విజ్ఞప్తి చేశారు

డిపార్టుమెంటుకు సంబంధించిన కోర్కెలనే గాక యూనియను శ్రేయస్సుకు సంబంధించిన పనులు యింకా ఉన్నవి ప్రతి వర్కరు యిన్సూరు చేయునట్లు చేయవలసిన బాధ్యత యూనియనుపై యున్నది

అతని పెన్షనుకు సంబంధించిన, తదితర విషయాలను గూర్చి తన సమయంలో వర్కరుకు సలహా నివ్వవలసిన బాధ్యత గూడ యూనియనుపై యున్నదని శ్రీ మూర్తిగారు అన్నారు

ప్రత్యేకమైన సర్కిలు అందరూ కాంక్షిస్తున్నాము దీనికి కావలసిన ప్రపోజల్సు పంపించబడినవి

యిది త్వరలోనే ఏర్పాటు కాగలదను ఆశను వ్యక్తిగతంగా వెల్లడించారు

"మనకు ప్రత్యేక సర్కిలు కావలసిందే అది త్వరలోనే ఏర్పాటు చేయబడగలదు" అన్నారు

తరువాత శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు యం యల్ ఏ గారు ప్రసంగిస్తూ ప్రత్యేక సర్కిలు కావాలడంలో ఒక విషయం యిమిడి యున్నది ప్రస్తుతము ప్రత్యేక సర్కిలు లేకపోవుటవలన మనం ఎంతగా బాధపడుతున్నామో, ఎంతటి కష్టనష్టాలకు గురియౌతున్నామో, ఈ వాంఛ ప్రతిబింబిస్తుంది

యీ వాంఛ నెరవేరుటకు తమపార్టీ తరఫున పూర్తి సహకారము కావాలని వాగ్దానము చేస్తున్నామని అన్నారు పార్లమెంటులోను, ప్రజాబాహుళ్యంలోను కృషిచేయుటకు వాగ్దానము చేశారు

తమ సౌకర్యముల కొరకేగాక, తమ కంటె తక్కువ జీతములు తెచ్చుకొనుచున్న వర్కర్ల కష్టసుఖములనుగూడ లెక్కలోనికి తీసుకొని వారి కష్టములను తొలగించుటకుగూడ ప్రయత్నము చేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు

శ్రీ వి వి రంగారావుగారు కూరిప్పంద్రసాటకములోని కాటికాపరి రంగమును ప్రదర్శించారు

నూత్న కార్యవర్గం ఎన్నిక

విజయవాడ జూలై 17 పైయూనియన్ కార్యవర్గమునకు యీ క్రింది వారు ఎన్నుకోబడ్డారు శ్రీ నడింపల్లి నరసింహారావు యం యల్ ఏ గారు అధ్యక్షులు డా॥ టి వి యస్ తల పతిరావు, శ్రీ కే సుబ్బారావుగార్లు ఉపాధ్యక్షులు శ్రీ డి రాములుగారు జనరల్ సెక్రటరీ శ్రీ డి భాస్కరరాయణగారు డిప్యూటీ జనరల్ సెక్రటరీ శ్రీ జి సుందరరావు వి కాశీనాథ్ సింగ్ ఏ వి కోటేశ్వరరావు, ఆర్ రామారావుగార్లు ఆర్గనైజింగు సెక్రటరీలు శ్రీ జి హెచ్ నారాయణమూర్తిగారు కోశాధిపతి శ్రీ కే ఆర్ కృష్ణశర్మగారు సహాయ కోశాధిపతి శ్రీ పి ఆర్ కృష్ణశర్మగారు ఆడిటరు, శ్రీ ఆర్ కే మూర్తి, ఖాదర్ హుసేన్, జోగిరాజు, జి నాగేశ్వరరావు కే అగస్టిన్ గారు కమిటీ కౌన్సిలరులు.

మదరాసుకార్పొరేషను

కీల్పాకు డివిషను ఉప ఎన్నిక

మదరాసు, జూలై 17 మదరాసు కార్పొరేషనులో ఖాళీఅయిన కీల్పాకు డివిజను ప్రతినిధి స్థానానికి ఎన్నిక అన్ని డివిజనులకు జరిగే ఎన్నికలతో సంబంధం లేక ప్రత్యేకంగా ఉప ఎన్నిక జరుపమని ప్రభుత్వం వారు కార్పొరేషను కమిషనరుకు తెలిపారు పైనూచన ప్రకారం శ్రీ కే వెంకటస్వామినాయుడు గారు రాజీనామా నిచ్చిన స్థానానికి జూలై నెలలో ఎన్నికజరిపేందుకు తేదీలు నిర్ణయమై ప్రభుత్వం ఆమోదంబడినే యున్నది జూలై 2, 3 నామినేషన్ దాఖలు చేయటానికి తేదీలు జూలై 7, 8 పరిశీలన, జూలై 26 పోలింగ్, జూలై 28 ఓట్లు లెక్కింపు అన్ని డివిజనుల సామాన్య ఎన్నిక ఆగస్టు, సెప్టెంబరుమాసాలలో జరుగుతవి అందువల్ల యీ ఉప ఎన్నికలలో గెలిచే అభ్యర్థి 3 మాసాల వరకే సభ్యత్వం ఉంటుంది

ఉద్యోగ వార్తలు

మద్రాసు, జూలై 17: నెలవు నుంచి పిలిఎంచబడిన ఆఫీసియేటింగ్ పోలీసు డెప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ టి రామానుజంగారు కర్నూలులో ఆఫీసియేటింగ్ పోలీసు సూపరింటెండెంట్‌గా నియుక్తులైనారు ప్రస్తుతం కర్నూలులో ఉన్న ఆఫీసియేటింగ పోలీసు సూపరింటెండెంటు శ్రీ అర్యుదస్వామి పిళ్లైగారు కడపలో ఆఫీసియేటింగ్ పోలీసు సూపరింటెండెంటుగా నియుక్తులైనారు ప్రస్తుతం కడపలో ఆఫీసియేటింగు పోలీసుసూపరింటెండెంటుగా ఉన్న శ్రీ రంగారెడ్డిగారు మద్రాసు, ప్రభుత్వ రైల్వే పోలీసు సూపరింటెండెంటుగా నియుక్తులైనారు, ఆస్థానంలో ప్రస్తుతమున్న సయ్యద్ జహీరుద్దీన్ అహ్మద్ గారు రిటైర్ అవుతారు

డెప్యూటీ కలెక్టరు శ్రీ భవాని శంకరరావుగారికి మరి మూడు నెలల వరకు సెలవు పొడిగించడమైనది ప్రభుత్వ రెవెన్యూశాఖ అసిస్టెంట్ కార్యదర్శి శ్రీ వి సింహాద్రిరావుగారు సెలవు నుంచి తిరిగి వచ్చిన తరువాత అదే స్థానంలో వ్యవహరిస్తారు

ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీలలో ప్రవేశం

మదరాసు, జూన్ 17: ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీలలో విద్యార్థులకు ప్రవేశ నివ్వటానికి పనుకటి యేడు అనుసరించిన ఏర్పాటునే యీ సంవత్సరం కూడా అనుసరించే విషయము గూర్చి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నిర్ణయం త్వరలో తెలియగలదని తెలుస్తున్నది.

దేశంలో విదేశీ పెట్టుబడులు

నాలుగేళ్లలో 52 కోట్లు తరలింపు

దేశముఖ్ వివరణ

న్యూఢిల్లీ జూలై 16 1947 జూలై నుంచి 1951 డిసెంబర్ వరకూ ఇండియానుంచి స్వదేశాలకు తరలించబడ్డ విదేశీ పెట్టుబడుల మొత్తం 52 కోట్ల 60 లక్షలని ఆర్థికమంత్రి దేశముఖ్ నేడు పార్లమెంటులో వెల్లడించారు 1948 జూలై 30 నాటికి మొత్తం విదేశీ పెట్టుబడుల నిలవ 613 కోట్ల 11 లక్షల రూపాయలనీ, అందులో వ్యాపార సంస్థల పెట్టుబడి 320 కోట్ల 42 లక్షలనీ, ప్రభుత్వ సెక్యూరిటీలు మొదలైనవి, 293 కోట్ల 69 లక్షలనీ ఆయన తెలియజేశారు

"1947 ఆగస్టునుంచీ ఇప్పటి వరకూ 10 కోట్ల 98 లక్షల రూపాయల విదేశీ పెట్టుబడులు మన దేశంలో రిజిస్టరయినవి కంపెనీలలో పెట్టబడినవి ఇందులో 971 లక్షలు బ్రిటన్‌నుంచే వచ్చినవి 1947 జూలై 15 నుంచీ 1951 డిసెంబర్ 31 వరకూ ఇండియాలోని బ్రిటిషు పెట్టుబడుల మీద 13 కోట్ల 64 లక్షల రూపాయల లాభం బ్రిటనుకు పంపబడ్డది బ్రిటిష్ పెట్టుబడులు ఎంతవరకూ అమ్మబడినవో తెలియవు" అని ఆయన వివరించారు

విదేశీ పెట్టుబడులకు ఏ ఏ సౌకర్యాలివ్వబడినవి అని ప్రశ్నించగా ఆయన వీటిని పేర్కొన్నారు

(1) లాభాలను స్వదేశాలకు పంపుకొనటంలో అర్థంకి ఉండదు (2) స్టర్లింగ్ ప్రాంతపు పెట్టుబడులు స్వదేశాలకు వెళ్ళటానికి ఆటంకంఉండదు

పూండీలో వాన

మదరాసు, జూలై 17 నిన్నరాత్రి పూండిలో 28 సెంట్ల వానపడింది అయితే రెడ్‌హిల్సు ప్రాంతాన వర్షించలేదు రెడ్‌హిల్సు చెరువు నీటిమట్టం మున్న శనివారంనుండి తగ్గడం ప్రారంభమైంది చెరువులో ఈవాళ 88 88 అడుగుల నీరుకలదు నిన్న 88 42 అడుగులు ఉండింది

కేంద్ర వాణిజ్యమంత్రి

మదరాసు, జూలై 14 కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారిగారు బొంబాయినుండి తిరుచినాపల్లికి ఈనెల 19-వ తేదీ వచ్చి అక్కడనుండి మధురకు 21 వ తేదీ వెళ్లారు

కామన్వెల్తు రాజ్యాలతో వ్యాపారం

వాణిజ్యమంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూలై 17 బ్రిటన్‌తోగాని, కామన్‌వెల్తు రాజ్యాలతోగాని ఇండియా చేస్తున్న వర్తకంలో అనేక వస్తువులపట్ల ఇంపీరియల్ ప్రిఫరెన్సు పద్ధతి తొలగింపబడిందని, మరి ఇంతో కొత్త ఒప్పందం చేసుకునే టప్పుడు ఈ పద్ధతికి పూర్తిగా స్వస్తి చెప్పబడుతుందని వాణిజ్యమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడు పార్లమెంటులో పండిత భార్గవా వేసిన ప్రశ్నలకు ప్రత్యుత్తరం ఇస్తూ చెప్పారు

మరి ఒకరు వేసిన ఇంకో ప్రశ్నకు సమాధానమయిస్తూ అంతర్జాతీయ ముడి వస్తు మహాసభవారినుండి ప్రస్తుతం ఇండియాకు ఎట్టి కోటాయింపులుఅక్కర లేదని వాణిజ్యమంత్రి వెల్లడి చేశారు సరుకు అవసరమైనప్పుడు అట్టి కోటాయింపులు కావాలిగాని, లేనప్పుడు అక్కరలేదని ఆయన అన్నారు తగరము, న్యూస్‌ప్రింటు ఒకప్పుడు మనకు అవసరమైనాయిగాని ఇప్పుడు అవి విరివిగా దొరుకుతున్నందువల్ల ప్రత్యేకం ఇట్టి కోటాయింపులు ప్రస్తుతానికి అక్కరలేకపోయినాయి అని ఆయన అన్నారు

జూన్‌లో వస్త్రాల ధరలు నిర్ణయించడంలో ప్రతిధరనుగాక, వస్త్రోత్పత్తికి అయ్యేఖర్చునే లెక్కలోకి తీసుకోవడం జరిగిందని మరో ప్రశ్నకు ఆయన ప్రత్యుత్తరం చెప్పారు

చీరాల పుగాకు కార్మికుల సమ్మె సమాప్తి

చీరాల, జూలై 16 ఇచట బి యల్ టి డి పుగాకు కంపెనీలో కార్మికులు 12 రోజులుగా పాటిస్తూ వేళాయింపు సమ్మె కేబరు కమిషనర్ గారు జోక్యం కల్పించుకోవడంవల్ల సమస్య పరిష్కారమైనది కార్మికులు యివాళ నుంచి మామూలుగా పనిలోకి వెడుతున్నారు సమ్మె ముగింపుచేయడంలో లేబరు కమిషనర్ గారికి ప్రకడ కోటయ్యఎం ఎల్ ఎ, కె యస్ వరసింహంయం సి కె యల్ నారాయణప్రసాద్ (వి యన్ టి సిబ్బంది సంఘ ప్రధాన కార్యదర్శి) గారలు తోడ్పడ్డారు (స్వ వి)

కృష్ణా ఆనకట్ట మరమతు

మదరాసు, జూలై 17 కృష్ణ ఆనకట్ట మరమతుపని దాదాపు 75% పూర్తి అయిందని ప్రభుత్వానికి యిటీవల అందిన వర్తమానం తెలుపుతోంది మిగతా పని సాగుతూ ఉండగా వరద వచ్చిందని వైతులశేషాయిబ్బందితేకుండా పని తొందరగా జరిగేందుకు ఏర్పాట్లు జరుగునని తెలుపబడు చున్నది

పంజాబు అసెంబ్లీలో కమ్యూనిస్ట్ తీర్మానా

స్పీకర్ సత్యపాల్ నిరాకర

సిమ్లా, జూలై 16 ముగ్గురు కమ్యూనిస్టు సభ్యులు ప్రతిపాదించగోరిన విరామ తీర్మానాన్ని పంజాబుఅసెంబ్లీ స్పీకరు డా॥ సత్యపాలు నేడు నిరాకరించారు స్పీకర్ సత్యపాల్ అవధరంలో ఒకబిందులో ప్రసంగిస్తూ కాంగ్రెసుకు అనుకూలంగాను, కమ్యూనిస్టులకు, ఇతర ప్రతిపక్షాలకు తాటంగాను మాట్లాడిన విషయాలు చర్చించవడానికి ఈ తీర్మానము కమ్యూనిస్టులు ప్రతిపాదించగోరారు

ఈ తీర్మానాన్ని శ్రీ సి వి డా॥ సత్యపాల్ ఇలా అన్నారు అమృతసర్ ఉపన్యాసంలో చెప్పిన ప్రతిమాటకు నేను కట్టుబడుతున్నాను నేను కాంగ్రెస్‌వాదియనబడినను కాంగ్రెస్‌లోపుండి కృతనిశ్చయుడనైనందువల్ల ఎన్నో వ్యవహారాల్లో నేను విప్పుతీసుకుంటాను నా అభిప్రాయాలన్నియాలను మార్చుకోవాలి అభిప్రాయాలు నిస్టుల అభిప్రాయమైతే అవి వల్లకాదు నాపై విశ్వాసరాహిత్యతీర్మానం ప్రతిపాదించగోరి ఇలా విరామ తీర్మానంగాని విశ్వాసరాహిత్య తీర్మానము ప్రతిపాదించవచ్చును"

ట్రూమన్‌పై అధికార దుర్వినియోగారోపణ

వాషింగ్టన్, జూలై 16: అంతీయ ముడిపదార్థాల పథకంలో పాల్గొంటంద్వారా ప్రెసిడెంట్ ట్రూమన్ తన అధికారాలను దుర్వినియోగపరచారని అమెరికన్ ప్రజాప్రతినిధులలోని రిపబ్లికన్ సభ్యులు నేడు ఆరోపించారు ముడిపదార్థాలపథకం పెదవాళ్ళ సంస్థఅనీ, అది ప్రపంచ పోటీదారులతో స్తుందనీ వారు విమర్శించారు

'అమెరికన్ సహాయం ఏమీ అందలేదు'

దేశముఖ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 16 "ఇండియా అమెరికా సాంకేతిక సహాయ పథకాన్ని అనుసరించి 11 ఒప్పందాలు సంతకాలు జరిగినవికాని, అవి జరిగాలలో చెప్పిన 5 కోట్ల డాలర్ల యంలో ఇంతవరకూ ఇండియకు ఏమీ లభించలేదు" అని ఆర్థికమంత్రి దేశ్‌ముఖ్ నేడు పార్లమెంటు ప్రా॥ అగర్వాల్ ప్రశ్నకు జవాబు చెల్లడించారు.

పక్షిరాజావారి

కాంచన

(తెలుగు)

ఇప్పుడు

ఆంధ్రదేశమున అన్ని ముఖ్యకేంద్రాలలోను

ప్రదర్శింపబడుచున్నది

కె.పి.కాస్టర్ ఆయిల్

20 సంవత్సరముల పరిశోధనా ఫలితము



శ్రేష్టమైన ఆముదం గింజలనుండి శాస్త్రీయముగ తయారుచేయబడిన శుద్ధమైన ఆముదము, సీసాలలోను, టిన్నులలో పంపగలము

కె. పి. కాస్టర్ ఆయిల్ వర్క్సు

టెలి నెం:127 ఆర్.యస్.పురం-కోయంబత్తూరు టెలిగ్రాం: KEPEEC

మిక్కిలి శ్రేష్ఠమైనదే ఎల్లప్పుడు మిక్కిలి శుద్ధమైనది

గ్లాక్సోలో పెరడిన పిల్లలకు గ్లాక్సో మిక్కిలి మంచి ప్రకటన అకని ప్రజల ఆగమలు దృఢమైన దంతములు మరియు నిండైన పెరుగుదల గ్లాక్సో మిక్కిలి పిల్లలకుగరి గా గొప్పగా తెలుపుచున్నవి గ్లాక్సో అనాథమైన అవుపాలు మరియు మిక్కిలి అవశ్యకమైన విలువను కలిగి యుండుటచే ఇది ఎముకలు పెరుగుటకు కండరములు మరియు పాలు గురోగమును కలుగుట కంటె అధికంగా దీనిలో అనేక శేర్వలతను కి పిల్లలు గ్లాక్సోలో పెరడినవారు అధికంగా పెరుగుదు

గ్లాక్సో

గ్లాక్సో శిశువుకు మిక్కిలి పరిశుద్ధమైన పాల ఆహారము

గ్లాక్సో లేబరేటరీస్ (ఇండియా) లిమిటెడ్ బొంబాయి, కలకత్తా మద్రాసు.

Copyright LAS (B)

ఒళ్ళు పేలటం

నివారించవచ్చును, బాగా పోగొట్ట వచ్చును

బి సి డబ్లియు వారి

పెరల్ పౌడరు

సూపర్ ఫైన్ టాయిలెట్ & అద్దుడు పౌడరు

ఉడుకెత్తి చిటచిటలాడే వర్షానికి శీఘ్రంగా ఉపశమనం కలుగజేస్తుంది నిత్యోపయోగానంతరం ఉల్లాసకరమైనది.

బెంగాల్ కెమికల్

కలకత్తా బొంబాయి : కాన్పూరు

ఏజంట్లు యస్ కేశాయి గొండర్ & కో 41 బందరువీధి, మద్రాసు

Exide

ఎక్సైడ్ బ్యాటరీలు

నమ్మకమైన స్టార్టింగు బాలకాలం మన్నుటకు

కారులకు ట్రక్కులకు బస్సులకు

తయారీ ఇండియా వ సామానులకు మెయిన్ ఏజంట్లు

జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మద్రాసు 2

బ్రాంచీలు బెంగుళూరు కోయంబత్తూరు విశాఖపట్నం

సైస్

పోర్టబుల్ సెల్ఫ్ - ప్రైమింగ్

వ్యవసాయపు పంపులు

గంటకు 8000 నుండి 15000 గాలన్ల కెపాసిటీ విడిభాగములు ఎల్లప్పుడూ దొరకును

పూర్తి వివరములకు :

ఇండియాకు సోల్ ఏజంట్లు :

వాటర్ సప్లయి స్పెషలిస్ట్సు లిమిటెడ్

28 21 సెకండ్ లైన్ బీచి మద్రాసు

నక్సి రామలింగారెడ్డి కాలేజి, ఏలూరు

ప్రకటన

ఈ కాలేజికి బి ఎ భూతమాటిక్సు (మెయిన్), ఎకనమిక్సు (మెయిన్), లలోకూడ అభిలషించిన మంజూరు చేసియున్నారు బి యస్ సి (ఫిజిక్సు మెయిన్) బి. కాం, ఇంటర్మీడియెట్ జూనియర్ లతో పాటు ఈ కోర్సులకును ప్రవేశములు ది 18-6-52 నుండి జరుగును జూనియర్ తరగతులు ది 2 7 1952 న ప్రారంభమగును

డి యస్ సుబ్రహ్మణ్యం

ది 16-6 1952 ప్రిన్సిపాల్

కావలెను

ఇండియన్ డొమినియన్ అన్ని రాష్ట్రాలు లండను ప్రాతినిధ్యములేని జిల్లాలలోను, పట్టణములలోను పని చేయుటకు నెలకు రు 160 లు టి ఎ కలిగిన మీద డిస్ట్రిబ్యూటర్ సేల్సు ఆఫీసర్లు కావలెను మంచి విద్యావంతులైన వ్యాపారాభి రుచిగలిగి, రు 700/-లు పెట్టుబడి పెట్టగలవారు మాత్రమే ధరఖాస్తు చేయవలెను WILLIAM BLACKWELL & Co Ltd Wachel Mollah Building, 8 Dharamtala Street Calcutta 13

రేడియో

జూన్ 20 శుక్రవారం

విజయవాడ ఉ॥ 7 తెలుగు వార్తలు 7 15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసువరె 8 నుంచి 8-15 వరకు ఆంగ్లమున వార్తలు

మ॥ 1 మద్రాసు (బి) వరె 1 30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2 నుంచి 2 30 వరకు మద్రాసు (బి) వరె 4 నుంచి 4-30 వరకు చిత్రవాణి (రి)

సా॥ 5 30 మోమిడి సుబ్బయ్య - నాదస్వరం 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6 20 గీత మంజరి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమము ఓచకోరికా- గేయము రచన- వేదుల సత్యనారాయణ విశేషాలు - కుర్లు గ్రామపంచాయతీలు ఆర్థికస్థితి ప్రసంగము చిట్టా సుబ్రహ్మణ్యం ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము నిజలింగ చిక్కయ్య-రూపకము 7-30 సంగీత శిక్షణ 7-45 విజ్ఞాన శాస్త్ర పరిశోధన- సమీక్ష టి వి ఎస్ నారాయణరావు, 8 రాజి సంయుక్త సత్కథాకాలక్షేపం- పి రాజగోపాల భాగవతార్ 9 ఆంగ్లమున వార్తలు 9 15 గాన సుధ (రి) 9-30 ముగింపు

మద్రాసు (ఎ) ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వార్తలు 7-30 రాజలక్ష్మి వరసింహన్ 8 నుంచి 8-15 వరకు ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 చెల్లం వేణుగోపాలన్ 1 మహిళా మండలి (తమిళమున) 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వార్తలు 2-10 హిందీపాటలు (తమిళమున) 2 30 నుంచి 2-45 వరకు [illegible] 3 పట్టమ్మాళ్ (రి) పాపనాశం శివకృతులు 4 మద్రాసు (బి) వరె 4-30 నుంచి 5 వరకు పాశ్చాత్య సంగీతము (రి)

సా॥ 5-30 రెండవ క్రికెట్ టెస్టు పోటీ— రన్నింగ్ కామెంటరీ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము వాణిజ్య వార్తలు (ఆంగ్లమున) 6-20 ఎస్ ఎస్ కృష్ణస్వామి అయ్యంగార్ 7 భజన్ (రి) 7-15 తమిళమున వా॥ 7-30 గానమంజరి (రి) 7-45 జంత్రి సమ్మేళనము (రి) 8 గీతమంజరి (రి) 8 15 మద్రాసు (బి) వరె 8 30 రెండవ క్రికెట్ టెస్టుపోటీ— రనింగ్ కామెంటరీ 9-10 పన్నాలాల్ ఘోష్ వేణువు (రి) 9-15 కోట్లలు పిగ్ ప్రసంగము- ఎం కృష్ణన్ 9 30 మదరాసు (బి) వరె 10-15 రెండవ క్రికెట్ టెస్టు పోటీ- రనింగ్ కామెంటరీ 11-15 ముగింపు

మద్రాసు (బి) : ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 ఉదయగానము (రి) 7-30 నుంచి 8-15 వరకు మద్రాసు (ఎ) వరె

మ॥ 12 కాల్మడుల కార్యక్రమము 12-30 మద్రాసు (ఎ) వరె 1 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥ 2 వయొలిన్-నిలయవిద్వాంసుడు 2-10 హిందీ పాటలు 2 30 నుంచి 2-45 వరకు మద్రాసు (ఎ) వరె 4 కె వి వీరయ్య వయొలిన్ 4-30 నుంచి 5 వరకు మద్రాసు (ఎ) వరె

సా॥ 5-30 ఎస్ రంగనాయకి వీణ 5-45 ముఖవీణ-నిలయవిద్వాంసుడు 6 ఆంగ్లమున వా॥ 6-10 మద్రాసు (ఎ) వరె 6 30 టి ఆర్ మహాలింగం-వేణువు (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమము ఓచకోరికా-గేయము రచన -వేదుల సత్యనారాయణ విశేషాలు కలుర్లు గ్రామ పంచాయితీలు-ఆర్థిక స్థితి ప్రసంగము-చిట్టా సుబ్రహ్మణ్యం ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము నిజలింగ చిక్కయ్య రూపకము 7-30 కన్నడమున ప్రసంగము 7-45 మద్రాసు (ఎ) వరె 8 మదిప్పురై-తమిళ రూపకము 8-15 కె సుబ్రహ్మణ్యం-వీణ 9 ఆంగ్లమున వార్తలు 9-15 మద్రాసు (ఎ) వరె 9-30 శ్లోకాలు కోరివిపాటలు (రి) 10 ప్రాచీనగేయాలు-ప్రయోగ వరసింహశాస్త్రి 10-30 ముగింపు

హైదరాబాదు ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 జ్ఞానాపాయుడు 7-45 జకీర్ అలీ 8 ఆంగ్లమున వార్తలు 8-15 శంకర్ లాల్ 8 35 బి రామాచారి 8-45 జకీర్ అలీ 9 నుంచి 9-15 వరకు ఉర్దూలో వార్తలు

మ॥ 12-30 ఆనందలహరి (రి) 12 50 మహారాష్ట్రమున వార్తలు 1 వాద్యసంగీత్ (రి) 1-10 మంగళ జ్యోతి (రి) 1 30 ఆంగ్లమున వార్తలు 1 40 గీతమంజరి (రి) 1 50 నుంచి 2 వరకు తెలుగున వార్తలు

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమము 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-15 పి లక్ష్మణరావు-వేణువు 6 45 గ్రామ సీమ ముగురుమరాటీలు—బుర్రకథ 7 తెలుగున వార్తలు 7-15 గ్రామ సీమ ముగురుమరాటీలు (తరువాయి) విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణము 7-45 కన్నడమున వార్తలు 8 ఉర్దూలో వార్తలు 8-15 నేటి కథకులు—త్రిరంగం త్రి నివాసరావు ప్రసంగము - అబ్బూరి వరదరాజేశ్వరరావు 8 30 బి రామాచారి 8 40 శంకర్ లాల్ 9 ఆంగ్లమున వార్తలు 9 15 హిందీలో వార్తలు 9-30 ఎవరు కారణం ?—నాటిక రచన మాచిరాజు వెంకటేశ్వరరావు 10 గీతాంజలి (రి) 10-15 ముగింపు

ఆంధ్ర రాష్ట్ర సాధనకు ఐక్యఉద్యమం

రాజమండ్రి ఐక్యయువక సమ్మేళన సభ విజ్ఞప్తి

అఖిలపక్ష ఆంధ్ర మహాజన సభ జరపాలని స్వామీజీకి సూచన

రాజమండ్రి జూన్ 16 "రాజకీయ కారణాలవల్ల, రాష్ట్రమే యేర్పాటయితే ఆ పార్టీకి బలమవుతుంది యీ పార్టీ అధ్వర్యముంటుంది అనే పార్టీ ప్రాముఖ్యతల ఊహించి మన వాయకులు రాష్ట్రము సాధించ త్యాగం డా ఎన్నాళ్ళో బలవంతపు జీవితం చేయి స్తారో ఆంధ్రులమనే' అని, నిన్న సాయంత్రం 6 గంటలకు త్రిద్దానంద ఘాట్‌లో ఐక్య యువక సమ్మేళన అధ్వర్యమున (కమ్యూనిస్టు - ప్రజా-ఫార్వర్డుబ్లాక్) జరిగిన బహిరంగసభ అధ్యక్షులు శ్రీ అయ్యగారి చిరంజీవి గారు ప్రశ్నించారు ఆంధ్రరాష్ట్రము స్వామి సీతారాం ఉపవాసదీక్ష-సత్యాగ్రహోద్యమము, వీటన్నింటిని సమాలోచించుటకు సభ జరుపబడింది 40 సం ఆంధ్రోద్యమ చరిత్ర - కాంగ్రెసు భూపాల్ రాష్ట్ర మాత్రమును అంగీకరించడము2కాంగ్రెసు మనకు రాష్ట్రమిస్తుంది అనే ధీమాతో సైమన్ కమీషనును మన ము బహిష్కరించడం-స్వరాజ్య మొచ్చినా యీ నాటికీ మనకు రాష్ట్రము లేక పోవుట, అధ్యక్షులు చక్కగా వివరించి చెప్పారు శ్రీ పంచెర్లు పంకజపార్వతీశంగారు వైదిక్యంలేని శిలలుగా ఆంధ్రులు తయారయారని ఉద్రేక పరిచారు స్వామి సీతారాం ఉపవాస విరమణ కాలమునకు ప్రార్థన సమయములో కూర్చొనలేని స్థితిలో వున్నారనీ వారి కార్యదర్శి వేతి వలపతిగారు రాష్ట్రసాధనకు తపోయజ్ఞము కార్యరూపమును పాల్చే కార్యక్రమము కావాలని యీ సభికు సందేశము తమద్వారా పంపినది చదివి వినిపించారు శ్రీ రాయవూడి రామకృష్ణ (ప్రజాపార్టీ) విశాఖామీద నమ్మకముతో స్వామీజీ గత ఉపవాసమును విరమించడమూ శ్రీ విశాఖ అధికార వర్గము వారిని వప్పించగలగ లేక పోవడమూ-యిప్పటి సత్యాగ్రహ కార్యక్రమమూ వివరించారు జవహరిలాలు గారి ప్రకటనలు యిరుగు - పొరుగు (ఆంధ్ర-తమిళ) వైరముల పెంచిరెచ్చగొట్టేటట్లున్నాయేగాని దేశకాంతికి తోడ్పడటములేదనీ నెహ్రూలాటి నాయకు లట్లు ప్రసంగించుట కోదనీయమనీ విమర్శించారు రాష్ట్రనిలువన విద్వేషాలను రేకెత్తిస్తున్న దేగాని సౌభాగ్యానికి తోడ్పడటము లేదన్నారు

పోషకులు రమణారావుగారు మాట్లాడినతర్వాత కమ్యూనిస్టు పి బూరి సూర్యారావు (మున్సిపల్ కౌన్సిలరు) మాట్లాడుతూ పోటీ పడవలసినది రాష్ట్రం సాధించుటలోగాని, రెడ్డగొట్టుటలోగాదని, కాని మనరాష్ట్రము విషయములో రాష్ట్రము సాధించిన ప్రతిమ ఎవరికో దక్కుతుందని మరొకరు రెడ్డగొట్టేటట్లు కన్పిస్తుందనీ—గతమెట్లు జరిగినా యిప్పుడు స్వామీజీ నాయకత్వమున అన్నిపార్టీలు కలసి-సంఘటితి కార్యాచరణకమిటీ వేసి-అవసరమైతే మన్నుల నిరాకరణవరకూ సత్యాగ్రహము సాగించి - స్వకీయమీద రాష్ట్రం సాధించుకోవాలన్నారు

తరువాత, ఉపవాసదీక్షను జయప్రదముగా ముగించినందుకు స్వామీజీకి అభివందనా లర్పిస్తూ తీర్మానించారు విశాఖగ్రస్తముగాని ఆంధ్ర జిల్లాలతో తక్షణమే ఆంధ్రరాష్ట్రము యేర్పాటుచేసి-వివాదమున్న, ప్రాంతముల విషయము మధ్యవర్తి పరిష్కారమునకు వదలివేయాలనీ-ప్రభుత్వాన్ని కోరు తై తీర్మానములోని కోరికను విజ్ఞప్తులమీద ఆంధ్రప్రజలచే సంతకములు చేయించి ప్రభుత్వమును పంపించుటకు నిశ్చయించారు ఆంధ్రులలోని విభిన్న అభిప్రాయాలవారి నందరినీ కూడగట్టుకుని - కనీస కార్యక్రమమును నిశ్చయించి - రాష్ట్రసాధనకు విజయవంతముగా సత్యాగ్రహము జరిపించుట అవసరమని భావిస్తూ అందుకుగాను త్వరలో అఖిలపక్ష ఆంధ్రమహాజనసభ జరిపించవలసినదిగా స్వామి సీతారాం గారిని కోరుతూ తీర్మానించారు

వెంటనే ఆంధ్ర రాష్ట్రం నిర్మించాలి

అనంతపురం పౌరుల విజ్ఞప్తి

అనంతపురం జూన్ 16 నిన్న సాయంకాలం శ్రీ వి సదాశివన్ గారి అధ్యక్షతన బ్యాంకు మైదానంలో పౌరులు గొప్ప బహిరంగ సభ జరిపి ఆంధ్రరాష్ట్రం వెంటనే స్థాపించవలెనని కోరుచు తీర్మానించారు 2 వేల మంది ప్రజలు సభకు హాజరైనారు

శ్రీ వి గోపాలకృష్ణయ్య రాజశేఖరరెడ్డి మొదలగువారు కాంగ్రెసు నాయకులు తాము చేసిన వాగ్దానాలు మూలకు స్పెచుచుండుటను ఖండించుచు ప్రసంగించారు

ఆంధ్రరాష్ట్ర సత్వర స్థాపన అవశ్యకతను ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకై స్వామి సీతారాంగారి కృషిని అభినందిస్తూ తీర్మానించారు.

ఆంధ్ర రాష్ట్ర సిద్ధికి కృషి చేయుటకు వివిధ పార్టీల వారు ఏకమై ఒక కార్యాచరణ సంఘము ఏర్పరుచవలెననియు తమవిషయమై అందరిని ఒక సమస్యతో పర్తించవలెననియు అర్థించారు

(స్వ వి)

ఆంధ్ర వ్యాయామ కళాశాల

విరాళాలకై విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 16 ఆంధ్ర వ్యాయామకళాశాల కమిటీ అధ్యక్షులు మాగంటి సీతారాము దాసు గారు వ్యాయామకళాశాల స్థాపనకు విరివిగా విరాళా లివ్వవలసిందిగా కోరుతూ ప్రజానీకానికి యీదినవ విజ్ఞప్తి చేస్తున్నారు

"ఆంధ్ర వ్యాయామ కళాశాలను ప్రస్తుతానికి లోయర్, హయ్యర్ గ్రేడ్ సర్టిఫికెట్ కోర్సులతో జూలైనుండి బెజవాడలో ప్రారంభించుటకు ప్రభుత్వం అనుమతి యిచ్చింది జూలై 1 వ తేదీనుండీ కళాశాల ప్రారంభింపబడుతుంది ఇది హాస్టల్ సౌకర్యం ఉంటే కళాశాల విద్యార్థులంతా విధిగా కళాశాలలోనే ఉండాలి ఇలాంటి కళాశాల ఆంధ్రలో యిది ఒక్కటే

ఈకళాశాల స్థాపించే సందర్భంలో వెంటనే 4½ లక్షల రూ లు అవసరంగా, కావలసి ఉన్నది ఈ 4 లక్షలలో 2 లక్షల రూ లు ఎండోమెంటుకు, 2½ లక్షలు పెట్టుబడి ఖర్చులకు వినియోగింపబడుతవి మేజర్ పంచాయితీలుసహా స్థానికసంస్థలనుంచిన్నీ ఎయిడెడ్ ఆర్ట్‌కళాశాలలు సెకండరీ స్కూలింగునుంచి స్కూళ్లనుంచీ 2½ లక్షల రూ లు లభించగలవని అనుకొంటున్నాము పోతే మిగతా రెండు లక్షల రూ ల వసూలు కావలసి ఉంది ఈ మొత్తం ఈనెలాఖరులోగానే వసూలై ఎండోమెంటుగా బ్యాంకులో డిపాజిట్ కావలసి ఉన్నది ఇది ఆంధ్రులందరికీ సంబంధించిన సంస్థ కనుక, ఆంధ్రప్రజానీకం ఉదారంగా విరాళాలివ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము

ఆసలు యిలాంటి కళాశాల 10 యేండ్లక్రితమే ఆంధ్రలో యేర్పడి ఉండవలసింది ఇప్పటికైనా యీ కళాశాల యేర్పడుతున్నందుకు ఆంధ్రులు గర్వపడాలి ఈకళాశాల కమిటీలో జిల్లా బోర్డుల అధ్యక్షులు, మున్సిపాలిటీల అధ్యక్షులు, కళాశాలల కార్యదర్శులు ఎం, ఎల్ ఎల్, ఎం ఎల్ ఎల్ తదితర ప్రజాప్రముఖులు సభ్యులుగా ఉన్నారు ఈసంస్థ విషయంలో రాజకీయపార్టీల విభేదాలుగాని కుల, మత వివక్షతలుగాని లేవు యువకులంతా యీ ఉద్యమానికి అండగా ఉన్నారు ఆంధ్రులు పిన్నలు, పెద్దలు యథాశక్తి విరాళమిచ్చి, యీ కళాశాలను ఉత్తమోత్తమమైన విద్యాసంస్థగా తయారుచేయాలని విజ్ఞప్తిచేస్తున్నారు

పోషకులుగా చేరువారు రు వేలరూ లు శాశ్వతసభ్యులుగా ఉండగోరువారు 500/- ప్రత్యేక సభ్యులు 100/- సాధారణ సభ్యులు 50/-లు పంపాలి ప్రత్యేకసభ్యత్వం రు ఎండ్లపాటు, సాధారణసభ్యత్వం 2 ఎండ్లపాటు ఉంటుంది విరాళంగా ఎంతో యిచ్చినా సంతోషంగా స్వీకరింపబడును ఆంధ్రదేశంలో ప్రతిపట్టణంలో విరాళాల వసూలుకు ఉపసంఘాలు యేర్పాటు చేయబడినవి ఈ సంఘాలకు సభ్యులుగా చేరగోరువారు కలిసి తరులు తమవిరాళాలను అందజేయవచ్చును కావాలంటే విరాళాల మొత్తములకు రసీదు లివ్వబడును విరాళాలను వసూలుచేయడానికి వలంటీర్లుగా చేరదలచేవారు కళాశాల కమిటీ కార్యదర్శికి తెలియపరిస్తే రసీదు పుస్తకాలు పంపబడును

ఆంధ్ర ఒలింపిక్ అసోసియేషన్ ఆంధ్ర స్టేడియం గూడా చాలా అవసరం ఈ కళాశాల స్థాపన కార్యకలాపం పూర్తికాగానే, వాటికోసం కృషిప్రారంభించబడును ఇంతవరకూ యీ దినువరకు కళాశాల కమిటీలో చేరి తలా 500/- ఉదారంగా విరాళాలిచ్చారు

శాశ్వత సభ్యులు ఎన్నవి లక్ష్మీనారాయణ, డి ఈశ్వరవెంకటేశ్వర్లు పి జి, పేరర్డీ వి అప్పారావు తిమ్మన వెంకటస్వామి, హెచ్ టి వాసుదేవరావు గారలు (విజయవాడ) ప్రత్యేక సభ్యులు టి వి యస్ చలపతి రావుగారు 250/ తుమ్మల వెంకటేశ్వరరావుగారు 100/ యం రామకృష్ణ రావుగారు 116/ పాన్నం వీరరాఘవ అయ్యగారు 100/ లక్ష్మీరాజు వీరరాజు రావుగారు 100/ కె నాగయ్య చౌదరిగారు 100/ డి శేషాద్రి శాస్త్రిగారు 100/ యి యస్ శేర్మగారు 100/- జగ్గయ్యపేట పంచాయతీ బోర్డు 500/ రాజమండ్రి వి టి హైస్కూలు 116/- హిందూ కళాశాల కమిటీ (బందరు) 500/- కాపుకో బోర్డు హైస్కూలు 200/- బోర్డు హైస్కూలు వానికొండ 250

కృష్ణాజిల్లా వ్యాయామ విద్యా సంఘాధ్యక్షులు వెంపటి పురుషోత్తంగారు ఈ దినువ విజ్ఞప్తి చేస్తున్నారు

ఆంధ్ర వ్యాయామ కళాశాలను విజయవాడలో యీ జులై 1 వ తేదీ నుండి ప్రారంభించుటకు ప్రభుత్వం అనుమతి యిచ్చింది గనుక, యీ యీ కళాశాల వ్యవస్థాపనకు అవసరమైన 2 లక్షల రూ లకు ఉదారంగా విరాళంగా వెంటనే యివ్వడం అవసరం అన్నిచోట్ల వసూళ్ళు ప్రారంభింప బడినవి

స్థానిక సంస్థలు, మేజరు పంచాయితీలు తామా సంస్థకు దయాధర్మంగా విరాళాలు యిస్తున్నామని అనుకోవద్దు ఈ కళలను యేర్పాటు చేయడం అందుకు ధన సహాయంచేయడం విధ్యుక్త ధర్మమని భావించాలి ఈ ఉద్యమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితర ప్రజాజాతులు నిర్విరామ కృషిచేసి అవసరమైన విరాళం మొత్తమును సత్వరం సమకూరుటకు సహకరించవలెను

సంగంజాగర్లమూడి హైస్కూలు

విద్యామంత్రి కృష్ణారావుగారిచే ప్రారంభోత్సవం

తెనాలి, జూన్ 17 యీ తాలూకా సంగంజాగర్లమూడి రైల్వేస్టేషన్ సమీపమునందు ప్రత్యేకముగా నిర్మించిన తాటియాకుల పాకలలో శ్రీ కొత్త వెంకయ్యచౌదరి స్మారకబోర్డు హైస్కూలు ప్రారంభోత్సవము మున్న 14 వ తేదీన శ్రీ ఆలపాటి వెంకటరామయ్య ఎం ఎల్ ఏ గారి అధ్యక్షతను జరిగినది మద్రాసు విద్యాశాఖామాత్యులు డా॥ శ్రీ ఎం వి కృష్ణారావుగారు ప్రారంభోత్సవం చేశారు మంత్రిగారు 14 వ తేదీ ఉదయం మెయిలులో మదరాసు నుండి తెనాలికివచ్చారు రైల్వేస్టేషనులో డా॥ పరుచూరి వీరయ్యచౌదరి గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ వల్లభాటి వెంకటేశ్వర్లు స్థానిక అధికార వర్గంవారు స్వాగతమిచ్చారు అల్పాహార సంతరం సభ ప్రారంభం కాబడినది కె కోటేశ్వరరావుగారు దైవప్రార్థన చేశారు అనంతరం మంత్రిగారికి పౌరుల తరపున పంచాయతీ బోర్డు తరపున హైస్కూలు నిర్మాణ సంఘం తరపున గ్రంథాలయం తరపున గుంటూరు జిల్లాబోర్డు తరపున స్వాగతపత్రాలు సమర్పించారు తరువాత ఢిల్లీ పార్లమెంటు సభ్యులు శ్రీ కొత్త రఘురామయ్యగారు తమ అన్నగారైన శ్రీ కొత్త వెంకయ్యచౌదరి గారి స్మారకచిహ్నంగా హైస్కూలు యేర్పాటుచేసినందుకు తమ సంతోషమును వెలిబుచ్చుచూ యీ సమయంలో తాము రాజాలకందుకు విచారిస్తూ పంపిన సందేశాన్ని శ్రీ వీరమాచనేని సంగమేశ్వరరావు గారు సభికులకు చదివి వినిపించారు సదరు హైస్కూలుకు దాదాపుగా 60 000 ల రూపాయలు విరాళముగా యిచ్చినట్లున్నూ ప్రత్యేకంగా శ్రీ కొత్త రఘురామయ్యగారు 20 000 ల రూపాయిలు విరాళముగా యిచ్చినట్లు సభలో తెలియజేశారు స్థానిక ప్రముఖులు భూరూపంగాగూడ సహాయము గావించినట్లు సభలో తెలుపబడింది మంత్రిగార్ని పరిచయం చేస్తూ వారి అచంచలమైన దేశ సేవను గురించి, స్థానిక ప్రముఖులు శ్రీ చింతన సేవి భావయ్య చౌదరిగారు మాట్లాడుతూ యీ బోర్డు హైస్కూలు సంగం జాగర్లమూడి, వడ్లమూడి శేకూరు శేలపాడు తంగళ్ళమూడి వగైరా గ్రామాల విద్యార్థులకు సహాయకారిగా పుండగలదనిన్ని ప్రభుత్వంవారు సర్వవిధాలా సహాయము గావించాలని అర్థించారు. తరువాత శ్రీ కొత్త భావయ్యచౌదరిగారు ప్రసంగించుచూ హైస్కూలుకు సమీపమునుండి వడ్లమూడి వరకు రోడ్డును త్వరగా పూర్తి గావించినచో విద్యార్థులు రాకపోకలకు సహకరించునని చెప్పారు తరువాత తెనాలి కాలేజీ కార్యదర్శి పెనేటు సభ్యులు శ్రీ పిలి సుబ్బారావుగారు మాట్లాడుతూ హైస్కూలు మంత్రిగారి హయాములో సర్వాంగ సుందరంగా వెలయగలదన్నారు శ్రీ పరుచూరి రామలింగయ్య చౌదరి, శ్రీ పాములపాటి కృష్ణయ్య చౌదరి గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ వల్లభాటి వెంకటేశ్వర్లు మొదలగువారు మాట్లాడిన పిదప మంత్రి కృష్ణారావు గారు హైస్కూలుకు ప్రారంభోత్సవము జరుపుతూ విద్యావిధానంలో సంస్కరణ అవసరాన్ని గురించి ఇలా ఉపన్యసించారు ప్రభుత్వంలోవిద్యావిధానం ఒకభాగము విద్యార్థులు గ్రామాభివృద్ధికి తోడ్పడుటకు ఉపకరించే విద్యావిధానాన్ని బోధించాలి ఇందునిమిత్తం జాతీయవిద్యపై బోధించుచూ వార్షాన్నీ ముగ్గు అమలు పర్చాలి పరీక్షలు ప్రధానంగా చూడరాదు దేశంలోని ఎల్లలు తెలివి తక్కువవారుకారు మన విద్యావిధానంలో గొప్పలోపమున్నది ఈ లోపాన్ని సరిదిద్దుటకు ముందు ప్రాథమిక విద్యను సంస్కరించాలి సెకండరీ విద్యావిధానం కొనసాగింద డానికి పర్కా భవనాలు లేకపోయినా ఈ పూరి పాకలు చాలు జిల్లాబోర్డువారు పైలైనంత తక్కువ ఖర్చుతో విద్యా వ్యాప్తిగావించాలి ప్రాథమిక సెకండరీ విద్యాలయాలకు కాలేజీలకు కూడా గ్రామ పంచాయితీలు విరాళాలు యివ్వవచ్చును

విద్యావ్యాప్తి విషయంలో ఉదారులైన ప్రజలు విరాళాలిచ్చి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు ఆంధ్రదేశంలో గ్రంథాలయాల విషయం ప్రస్తావిస్తూ వీటి అభివృద్ధినిగురించి ఆలోచిస్తానని చెప్పారు తరువాత అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట రామయ్య ఎం ఎల్ ఏ గారు మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రంలో మలబారు కంటె మన జిల్లాలో కాలేజీలు హైస్కూళ్లు హెచ్చుగా స్థాపించుకున్నామనియు ఇంజనీరింగు కళాశాలను దాని తోపాటు ఒక టెక్నాలజీ కాలేజీని స్థాపించుకొని తగిన ఇంజనీయరను తయారు చేసుకొన్నచో మన జిల్లా అన్ని విధాలా అభివృద్ధి కెందగలదని అన్నారు డా॥ పరుచూరి వీరయ్య చౌదరిగారి వందనాలతో సభ ముగింపబడినది తరువాత మంత్రిగారు గ్రామంలోని సర్వవిద్యా ప్రదాయిని గ్రంథాలయాన్ని, మాచి స్థానిక ఎ బి సెట్టి ప్రియుమరి మెడికల్ అండ్ హెల్త్ సెంటరును సందర్శించారు సదరు సెంటరులో వక మంత్రసాని ఆడ డాక్టరు అవసరమనిన్ని ప్రభుత్వంవారు వెంటనే సహాయం గావించాలని స్థానిక న్యాయవాది ప్రముఖులు శ్రీ కింత మనేని శివరామయ్యగారు మంత్రిగారికి తెలియజేశారు ఎలిసు బ్యారావుగారు హెల్త్ సెంటరు తరపున మంత్రిగారికి సహాయపత్రం సమర్పించారు త్వరలో తగిన సహాయం లభించగలదని మంత్రిగారు హామీ యిచ్చారు సదరు హెల్త్ సెంటరు సహాయార్థం బాబాపు 28 వేల రూపాయలు విరాళా లివ్వబడ్డవన్నిన్ని ప్రభుత్వంవారు గూడ తగిన సహాయం చేయాలని, కమిటీతరపున శ్రీ జంపాల స్యామసుందర ప్రసాదుగారు మంత్రిగారిని కోరుతూ వందన ములర్పించారు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజానీకానికి శ్రీ కొత్తరఘురామయ్యగారి భవనంలో భోజనపు విందు యిచ్చారు

(స్వ వి)

ఆంధ్రరాష్ట్రోద్యమం

మహారాష్ట్ర సంయుక్త సంఘ కార్యదర్శి సానుభూతి

భీమవరం జూన్ 15: ప్రత్యేక రాష్ట్రంకోసం ఆంధ్రులు కొనసాగిస్తున్న జీవన్మరణ పోరాటమునకు, సానుభూతి తెలుపుతూ మహారాష్ట్ర సంయుక్తసంఘ కార్యదర్శి కె బి ఝుంజే స్వామి సీతారాంకు యివారి లేఖ వ్రాశారు మూడు వారాల ఉపవాస దీక్షను జయప్రదంగా ముగించినందుకు స్వామీజీని కోడీ అభినందించారు

భాషారాష్ట్రాల సమస్యను పరిష్కరించేందుకు అఖిల భారత భాషా రాష్ట్రవాదులసభ జరపడం మంచిదనిఝుంజే సూచించారు

క్రీడారంగం

ఒలింపిక్ హాకీజట్టుతో మైసూరు జట్టు 'డ్రా'

బెంగుళూరు, జూన్ 17 భారత ఒలింపిక్ హాకీజట్టుతో మైసూరు జట్టు నేటి పాయంత్రం పలివాన్ పోలీసు గ్రవుండ్సులో జరిగిన ఎగ్జిబిషన్ ఆట డ్రా అయినది (1-1)

మైసూరు జట్టు మొదటి గోలుచేసింది మొదటినుంచి చివరివరకూ ఈజట్టు చాలా సామర్థ్యంతో ఆడింది కాప్టెన్ మక్ క్రైడీ అద్భుతమయిన ఆటను ప్రదర్శించాడు ఇండియా జట్టులో ఫ్రాన్సిస్ (గోల్‌కీపర్) జి కిట్టీ సింగ్ ఉధాంసింగ్, సందీసింగ్‌లు బాగా ఆడారు మిత్రానికి ఈ ఒలింపిక్ జట్టు నెనకటి ఒలింపిక్ జట్లంత ప్రతిభగల దానివలె కనిపించటం లేదని ఇక్కడ అభిప్రాయం ఏర్పడ్డది

ఒలింపిక్ జట్టు ఫ్రాన్సిస్ ధరంసింగ్, కెంటిల్, క్లాడియస్, పెరుమాల్, జస్వంత్ సింగ్, రఘుబీర్ లాల్, సందీసింగ్, బలబీర్ సింగ్, ఉధాంసింగ్ రాజగోపాల్

మైసూరు జట్టు - రాజశేఖర్, మేక్ క్

మద్రాసు కార్పొరేషను
టెండరు నోటీసు

పైదాఖలా "1" డిపోవద్ద కన్సర్వాన్సీ ఎడ్లకు ఆదనపుషెడ్డు నిర్మించుటకు టెండర్లు కార్పొరేషను కమిషనరుగారిచే ది 27-6-1952 సా 3 గం ల వరకు తీసికొనబడును పని యొక్క విలువ రూ 9 800/- లు

జయాకాశ్రింద కార్పొరేషను ట్రెజరీలో రు 250/- లు చెల్లించి ఆ రసీదును ప్రతి టెండరుతోను చేర్చి టెండరు పెట్టును, ప్లాను సెట్టు 1 కి రు 5/- లు చెల్లించి ఇంజనీరుగారి ఆఫీసు నుండి పొందవచ్చును

రిప్పన్ బిల్డింగ్సు, మద్రాసు
తేది 15-6-1952 } సి నరసింహం, కమిషనరు.

ప్రకటన

హిందూ కాలేజి హైస్కూలు, గుంటూరు

కి వ ఫారము అడ్మిషన్ పరీక్షలు తారీఖు 26-6-52

పత్రములు: తెలుగు, ఇంగ్లీషు, లెక్కలు, లోకజ్ఞానము

రుసుము రు 3-0-0

గుంటూరు 15-6-52 } హెడ్‌మాస్టర్, హిందూ కాలేజి హైస్కూలు

మద్రాసు కార్పొరేషను
ప్రత్యేక పనులశాఖ
టెండరు నోటీసు

విషయము - పి వల్లియు కంట్రాక్టు నం 380 - వెంకటనారాయణ రోడ్డు, మౌంట్ రోడ్డు జంక్షను నుండి ఛామియర్స్ రోడ్డు వెంబడి మురుగుకాలువను పొడిగించుట

పైన తెల్పిన కంట్రాక్టుకు సీలు చేయబడిన టెండర్లు కమిషనరుగారిచే రిప్పన్ బిల్డింగ్సువందలి వారి ఆఫీసు వద్ద ది 26-6-1952 గురువారం సా 3 గం ల వరకు తీసికొనబడును టెండరు నిర్ణీత ఫారములో టెండరు ఫారము 1 కి రు 5 లు చొప్పున చెల్లించి ఈ ఫారము, పొందవచ్చును టెండరు డిపాజిటుక్రింద కార్పొరేషను ట్రెజరీలో రు 800/- లు జమకట్టి ఆ రసీదును ప్రతి టెండరుతోను చేర్చి పంపవలెను

రిప్పన్ బిల్డింగ్సు, మద్రాసు
తేది 15-6-1952 } సి నరసింహం, కమిషనరు.

కావలెను

ఉప్పుగుండూరు (గుంటూరు జిల్లా)లో మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార భారతి మా సపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించు టకు 1-7-1952 నుండి న్యూస్ ఏజంటు కావలెను

మేనేజరు, ఆంధ్రపత్రిక

కాలపరీక్షయే నాణ్యతను ఋజువు చేస్తుంది

ఎలిజెంటా గుహాలయం 17 వ శతాబ్దంలో ఒక గట్టికొండ తొలిచి చెక్కబడింది నేటికి వారతీయకళా సంస్కృతులకు దివ్యమైన స్మారకచిహ్నంగా ఉంది

చిత్రములపై మేము 'శాండో' గడియారాన్ని పోలుస్తున్నాము 'శాండో' నాణ్యతను కాలపరీక్ష ఋజువు చేస్తున్నది

'శాండో' ఆకర్షణీయమైన మన్నికైన గడియారం ఏండ్లతరబడి పనిచెయ్యటానికి దిశైను చెయ్యబడింది

దొమ్మలో దూపబడినది ప్రపంచప్రసిద్ధిమానంపొందిన ఆల్ రెజిస్టర్డ్ మోడెల్ 'శాండో' సెకండ్ హాండు మధ్యనున్నది

నం 3268 స్టెయిన్‌లెస్ స్టీలు కేసు రు 150/
నం 3262 రోల్డ్‌గోల్డు ముఖం పెనకట్టు ఉక్కు కేసు రు 170/

SANDOW
ALRESIST
FAVRE-LEUBA
బొంబాయి, న్యూ

LAS (B)

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St Madras.

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు

గూడూరులో రైల్వేవారి కార్మికుల ఫుహారశాలకు 11-7-1952 తేదీ నుండి ఒక సంవత్సరమువరకు పాలు, వెన్నకాచిన నెయ్యి సప్లయి చేయుటకు ముఖ్యముగ స్థానిక డీలర్లనుండి టెండర్లు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు దక్షిణరైల్వే, మద్రాసు-3 వారిచే కోరబడుచున్నవి

ప్రతి రోజు సుమారు 70 మందకాపు కళ్ళ (డెబ్బది మద్రాసు పళ్ళు మాత్రమే) పాలు, 1½ కిలో నెయ్యి కావలసి యుండును ఫలహారశాల వద్ద ఉచితముగా డెలివరీ చేయవలెను

టెండర్లు నిర్ణీతఫారములో దాఖలు చేయవలెను ఈ ఫారము ఖరీదు రు 5/- లు (అయిదు రూపాయలు మాత్రమే) సదరుసొమ్ము మద్రాసు-3, పార్కు టౌనులోని యీ రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియరుకు, ఎందుకుగాను సొమ్ము చెల్లించబడినదీ తెల్పుచు, మణియార్డరు ద్వారా గాని ఖర్చుపరగాని చెల్లించవలెను టెండరు ఫారములు ఒకరికి మరియొకరు మార్చు కొనగూడదు వాటి ఖరీదు వాపసు చేయబడదు వెన్నను ఫలహారశాల వద్దకు తీసికొనివచ్చి మా సేజరు సమక్షమున కరగించవలెను

పే-మాస్టర్ అండ్ కాషియరుకు సొమ్ము చేరినతరువాత సప్లయికి సంబంధించిన నియమ నిబంధనలలో పవా టెండరు ఫారము, రాబడిపన్ను చెల్లుబడి సర్టిఫికెటు ఫారము, ప్రశ్నావళి, అగ్రిమెంటు ఫారము పంపబడును టెండరుదారు నిర్ణీతమైన ప్రోఫార్మా ఒరిజినలులో రాబడిపన్ను చెల్లుబడి సర్టిఫికెటును, సక్రమముగ జవాబులు వ్రాసిన ప్రశ్నావళిని కూడ టెండరు ఫారముతో చేర్చి పంపవలెను అపూర్ణ దివి 25-7-52 వరకు ఆ తేదీన సమావేశకరించపడనున్నట్లు తెలుపబడియుండవలెను

4-7-52 తేది సాయంత్రం 3 గంటల తరువాత టెండరు ఫారములు జారీ చేయబడవు

టెండరు 1-కి బయానా రు 250/-లు (రెండువందల ఏబది రూపాయలు మాత్రమే) పే-మాస్టర్ అండ్ కాషియరు, మద్రాసుకు 4-7-52 తేదీలోపున చెల్లించవలెను టెండర్లు సీలు వేసినకవర్లలో టెండర్లమీద "గూడూరు లో కాంటీన్ ఫుహారశాలకు పాలు, వెన్నకాచిన నెయ్యి సప్లయి చేయుటకు టెండరు" అని వ్రాసి, 7-7-52 తేది సాయంత్రము 3 గంటల లోపున పంపవలెను

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
14-6-52 మద్రాసు-3.

ఘనసారచందివి

ఎదువు తెలుపు, పసిమి, మదుబుగలి స్త్రీ పురుషుల వ్యాధులను అణచి యుపసు సీసా రు 2/4 అమృతాపానమునకు దంచివి అత్తరు సీసా రు 1/ పోస్టేజి 12 అణాలు సి కె సి అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజము పెరిదేవి (నెల్లూరు జిల్లా)

పగోదావరి జిల్లా మోటారు కార్మికులు
కనీసకోర్కెలను ఆమోదించాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి

భీమవరం, జూన్ 11 తప్పక గోదావరిజిల్లా మోటారు కార్మికుల మహాసభ యీ 6-వ తేదీ శుక్రవారం రోజున భీమవరంలో భీమవరం డివిజనల్ మోటారు వర్కర్సుయూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యడాకుల కృష్ణగారి అధ్యక్షతన జరిగినది సభకు జిల్లాలోని వివిధ కేంద్రములనుండి రెండువందలమంది ప్రతినిధులు హాజరైనారు 'వర్కర్స్' పత్రికా సంపాదకులు కార్మిక నాయకుడు జోస్యభట్ల సత్యనారాయణగారు రాష్ట్రములో మోటార్ ట్రాన్స్‌పోర్టు కార్మికుల స్థితిగతులు గురించి విపులముగా మాట్లాడారు తదుపరి జిల్లాలోని వివిధ యూనియన్ ప్రతినిధులు తమ తమ యూనియనుల కార్య విధానమును, వారు ఎదుర్కొనుచున్న సమస్యలను స్పష్టీకరించిన తర్వాత జిల్లామోటారు కార్మికులందరకు ప్రాతినిధ్యం వహించు ఒక కేంద్రసంఘము యొక్క ఆవశ్యకతను గుర్తించి, పశ్చిమ గోదావరి జిల్లా మోటారు కార్మికుల ఫెడరేషన్ నొకదానిని స్థాపించుకొన్నారు ఈ దినవసభ్యులతో ఒక కార్యనిర్వాహక వర్గమునుకూడా ఎన్నుకున్నారు

అధ్యక్షులు- మహమ్మద్ మీరా, ఉపాధ్యక్షులు ముదునూరి వెంకట్రామరాజు, ప్రధాన కార్యదర్శి- ఎం విఎస్ కపర్ది సహాయ కార్యదర్శి- సామన ప్రహ్లాద, కోశాధికారి పచ్చిపాల ఆంజనేయులు

సభ్యులు పచ్చర్లపాటి నారాయణరాజు, పత్తి వెంకటరెడ్డి, అబ్దుల్ గని మహమ్మద్ అబీబుల్లా భూపతిరాజు అప్పలరాజు, కోటపల్లి రామచంద్రరావు

ఇంకను నలుగురు సభ్యులను అప్పుచేసుకొనుటకు పై కార్యవర్గమునకు అధికారమీయబడినది రాత్రి మీరా అధ్యక్షతన బహిరంగసభ జరిగినది జోస్యభట్ల సత్యనారాయణగారు రాష్ట్ర మోటారు కార్మికోద్యమము గురించియు, ఆంధ్రరాష్ట్ర స్థాపనకు కలసి కట్టుగా గురించియు ఉపన్యసించారు మోటారు కార్మికుల కనీస కోర్కెలను వివరించుచూ రాష్ట్రప్రభుత్వము బస్సుయజమానులు ఈ కనీసకోర్కెలను వెంటనే అమలుపరచి కార్మికులకు మేలుచేయవలసినదిగా కామ్రేడ్ మదునూరి వెంకట్రామరాజుగారు విజ్ఞప్తిచేశారు జిల్లా మోటారు వర్కర్సు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ యం విఎస్ కపర్ది జిల్లామోటారు కార్మికోద్యమము గురించి ఐక్యకార్మికోద్యమము గురించియు మాట్లాడారు కమ్యూనిస్టుపార్టీనాయకుడు కామ్రేడ్ ఎస్ ఆర్ దాట్ల మోటారు కార్మికుల కనీస కోర్కెలను బలపరుచుచూ మోటారు కార్మికుల నిర్ణయాలు అమలు జరిపించుటలో సహకరింపవలసినదిగా ప్రజానీకానికి విజ్ఞప్తిచేశారు

నర్సాపురం మోటారు వర్కర్సు యూనియన్‌కు బస్సు యజమానులకు జరిగిన వర్తకపద్ధతులను పూర్తిగా అమలు జరుగక పోవుటపై ఈ మహాసభ తన తీవ్ర అసంతృప్తిని తెలియజేయుచూ ప్రభుత్వం వెంటనే యజమానులపై పత్తిడి తెచ్చి రాజీపద్ధతులను అమలు జరిపించ పూనుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించారు

రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీవారు తయారుచేసిన మోటారు కార్మికుల కనీసకోర్కెలను యీ మహాసభ పూర్తిగా బలపరుచుచూ వాటిని వెంటనే అమలు జరిపించవలసినదిగా ప్రభుత్వాన్ని బస్సు యజమానులను అర్థించారు

ఆంధ్రరాష్ట్రం కోసం నిరాహార దీక్షనుబూని సత్యాగ్రహానికి పిలుపునిచ్చిన స్వామి సీతారాం దీక్షపట్ల మహాసభవారు సానుభూతి ప్రకటించారు అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులనూ సమావేశపరచి ఒక ఐక్య కార్యక్రమాన్ని నిర్ణయించుటకు పూనుకోమని స్వామి సీతారాంకు విజ్ఞప్తి చేశారు (స్వ వి)

నల్లబోడు అడవులలో
పెద్దపులి ఆగడం
అంబాడి మనిషిబలి

మహబూబాబాద్ జూన్ 18 నల్లబోడు అడవుల్లో మకాంపెట్టి చేర్పాడ వేమ్నూరు నందివాడ మొదలైన జనపద ప్రదేశాల్లో తిరుగుతున్న ఒక పెద్దపులి ఈనెల 11 వ తేదినాడు పశువులను కాస్తున్న ఒక లంబాడీ వాణ్ణి అమాంతం చంపివేసింది

పులిరావడంచూసి, ఆలంబాడీవాడు ఆవులను వదలిపెట్టి ప్రక్కపొదల్లో దాక్కున్నాడు ఆవులు బెదరిపారిపోయినాయి పులి ఈమనిషివాసన పసిగట్టి ఆపాదిలమాటున వున్నవాణ్ణి అమాంతం నోటితో కరుచుకొని తీసుకుపోయి, తర్వాత చంపివేసింది

ఆహార సంఘానికి గ్రాంటు

మదరాసు, జూన్ 17 మద్రాసు రాష్ట్ర మహిళాహార సంఘానికి 1951 డిసెంబరునుంచి ఒక సంవత్సర కాలం వరకు నెలకు రూ 322 0 0 చొప్పున సాలీనా గ్రాంటును మద్రాసు ప్రభుత్వము మంజూరుచేసింది.

ఆహారధాన్యాలపై
కంట్రోలు రద్దు
ప్రభుత్వ విధానం సఫలమౌతుందని ఆహారమంత్రివిశ్వాసం

మద్రాసు జూన్ 17 ఆహారధాన్యాలపై కంట్రోలు, రేషనింగు రద్దుచేయడంవల్ల రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతుందని ఆహారశాఖా మంత్రి శ్రీ సి సుబ్రమణ్యంగారు నేడిక్కడ ప్రకటించారు ఆయనఇంకా ఇలా చెప్పారు - "కంట్రోలు ఉన్నంతకాలం అధికోత్పత్తి చేయాలనే ఉత్సాహం సన్నగిల్లింది కంట్రోలు వల్ల అనీతి, అక్రమ వ్యాపారంకూడా పెరిగినది ప్రభుత్వ చట్టాల పట్ల నిర్లక్ష్యంప్రబలి ప్రజానీతికూడా చెడినది

"కంట్రోలు రద్దు చేయడంపట్ల, అన్ని వర్గాలవారు హర్షం వెలిబుచ్చారు ఈవిధానం తప్పక సఫలమౌతుంది యుద్ధకాలంలో అత్యావశ్యకరంగాఅమలు పరిచిన కంట్రోలు తాత్కాలికమైనదే కాని శాశ్వతమైనదికాదు కొరత ఉండడంచేత కంట్రోలు అవసరమైనది కంట్రోలువల్ల కొరత తీరకుండా పోయింది ఈ చక్రబంధంనుంచి తప్పించుకొనడానికి ప్రభుత్వం నిశ్చయించినది"

మహమ్మద్ ఇస్మాయిల్ సూచన

మద్రాసు, జూన్ 17 'వ్యాపారస్థులు స్వతంత్రంగా విదేశాలనుంచి ఆహారధాన్యాలు దిగుమతి చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించాలి ఆవాడు రాష్ట్రానికి ఆహారధాన్యాలు ఎక్కువగా లభిస్తవి కొరత ఉందనే భయం తొలగిపోయింది" అని ఇండియా ముస్లింలీగు అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ ప్రకటించారు అయితే వ్యాపారస్థుల మధ్య పోటీ లేకుండా చేయడానికి తగిన చర్యలు జరపాలని కూడా ఆయన సూచించారు

20 వేలమంది రైల్వే
ఉద్యోగులకు ధాన్యం
బహిరంగ మార్కెటులో కొనుగోలు ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు జూన్ 18 దక్షిణ రైల్వే అధికారులు రు 249/-లు జీతం వరకు పుచ్చుకునే 20 వేల మందికి ఆహారధాన్యాల సప్లయి చెయ్యడానికి బహిరంగ మార్కెటులో సరకును కొంటారు ఇంతవరకు విజేతాలనుంచి దిగుమతి అయిన బియ్యం ఈకొట్లకు సప్లయి అయ్యేది కృష్ణా పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలేగాక తంజావూరు నుంచి బియ్యం కొనుక్కోవడానికి తమకు అధికారం ఇవ్వాలని రైల్వేఅధికారులు కోరుతున్నారు ప్రతి నెల 1 600 టన్నుల బియ్యం దక్షిణ రైల్వే ఉద్యోగులకు గావాలి ధర విషయం రైల్వే బోర్డువారి ఆలోచనలో ఉంది

రేపల్లె తాలూకాలో
ఎకరానికి 42 బస్తాలు
వి ఆనందరావుగారికి పెండి కప్ప బహూకరణ

రేపల్లె, జూన్ 16 ఈతాలూకాలో అధికాహారోత్పత్తి చేసినవారిని బహూకరించుటకై జిల్లా వ్యవసాయశాఖాధికారి, వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టరుగారువచ్చి జిల్లా వ్యవసాయశాఖాధికారిగారి అధ్యక్షతన క్రితంవారం సభను జరిపారు పలువురు అధికాహారోత్పత్తినిగూర్చి ఉపన్యసించినమ్మట వేజండ్ల ఆనందరావుగారు యకరానికి 42 బస్తాల ధాన్యము పండించినందుకు వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరుగారు వెండికప్పును బహూకరించారు. (స్వ వి)

తెనాలి తాలూకాలో
ఎ॥ 1కి 35 బస్తాలపంట
జె వెంకటసుబ్బయ్యగారికి బహుమతి

తెనాలి, జూన్ 16 తెనాలి అయితానగర్ కాపురస్తులు శ్రీ పెట్టి వెంకట సుబ్బయ్యగారు అధికాహారోత్పత్తి పోటీలలో పాల్గొని యి॥ 1 కి 35 బస్తాలు చొప్పున పండించి ప్రథమ స్థానము పొందినందున క్రితం మంగళవారం సాయంకాలం స్థానిక డిప్యూటి కలెక్టరుగారి ఆఫీసులో శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు డిప్యూటి కలెక్టరుగారి అధ్యక్షతన జరిగిన సభలో ఆలపాటి వెంకటరామయ్య ఎం. ఎల్ ఎ గారు రు 50/- విలువగల ఎరువులు బహూకరించారు పి యల్ నరశింహారావు జిల్లా వ్యవసాయ శాఖాధికారిగారు శ్రీ వెంకట సుబ్బయ్యగారి కృషిని ప్రశంసించుచూ దేశంలోని రైతులందరు వారివలె అధికాహారోత్పత్తి చేసినచో కరువు కాటకములు తొలగిపోవునని శ్రీ కె జనార్దనరావు నాయుడుగారు ఎగ్రికల్చరు డిమాన్‌స్ట్రేటరుగారుఅభినందనాలర్పించుటతో సభ ముగిసెను (స్వ వి)

ముద్రాసు, జూన్ 18 కొల్లేరుసరస్సులో చేపలుపట్టే లైసెన్సు ఇవ్వడం వల్ల గత సాలున అనగా 1951 లో మద్రాసు ప్రభుత్వానికి రూ 29 020 ఆదాయంవచ్చింది క్రితం సాలున రూ 21 820-8-0 లు వచ్చినవి.

వయోజనులలో
విద్యావ్యాప్తికి కృషి
పట్టాభి రామారావుగారిఉద్బోధ

మద్రాసు, జూన్ 18 "మన సాంఘిక సమస్యలు ప్రత్యేకము, విచిత్రము బహుళము అయినవి కొన్ని సంప్రదాయములవల్లను, మరికొన్ని అజ్ఞానమువల్లను ఇంకా కొన్ని ఆర్థిక నిర్లక్ష్యమువల్లను వచ్చినవి సంఘసేవకు మన దేశములో ఎంతో అవకాశం కలదు" అని గ్రామోద్ధరణ మంత్రి బులుసు పట్టాభి రామారావుగారు సోమవారం సాయంత్రం తిరుకూర్ వయోజన విద్యాశిబిర వార్షికోత్సవం చేస్తూ చెప్పారు స్వీకరుశిశిపబుబ్బగం పిళ్లగారు అధ్యక్షత వహించారు

పట్టాభి రామారావుగారు ఇల్లా అన్నారు

"ఆర్భాటము నిమిత్తంగాక, వినమ్రతతో, సేవాదీక్షతో సంఘ సేవకులు పనిచెయ్యాలి వయోజన విద్యాబోధనలో వ్రాయను, చదువను నేర్పడమే గాక సామాన్యుల నైతికస్థాయిని పెంచడం ముఖ్యం మన జనాభాలో 100 కి 85 మంది నిరక్షరాస్యులు ప్రభుత్వము, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సహకారము చేసినగాని, ఇందులో జయమును సాధించుట సాధ్యముగాదు వయోజనులలో విద్యాశక్తిని కల్గించి, ఆ జిజ్ఞాసను అటులనే ఉంచడం అంత సులభమైన వ్యవహారముగాదు కార్మిక సంఘాలు ఈవిషయంపైదృష్టిని లగ్నం చెయ్యాలి గ్రామాల్లో ఈపని ఇంకాకష్టమైనా ప్రధాన వ్యక్తుల సహకారాన్ని పొందగల్గితే ఈ ఉద్యమం సఫలమౌతుంది సహకార సంఘాలన్నీ ఒక్కొక్క వయోజన విద్యాకేంద్రాన్ని నడుపవచ్చు మద్రాసు గవర్నమెంటు అర్బన్ కాలేజివారివలెనే ఇతర కళాశాలలు ఈ విషయంలో తమ ఉత్సాహం చూపాలని కోరుతున్నాను"

జర్మన్ స్కాలర్
షిప్పులు

మద్రాసు, జూన్ 18: ఇండో-జర్మన్ పారిశ్రామిక సహకార ప్రణాళికకింద జర్మన్ విశ్వవిద్యాలయాలలోనా, సాంకేతిక సంస్థల్లోను వైద్యం శాస్త్రం, కళల విషయాల్లో భారత విద్యార్థులు పోస్టు గ్రాడ్యుయేటు విద్య నభ్యసించడానికి భారతి ప్రభుత్వం అంగీకరించింది వైద్యం, శాస్త్రం, కళలు - ఈవిషయాల్లో ఉన్నతవిద్య నభ్యసించడానికి 50 స్కాలర్ షిప్పులూ, పరిశ్రమల్లో శిక్షణ పొందడానికి 100 స్థానాలు ఇండియాకు కేటాయించబడినవి ఉన్నత విద్యల నభ్యసించడానికి కావలసిన విద్యార్హతవున్నత డిగ్రీపరీక్షలలో శిక్షణపొందదలచిన విద్యార్థులు రెండుసంవత్సరాలకు తక్కువ కాకుండా ప్రాక్టికల్ అనుభవం పొంది ఉండాలి వయస్సు 20 నెందలు 85 సంవత్సరాల వరకూ ఉండాలి వైద్య విద్యావిషయాలకు మాత్రం 40 సంవత్సరాల వరకు ఉండవచ్చు, పారిశ్రామిక విద్యకు కేటాయించబడ్డ 100 స్థానాల్లో సాంకేతిక సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 10, శాస్త్రజ్ఞుల సిబ్బంది సంఘంనుండి స్టయిపెండ్లు పొందుతున్నవారికి 30 స్థానాలు రిజర్వు చెయ్యబడినవి శిక్షణకయ్యే ఖర్చులో సగాన్ని విద్యార్థులు, లేదా వారిని పంపించేవ్యక్తులు లేదా సంస్థలు భరించాలి

విద్యావిషయాలు, కావలసిన అర్హతలు వగైరా సమాచారం కావలసిన వారు న్యూఢిల్లీలోని విద్యామంత్రివరం, స్కాలర్‌షిప్పుల డివిజనుకు వ్రాసి పొందవచ్చు కేంద్ర విద్యామంత్రివర్గానికి దరఖాస్తులు పంపవలసిన ఆఖరు లేదీ 1952 జూలై 15 విద్యామంత్రివర్గం స్కాలర్ షిప్పుల డివిజను నుంచి పొందిన దరఖాస్తు ఫారములో నే దరఖాస్తులను పంపవలసియున్నది

రాష్ట్రంలో ఉల్లిపంట

మద్రాసు, జూన్ 16 1951-52 వ సంవత్సరంలో రాష్ట్రంలో పండిన ఉల్లిపంట చివరి అంచనా ప్రభుత్వం ప్రకటించింది

ఈ సంవత్సరంలో రాష్ట్రంలో అంతటా ఉల్లి పంట వేసిన భూమి 54 400 ఎకరాలు క్రితం సంవత్సరపు విస్తీర్ణంతో పోల్చిచూస్తే (57 400 ఎ) ఈ సంవత్సరంలో ఈ పంట వేసిన భూమివిస్తీర్ణం 100 కి 5 2పాళ్లుతగ్గింది

క్రితం సంవత్సరంకంటె ఈ సంవత్సరం శ్రీకాకుళం, తూర్పు గోదావరి కృష్ణా, కర్నూలు, కోయంబత్తూరు జిల్లాల్లో ఈ పంట భూమి పెరిగింది గుంటూరు, బళ్లారి, నెల్లూరు, ఉత్తర ఆర్కాటు తిరునల్వేలి, నీలగిరి జిల్లాల్లో ఈ పంటభూమి పెరగనూ లేదు తగ్గనూలేదు ఇక మిగతా జిల్లాల్లో తగ్గింది పశ్చిమ, దక్షిణ కన్నడ జిల్లాల్లో ఈపంట పండించబడలేదు

ముఖ్యపంట పూర్తిఅయింది ఈశాన్య ఋతుపవనవర్షాలు పడకపోవడం మూలంగా జిల్లాలన్నిటిలో దిగుబడి వానిగానే ఉంది

1950-51 లో రాష్ట్రం మొత్తం మీద దిగుబడి సూచి కి 85 పాళ్ళు ఉంటే 1951-52 లో 82 పాళ్ళే ఉంది ఈ లెక్కలనుబట్టి ఈ సంవత్సరం మొత్తం దిగుబడి 221,500 టన్నులు క్రితం సంవత్సరపు మొత్తం దిగుబడితో పోల్చిచూస్తే (267 300 టన్నులు) ఈ సంవత్సరం 1008 6 7 పాళ్లు తక్కువన్నమాట.

శ్రీకాకుళం జిల్లాలో
పండే నారధరలు
(ఆంధ్ర పత్రిక ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ జూన్ 16 నేడు వాణిజ్యపరిశ్రమల శాఖకు కేటాయించాల్సిన ధనంపై పార్లమెంటులో జరిగిన చర్చలో శ్రీ బి రాజగోపాలరావు (శ్రీకాకుళం) నార ఉత్పత్తిదారులకు ప్రభుత్వరక్షణ కావాలని కోరారు నార ఉత్పత్తిదారులను ధరల విషయంలో కలకత్తా మిల్లుయజమానుల ఇష్టాయిష్టాలకు వదలకుండా, ప్రభుత్వం ధరలనిర్ణయం చేయాలని లేక ఎనుమతిసౌకర్యాలు కలిగించాలని అన్నారు శ్రీ శ్రీకాకుళం జిల్లాలో ఉత్పత్తిఅయ్యే నిమ్ల మెస్తారాను, మిల్లులవారు మణుగు రూ 18 చొప్పున కొని, మిల్లునుంచి వచ్చే వారవస్తువులను మణుగు రూ 180 కి అమ్ముకున్నారని కూడా వీరు తెల్పారు.

శ్రీ కె యస్ రాఘవాచారి (పెమకొండ) చేనేతపరిశ్రమకు రక్షణ ప్రోత్సాహం ఉండాలని అన్నారు ఈ కుటీర పరిశ్రమపైన అనేక కుటుంబాలు ఆధారపడి ఉన్నవని వారికి రక్షణ కల్పించటం ప్రభుత్వ బాధ్యత అని కూడా ప్రభుత్వం, ఫేస్ పౌడర్లు, స్నోలు మొదలైన విలాస వస్తువుల దిగుమతిని ఆపివేసి ధనందురుపయోగం కాకుండా చూడాలని, ఉన్ని పరిశ్రమపై పరిశోధన చేయించి దేశీయ పరిశ్రమకు ప్రోత్సాహం కలిగించాలని సూచించారు

టెండరు నోటీసు

1952-53 సంవత్సరమునకు అయా ఆసుపత్రులకు కావలసిన బియ్యం సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు దూ ప్లికేటులో తే 27-6-1952 ది శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల వరకు రాష్ట్రములోని అయా గవర్నమెంటు ఆసుపత్రుల సూపరింటెండెంట్లకే దాఖలు చేసికొనబడును ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది కావలసిన ఇతరవివరములు అయా ఆసుపత్రుల సూపరింటెండెంట్ల వద్దనుండి పొందవచ్చును

జి కె గోపాలస్వామి,
మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ యొక్క అసిస్టెంటు (అకౌంట్సు) మద్రాసు